వ్యాసమాల



పి. వి. సోమయాజి, బి. ఏ. ఆనర్సు.

మూల్యము 2-8-0

వలయువారు:—

పి. వి. సోమయాజి, బి. ఏ. ఆనర్సు,

మచిలీపట్టణము.

రెండవకూర్పు-1000.

జనవరి 1946.

శ్రీనివాసా ప్రెస్

రాజమండ్రి.

విషయానుక్రమణిక.

తొలిపలుకు. — పుట

1. దివాకర్ల వేంకటావధాని M. A. (HONS)

ఆంధ్రనాటకారంభదశ — 1

విషాదాంత నాటకములు — 36

2. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

నిగమశర్మ అక్క — 48

3. మల్లంపల్లి సోమశేఖరశర్మ

విజయనగర సామ్రాజ్యము-దాని యుదయప్రశస్తులు — 62

4. దివాకర్ల రామమూర్తి M. A.

కూచిపూడి భాగవతులు — 122

5. దర్భా యజ్ఞేశ్వరసోమయాజులు B. A., L. T.,

వాఙ్మయ మన నేమి! — 127

6. పాటిబండ మాధవశర్మ M. A. (HONS)

కవిత్వము — 142

భావకవిత్వము — 158

తొలిపలుకు

ఆంధ్రవాఙ్మయమున "వ్యాసము" అనుపద మాంగ్ల వాఙ్మయములోని "Essay" అను పదమునకు సమానార్థకముగా వాడఁబడుచున్నది. "Essay" అను పదము ఫ్రెంచి వాఙ్మయమునుండి యాంగ్ల వాఙ్మయములోనికి గ్రహింపఁబడినది. క్రీ. శ. 1571 వ సంవత్సరములో Montaigne అను ఫ్రాన్సు దేశపు రచయితయే యీ "Essay" అను పదమును, సృష్టించి ప్రచారములోనికిఁ దీసికొనివచ్చెను. ఇతఁడాత్మసంబంధమైన విషయములనుగూర్చి సంగ్రహముగను, సూటిగను దర్కించుచు, మధ్యమధ్య నవాంతరవిషయములను గూడఁ జొనిపి వానికి వ్యాసములని పేరిడెను. పదునెనిమిదవ శతాబ్దిలో Addison మొదలగు సుప్రసిద్ధాంగ్ల రచయితలు రాజకీయ, సాంఘిక విషయములనుగూర్చి బహువ్యాసములను రచించి దానికొక నూతనాకారము నొసంగిరి. కాలక్రమమున Hazlitt, Dequency మొదలగు నాంగ్ల విమర్శకులీవ్యాసమును వాఙ్మయవిమర్శలకై వినియోగించిరి. పిమ్మట నిది Macaulay, Lamb) మొదలగు రచయితల చేతులలోఁబడి విషయవైవిధ్యమునందును (వాఙ్మయ, చారిత్రక, రాజకీయ, కళాదివిషయములు) విస్తృతియందును, భావప్రకటనమునందును, భాషాప్రయోగ పాటవమునందును

[illegible]దనమును [illegible]ంచుకొనినది. నాటి పత్రికా సంపాదకులు తమ దినపత్రికలలో సంపాదకీయములను వ్యాసరూపమున రచించి దీనికి బహుళవ్యాప్తిని దెచ్చిరి. సుప్రసిద్ధాంగ్ల రచయితల రచనాదక్షతచే నీ వ్యాసము కావ్యగౌరవమును శాశ్వతత్వమును గడించుకొనినది.

వ్యాస మనఁగా "విస్తరేణ కథనమ్". విస్తరించి చెప్పుట యని యర్థము. సూక్ష్మాంశములను విపులముగా వివరించుట యని భావము. ఆంధ్ర వాఙ్మయమునందలి "వ్యాసము" అను పేరి రచనకు నాంగ్ల వాఙ్మయమే మూలము. దాని కనుకరణమే యిది. వ్యాస మనినతోడనే గద్యలోనే రచింపఁబడినదని తోఁచును. కాని పద్యవ్యాసములుకూడ నాంగ్లవాఙ్మయము నందుఁ గలవు. అట్టి పద్యవ్యాసములకుఁ బ్రోత్సాహము లేకపోవుటచే కాఁబోలు నవి కవులచే ననాదృతము లయ్యెను. గద్యరూపమున వ్రాయుటయే యాచారమైనది.

వ్యాస మన నీరీతిగా నుండవలెనని యాంగ్లమునఁ గలదు. ఏదే నొక విషయమునుగూర్చి పరిశీలనతోఁ దెలిపెడు పరిమితిగల రచనకు వ్యాసమని పేరు. వ్యాసములు కథనాత్మకములు (Narrative) వర్ణనాత్మకములు (Descriptive) వివరణాత్మకములు (Expositive విమర్శాత్మకములు (Reflective) నని నాలుగువిధములు.

ఏదియో యొక విషయమునుగూర్చి చెప్పుట కథనము. 'ఒక కథనో, చారిత్రక విషయమునో, తటస్థాంశమునో, యుపాఖ్యానమునో, నొక మనుజునిజీవితమునో, మఱి యిట్టి యే విషయమునో గూర్చి వ్రాసిన వానిని కథనాత్మక వ్యాసములందురు.

ఒక ప్రదేశమును కాని, యొక వస్తువును కాని వర్ణించుట వర్ణనము. "జంతువులను, వృక్షములను, ప్రాసాదములను, నగరములను, సృష్టివైచిత్ర్యములను, ప్రకృతిచిత్రములను, మానవవృత్తులను, మానవులుచేయు నిర్మాణములను" వర్ణించుచు వ్రాసిన వ్యాసములను వర్ణనాత్మక వ్యాసములందురు.

ఒక విషయమునుగూర్చి వివరించుటయో, విచారణ సల్పుటయో యున్నది వివరణము. సంఘములను, కళలను, సమితులను, రాజకీయవిధానాది నిర్వాహక సమితులను, శాస్త్రములకు సంబంధించిన విషయములను, వాఙ్మయమునకు సంబంధించిన విషయములను, శిల్పము, మానవోత్పత్తి క్రమము, కవిత్వము, నవలలు, భాషాభివృద్ధి, శబ్దతత్త్వము మొదలగువానిని గూర్చిన వ్యాసములను వివరణాత్మక వ్యాసములందురు.

ఏదియోయొక విభావనాంశమునుగూర్చి మనకుఁగల యభిప్రాయములను [illegible]పూర్వకముగ వ్రాయుట విమ

ర్యము. సాంఘిక, రాజకీయ సాంసారిక విషయాదర్శములు, మనకుంగల యలవాటులు. నైసర్గికగుణములు, స్వాతంత్ర్యము, విద్య, మైత్రి, ఆచారములు మొదలగువానినిగూర్చి వ్రాసిన వ్యాసములను విమర్శాత్మక వ్యాసములందురు.

ప్రతివ్యాస విషయమునందును (Subject matter) 1. సమాహారణము (Collection of material) 2. ఉద్ధరణము (Selection of material) 3. సంవిధానము (Arrangement of material) 4. ప్రకటనము (Expression) అను నాలుగుదశ లుండును. వ్యాస ప్రస్తావమునందు (Body of the Essay) 1. ఏకత (Unity) 2. సంగతత్వము (Coherence) 3. అవధారణము (Emphasis) అను వానిని దప్పక పాటింపవలయును. ఈపై మూడులక్షణములును వాక్యనిర్మాణమునను (Sentence Structure) ఘట్టనిర్మాణమునను Paragraph Structure) వర్తించును. వ్యాసమార్జవ (Simple sentence) సారూప్య (Parellel or balanced sentence) చలితాచలితవాక్యముల (Periodic and loose Sentences) తో రచింపఁబడవలెను. ఈవాక్యములు 1. ఆసత్తి 2. యోగ్యత 3. ఆకాంక్ష 4. తాత్పర్యము నను నాల్గు లక్షణములతో నొప్పుచుండవలయును. సరళమైన శైలినే యుందు ప్రయోగింపవలయును. దురవగాహపదములు నిందు ప్రయోగింపరాదు.

సంగ్రహముగా వ్యాసలక్షణ మిది.

ఈ లక్షణము ననుసరించి వ్యాసములని చెప్పఁదగినవి తెలుఁగునఁ జాలఁదక్కువ. ఆధునికాంధ్రయుగమునఁ బెక్కురు పాశ్చాత్యవ్యాసపద్ధతి ననుసరించి తెనుఁగున వివిధవిషయములను గూర్చి వ్యాసముల రచించుచున్నారు. శ్రీ ముట్నూరి కృష్ణరావుగారు కృష్ణాపత్రికా ముఖమున రాజకీయ, సారస్వత, శిల్ప, ధర్మాదివిషయములను గూర్చి యనేక వ్యాసములను రచించి యాంధ్రసారస్వతలోకమున కర్పించుచున్నారు. సారస్వతవిషయములపై శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు, శ్రీ దువ్వూరి రామిరెడ్డిగారు, శ్రీకోరాడ రామకృష్ణయ్యగారు రచించిన వ్యాసములుముఖ్యములు. భారతి, ఉగాదిసంచిక, ఆంధ్రపత్రిక సారస్వతానుబంధము, ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, మొదలగు పత్రికలలో ననేకులు వివిధవిషయములఁ గూర్చి వ్రాసిన వ్యాసములు ప్రకటింప బడుచున్నవి. ఇదివరలో శారద, జయంతి మొదలగు పత్రికలలో లలితకళలనుగూర్చిన వ్యాసములు పెక్కుగలవు. కాని యీవ్యాసము లాంగ్లవాఙ్మయమునందలి యుత్తమవ్యాసముల వంటివిమాత్రము కాననిన సాహసము కాఁజాలదు.

ఆంధ్రవాఙ్మయములో వివిధవిషయములమీఁదఁ బలువురు వ్రాసినవియు, శైలిభేదము కలవియునగు వ్యాసములు నేర్చి యీ 'వ్యాసమాల' రూపమునఁ బ్రకటించితిని.

ఇఁక 'వ్యాసమాల' లోని వ్యాసములనుగూర్చి యొక కొంత ముచ్చటించెదను. ఈవ్యాసములలోఁ గథనాత్మకాది చతుర్విధవ్యాసభేదముల యన్యోన్యసంక్రమణము కలదు. "ఆంధ్రనాటకారంభదశ" ఆంధ్రనాటకోత్పత్తి చరిత్రను, "విషాదాంతనాటకములు" పాశ్చాత్యవాఙ్మయము నందలి విషాదాంతనాటకరచనకును, సంస్కృతవాఙ్మయమునందలి నాటకరచనకునుగల సామ్యవైషమ్యములను, షేక్స్పియరు విషాదాంతనాటకరచనావైదగ్ధ్యమును, 'నిగమశర్మ అక్క' పాండురంగమహాత్మ్యమునందలి రామకృష్ణునిపాత్ర పోషణ పరిశీలనమును; వెల్లడించు వివరణాత్మక వాఙ్మయవ్యాసములు. (Expositve and Literary Essays) "విజయ నగర సామ్రాజ్యము" కథనాత్మకమును వివరణాత్మకమును నగు చారిత్రక వ్యాసము (Narrative Expositive and Historical Essay) 'భావకవిత్వము' భావకవిత్వోదయము, భావకవిత్వ సమాన సాధుత్వాసాధుత్వ విచారమును; "కవిత్వము" కవిత్వ తత్త్వవిచారమును; వాఙ్మయ మననేమి" వాఙ్మయలక్షణవివరణమును; దెలుపు వివరణాత్మక (Expositive) విమర్శాత్మక (Reflective Essays వ్యాసములు; 'కూచిపూఁడి భాగవతులు

ప్రాచీనాంధ్రనాట్యోత్పత్తి వికాసములను, కూచిపూడి భాగవతులగానము, నృత్యము మొదలగువానివి వివరణమును, దత్పాశిస్త్యమును దెలుపు కథనరూప,విమర్శరూప, వివరణాత్మకవ్యాసము.

ఈకూర్పునం దేవేనిలోపము లుండవచ్చును. గ్రంథాభ్యుదయమునకుఁ దోడ్పడు సూచనలను దెలిపినఁ గృతజ్ఞతతో గ్రహింపఁగలవాఁడను.

తమ వ్యాసముల నీ 'వ్యాసమాల'లోఁ బ్రచురింప ననుమతించిన వ్యాసకర్తల కందఱకును గృతజ్ఞతా పూర్వక నమస్కారముల నర్పించుచున్నాఁడను.

రాజమహేంద్రవరము, 18—7—42. } పి. వి. సోమయాజి.

ఆంధ్రనాటకారంభదశ

దివాకర్ల వేంకటావధాని ఎం. ఏ. ఆనర్సు.

నన్నయకుఁ బూర్వ మాంధ్రభాషకు స్థిరమైన రూపము కాని, కావ్యరచనావశ్యకము లైన ఛందోవిస్తృతులుకాని లేకుండె ననుట సర్వపండితసమ్మతమైన విషయము. అప్పటి యాంధ్రవాఙ్మయము ప్రాయికముగా శాసనాదిరూపమునే తాల్చియుండెనుగాని యింకను గావ్యరూపము వహింపలేదు. తొలుదొలుత నీ భాషాపాదపమునఁ గావ్యరూపస్వాదు ఫలమును బండించినవాఁడు నన్నయ. ఈతఁడు రాజరాజ నరేంద్రుని ప్రేరణచే సర్వధర్మసమన్వయసంధానదక్షమయి పంచమవేదము నాఁ బరఁగు భారతము నాంధ్రీకరింప నారంభించెను. ఈతఁడు స్వతంత్రకావ్య రచనానుకూలములైన ప్రతిభావ్యుత్పత్తులు కలవాఁడే యయ్యు నొక వంకఁ దననాఁటి కసంస్కృతమై యవ్యవహితమై యున్న భాషకు సుస్థిరాకారము నొసఁగుభార మటుండ స్వతంత్ర కావ్యరచన భారమును గూడ వహించుట కష్టతర మని కాఁబోలు నట్టిపనికిఁ బూనుకొనఁడాయెను. అదిగాక తత్కాల పరిస్థితులును, ప్రభుశాసనమును భారతమువంటి బ్రాహ్మణ మతప్రచారక గ్రంథము యొక్క యాంధ్రీకరణమునకు మిక్కిలి యనుకూలములై యుండెను. నన్నయతరువాతఁ దిక్కనయు,

నెఱ్ఱనయు నాతనిచే నారంభింపఁబడిన యీ యుత్తమ
కావ్యము నాంధ్రీకరణము పూర్తిచేసిరి. ప్రతిభాశాలులైన
యీ మూఁగురుకవులును దమ తమ యుగములందలి కవుల
కెల్లరకును నాదర్శ ప్రాయులగుటచే నప్పటి యాంధ్రకవులు
పెక్కురు వీరి మార్గమునే యనుసరించి ప్రసిద్ధములైన యితర
పురాణములఁ గొన్నిఁటి నాంధ్రీకరించిరి. నన్నెచోడుని కుమార
సంభవమువంటి స్వతంత్ర కావ్యములుకూడ నొండు రెండు
వెలువడినను నాంధ్రీకృతములైనవానిలో నివి నూటికిఁ
దొమ్మిదికూడ నుండవు. మొత్తముమీఁద నెఱ్ఱన యుగాం
తము వఱకు వెల్వడిన యాంధ్ర వాఙ్మయమునఁ బురాణ
పరివర్తనమే ప్రధాన లక్షణమని భావింపవచ్చును.

భారతకవుల యాంధ్రీకరణపద్ధతి యసామాన్యమైనది.
వ్యాసరచిత భారతమునుండి కథాంశములను మాత్రము
గైకొని వారు తక్కిన మెఱుఁగుల నన్నిటిని దామే తీర్చి
దిద్దిరి. వలయు నెడలఁ బూర్వోత్తర కథాభాగములను సైతము
తారుమారు చేయుటకు వారు వెనుదీయలేదు. కథాగమ
నమున కడ్డుపడుచున్నట్టియు, నప్రసక్తములయినట్టియు, గూఢ
వేదాంతగర్భితము లగుటచే దుర్గ్రాహ్యములైనట్టియుఁ గథా
భాగములను గేవలము సూచించి విడిచివైచిరి. సనత్సుజాతీ
యము, భగవద్గీత మొదలగునవి యిట్టివానికి దార్కాణములు.
వీరు వర్ణనభాగములను గలిగియుఁ [illegible] స్వాతంత్ర్యము
వహించిరి. మూలము[illegible] [illegible] నాటు స్వకపోలకల్పితము

లైన వర్ణనలుఁ గూడఁ గొన్నిటిని దాఁ బ్రవేశపెట్టిరి; పాత్రు
ములశీలస్వభావములను వర్ణించుటలోఁ గూడఁ గొన్నిట మొదల
మూలవిరుద్ధమైన పద్ధతి ననుసరించిరి. తిక్కన ద్రౌపదీ
పాత్రమును వ్యాసుని ద్రౌపదీ పాత్రమును స్వభావవిషయమునఁ
గల తారతమ్యమే దీనికిఁ బ్రబలదృష్టాంతము. కాని వ్యాసుని
భారతము చెంత నుంచుకొని యందలి శ్లోకములన్నియు నేవిధ
నాంధ్రీకృతములైనవని చూచుటకుఁ గాని, యందలి వర్ణనలన్నియు
నిందు మక్కికి మక్కిగా ననువదింపఁబడినవని చూచుటకాని
మిక్కిలి నిష్ఫలము. మొత్తముమీఁద నాంధ్రీకరణ మన్న పేరు
న్నను నాంధ్రమహాభారత మొక స్వతంత్ర రచనమువలెనే
చూపట్టునుగాని మూలగ్రంథము నతిసన్నిహితముగా ననుస
రించిన కేవల పరివర్తనమువలెఁ గానిపింపదు. కవిత్రయము
వారి యీ పరివర్తనపద్ధతి నంత సమగ్రముగా ననుకరింప
లేకపోయినను బురాణ పరివర్తకులు పెక్కురా మార్గము
వెంటనే పోయి రని చెప్పవచ్చును.

స్థూలముగాఁ జూచినచో సంస్కృత వాఙ్మయము
నంతను బురాణములు, కావ్యములు, నాటకములు అని
మూఁడు ముఖ్య విభాగములు గావింపవచ్చును. అందుఁ బురా
ణములు వివిధవిషయసంకలితములును, నతి విస్తృతములును,
కావ్యములు వర్ణన ప్రధానములు; వస్త్వైక్యముతోడి ప్రౌఢ
రచన కునికిపట్టులు. నాటకములు ప్రధానముగా రసాశ్రయ
ములు. సంవాదపూర్వకము లగుటయు ననతి విస్తృతముగ

నుండును. ప్రథమాంధ్రకవు లాకాలప్రభావమునుబట్టి ధర్మోప దేశబాహుళ్యముగల పురాణముల నాంధ్రీకరించి భాషాసేవఁ గావించిరి. ఎఱ్ఱన యుగానంతరము వెలసిన యాంధ్రకవులు పురాణపరివర్తనమును విడిచి సంస్కృతమున విశేష ప్రసిద్ధి నందిన కావ్యముల నాంధ్రీకరింప మొదలిడిరి. నన్నెచోడుఁడు తన కుమారసంభవమున నుద్భటుఁడను సంస్కృతకవి రచించిన కుమారసంభవమును జేకొనెను గాని యాతఁడాకావ్యము నందలి వర్ణనలను కుమారసంభవమునందలి వానివలె నెచ్చటనైన గ్రహించియుండెనేమోకాని దాని ననుపదముగ ననువదించినవాఁడు మాత్రముకాదు. కాఁగా సంస్కృతకావ్య పరివర్తనకుఁ బ్రప్రథమమున నారంభించినవాఁడు శ్రీనాథుఁడు. ఇతఁడు శ్రీహర్షుని నైషధము నాంధ్రీకరించుటయేగాక హార విలాసమునందుఁ కుమారసంభవమునందలి శ్లోకములఁ బెక్కింటి నాంధ్రీకరించెను. ఈతని యాంధ్రీకరణమునకును గవిత్రియమువారి యాంధ్రీకరణమునకును విశేష తార తమ్యము కలదు. ఇతని పద్ధతి కవిత్రయమువారిదివలె నతి స్వాతంత్రము కాదు. ఔచిత్యంబు పాటించి యనౌచిత్యంబు పరిహరించి యతి మనోహరముగ నాంధ్రీకరించుచు వచ్చినను నితఁడు మూలగ్రంథమునందలి శ్లోకములను సన్నిహితముగా ననుసరింపకమానినవాఁడు కాఁడు. సీసపద్యములం దితఁడు స్వకల్పితపాదములఁ బ్రవేశపెట్టిన చోట్లును, గ్రంథకర్తయభి ప్రాయము గూఢముగా నున్నప్పుడు దానిని స్వేచ్ఛగా వివ రించినచోట్లును నచ్చటచ్చటఁ గలవు. మొత్తముమీఁద నితని

పరివర్తనము కవిత్రయమువారి దానివలె నవి స్వాతంత్రమును, నధునాతనుల నాటకపరివర్తనములవలె మక్కికి మక్కియును గాక మూలభిన్నముకాని స్వాతంత్రపరివర్తనమై విలసిల్లు చున్నది.

పురాణకావ్యపరివర్తనము సాగిన తరువాత నాటకములు పరివర్తింపఁబడుట సహజపరిణామక్రమము. శ్రీనాథ యుగమునందలి కవులు నైసర్గికమైన యీక్రమమును బరిశీలింపకపోయినవారు కారు. శ్రీనాథుని పరివర్తనపద్ధతినే యవలంబించి వీరు ప్రసిద్ధములైన సంస్కృత నాటకములఁ గొన్నిటి నాంధ్రీకరించిరి. పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి తన శృంగారశాకుంతలమునఁ గాళిదాసుని శాకుంతలమునందలి శ్లోకములఁ గొన్నిటిఁ దెనిఁగించి యచ్చటచ్చటఁ జొప్పించెను. నందిమల్లయ, ఘంటసింగనలు వేదాంతపరమైనప్రబోధచంద్రోదయమును సంపూర్ణముగ ననువదించిరి. రాజశేఖరుని విద్ధసాలభంజికను మేకదేశముగనో, పూర్ణముగనో మంచన కేయూరబాహుచరిత్రమున ననూదితముని యనుకొనుటకుఁ గొన్ని కారణములు గలవు.

కాని యీపరివర్తనమునం దొక విశేషము కానవచ్చుచున్నది. పురాణపరివర్తకులు గాని, కావ్య పరివర్తకులు గాని మూలగ్రంథముల నాంధ్రీకరించుచో వాని యాకృతులందెట్టి మార్పును గావించియుండలేదు; వర్ణనభావముల విషయమున వారు కొంత స్వాతంత్ర్యము వహించినను నాకృతి

జోలికిమాత్రము పోయినవారు కారు. ఈ నాటకపరివర్తకు లెల్లరు కాకున్నను వీరు నాటకములను యథాతథముగా నాంధ్రీకరింపక ప్రబంధములుగా మార్చి రచించి యున్నారు. దీనితో సాదృశ్యముగల విషయము మన ఆంధ్రవాఙ్మయమునందు మఱియొకటి కలదు. కేతన సంస్కృతమున దండి రచించినదైన దశకుమార చరిత్రము నాంధ్రీకరించుచు దాని రూపము నిశ్శేషముగా మార్చియున్నాడు. సంస్కృతమున గద్యకావ్యమైన యా గ్రంథము నాతఁడు పద్యమయ కావ్యముగాఁ జేసెను. గద్యమయమైనను, పద్యమయమైనను రసవంతమైన వాక్ప్రపంచము కావ్యమే యగునను విషయము నెఱిఁగియును కేతన యా గ్రంథము నట్లు మార్చుట కప్పటి వాఙ్మయపరిస్థితులే కారణములై యుండును. కేతనకుఁ బూర్వులైన కవుల రచనలలో నెడనెడఁ బద్యములతోపాటు గద్యముకూడ వ్రాయఁబడియుండినను సాంతము గద్యమయమైన కావ్య మొక్కటియు లేదు. వాఙ్మయమునందపూర్వమైన క్రొత్తమార్గము నొకదానిని త్రొక్కుటకుఁగాని, గద్యమయ కావ్యమునందభిమానము సూచనమాత్రముగా విడుచుటకుఁగాని కేతనకు మనస్సొగ్గియుండదు. అట్లే యా నాటకపరివర్తకులు గావించిన మార్పునకును ప్రబలమైన హేతువు లుండితీరవలయును. వీరి పరివర్తనము- ఉన్నంతమట్టుకు - శ్రీనాథుని పద్ధతినే యనుసరించియుంట నాతిమూలముగను, నాతి స్వతంత్రముగను నై మిక్కిలి మనోహరముగా నున్నది. ఆంధ్ర వాఙ్మయమున కాభాగ్యము లేకపోయెను గాని వారే యీపద్ధతిని సంస్కృత

నాటకముల నాంధ్రనాటకములుగా ననువదించియుండినచో సంస్కృతనాటకముల యందలి యాంధ్రపరివర్తనములఁ గొఱవడినదను కించ లేక యాంధ్రులు తద్రసమును మనసారఁ గ్రోలి యానందించి యుండెడివారే!

నాటకముల మాట యట్లుండఁ గవిసార్వభౌముఁ డగు శ్రీనాథుని రచనముగాఁ బ్రసిద్ధి గాంచిన వీథినాటక మొండు కానవచ్చుచున్నది. దశరూపకములలో నొకటియైన వీథికి లాక్షణికు లొసఁగిన లక్షణము లేనిఁగానిపించ దనుట నిర్వివాదము. ఇందు శృంగారరసాలంబనములును, నసభ్యములును నగు చాటుపద్యములు కొన్ని గలవు. [illegible]కవియైన శ్రీనాథుఁడు వీథీలక్షణము నెఱుంగక [illegible]యెఱింగి యాకృతిగాఁ గొన్ని [illegible] వీథి యనునామము పెట్టియుండఁడు. వీథియను నామ మాపద్యసముదాయమున కవాంతరముగాఁ గలిగియుండనోపు. లేదా పలువురు పండితులు సందేహించునట్టిది శ్రీనాథరచితమే కాక మఱియెవ్వరిదో యయ్యు శ్రీనాథుని [illegible]చుండవచ్చును.

ఇట్లు [illegible] యారంభమువఱకును దెనుఁగున స్వతంత్రనాటకములుగాని, సంస్కృతనాటకముల యథారూప పరివర్తనములుగాని వెలువడియుండలేదు. ఈ కారణముచే సంస్కృతభాషను నున్న యాంధ్రకవులు రసదోహాలములగు [illegible] యాంధ్ర[illegible]మును గమనించియుండి[illegible], తామై స్వతంత్రనాటక సృష్టి

చేయఁ గడంగుటకుఁ దగిన సామర్థ్యము లేనివా రనికాని మనము తలంచుట పొరపాటు. పూర్వకవులలోఁ బెక్కురీ యుత్తమసృష్టికిఁగావలసిన ప్రతిభాసామర్థ్యములుకలవారయ్యు ననివార్యములగు కొన్నికారణములచేఁ దద్రచనవిషయమున నౌదాసీన్యమువహించియుందు రనుటకుఁ బెక్కునిదర్శనములు కలవు. కథోపాఖ్యానరచనకౌశలమే ప్రధానముగఁ గావలసిన భారతమువంటి యితిహాసమునందుఁ గూడఁ బ్రతిఘట్టమునం దును నాటకసరణు లచ్చొత్తించిన తిక్కన స్వతంత్రనాటకము నొకదానిని రచింపఁబూనకుండుట కాతని శక్తిలోపమే ప్రధాన హేతు వనుకొనుట మిక్కిలి పరిహాసపాత్ర మగును. రూప మునఁ గాకపోయినను గుణపరంపరచే నాటకమే యనిపించు కొనుచున్న ప్రభావతీప్రద్యుమ్నము నంతనిపుణముగ నిర్మించిన పింగళిసూరననాటక మొండు వ్రాయఁ గడంగమికి నుపజ్ఞాలోప మనుటకంటె భిన్నమైన హేత్వంతరమును సూచించుట లెస్స. ఇట్లే శ్రీనాథాద్యనేకకవీశ్వరులు సైత ముత్తమనాటకరచనో త్సాహమును గానిపించకుండుటకుఁ బ్రజ్ఞాభావము కాక వేఱు నిమిత్తములు బలవత్తరములై యుండితీరవలెను. ప్రతిభాశాలు లగు కవులు గ్రొంగ్రొత్తపోకడలఁ బోయి తమ బుద్ధివైశిష్ట్య ముచే నవనవ కావ్యభూజముల మొలపించి తత్ప్రసూనపరిమళము లచే వాఙ్మయమహావనములఁ బరితోవాసితములఁ గావింతు రనుట సుప్రసిద్ధమే. పై మూగురు కవుల ప్రతిభయుఁ బ్రధా నముగా నాటకోచితము. సంస్కృతనాటకముల సారమును బర్యాప్తముగ నాస్వాదించిన యీమహాకవులు స్వతంత్ర

నాటకములను బరిమితముగనైన సృష్టించి యుండవలసినది. వీరేకాదు, మన పూర్వకవు లందఱును సంస్కృతవాఙ్మయప యోాధిపారమును ముట్టినవారే. దీనికి వీ రాంధ్రమునకుఁ బరివర్తించిన సంస్కృత గ్రంథజాలమే తార్కాణము. కొంచెమించుమించుగా వీరు సంస్కృతమునఁ గల ప్రసిద్ధ కావ్యముల నన్నింటిని దెనిఁగించిరని చెప్పనచ్చును. అట్టి వీరు స్వతంత్రముగా నాటకముల వ్రాయకుండినను రసనిధానములై, కావ్యముల నుత్తమములని యెన్నఁబడుచున్న సంస్కృతనాటకములలో నొకదానినిగూడఁ దెనుఁగున నా[illegible]ంపమి మిక్కిలి విస్మయావహము. కొందఱు సంస్కృతనాటకముల పరివర్తనమును బ్రారంభించియు వాని రూపమునుమార్చి ప్రబంధములుగా ననువదించుట చూడ నాటకరూపరచనమున కాకాలమున నేవియో యనివార్యములైన యాటంకము లుండవలయు ననుట నిర్వివాదము.

సంస్కృతనాటకములలో నొండు రెండు తక్క తక్కిన వన్నియు శృంగార రసప్రధానములు. మతప్రచారమే ప్రయోజనముగాఁ గల ప్రబోధచంద్రోదయమువంటి నాటకము లంతకుముందు లేవు. తెనుఁగువాఙ్మయముయొక్క పుట్టుక యానాఁటి పరిస్థితులనుబట్టి చాలవఱకు బ్రాహ్మణమతోద్ధరణముతో సంబంధించియుండుట సంభవించెను. అప్పటి యాంధ్రసమ్రాట్టులుకూడ దానికొఱకే విశ్వప్రయత్నములు చేయుచుండిరి. అట్టియెడ పంచమవేద మనఁబరఁగి సర్వధర్మ

సమన్వయసంధానక్షమములగు భారతమువంటి యుత్తమ గ్రంథములయొక్క పరివర్తనమే మిక్కిలి యావశ్యకమై కను పట్టెను. అందుచేతనే శ్రీనాథుని యుగము వఱకునుగల తెనుగువాఙ్మయము మతప్రచారమున కనువగు పురాణ ముల పరివర్తనముతోడనే భాసిల్లుచుండెను. పైగా శ్రీనాథునికిం బూర్వులైన యాంధ్రకవులలో నన్నెచోడుని వంటి స్వతంత్ర కావ్యకర్తలు తక్కువ. వాఙ్మయారంభమైన యాంధ్ర ప్రస్థానములలో నాద్యులైన నన్నయాదుల మార్గ మును విడి నాటక పరివర్తన మారంభించి భిన్నమార్గమును ద్రొక్కుట కప్పటి కవులకు ధైర్యము చాలినది కాదు.

సంస్కృత నాటకములలో సంస్కృత ప్రాకృతములకు రెంటికిని విభిన్నమైన యుపయోగము కలదు. సంస్కృతము వలెనే ప్రాకృతము కూడం బూర్వులైన యాకరణులచే నిబద్ధమై, నియమితమై యుండుటచే నదిసంస్కృతముతో పాటు స్వతంత్ర మై కావ్యముల యందునిరాక్షేపముగ నుపయోగింపంబడుచు నొక ప్రత్యేకభాష గంబరిగణింపంబడుచున్నది. అంతియగాక సం స్కృతలాక్షణికులునాటక నిర్మాణమునం బాత్రోచితముగ నుపయోగిం చుభాష విషయమునం గొన్ని నియమము లేర్పఱిచిరి. బ్రాహ్మ ణులును, నాయకులును, రాజులును శుద్ధ సంస్కృతము నుప యోగింతురు. స్త్రీలును,నీచజనులును ప్రాకృతము నుపయో గింతురు. మరల నీప్రాకృతప్రయోగవిషయమునం గొంత వేఱు పాటు కలదు. కులీనలగు స్త్రీలు గీతములలో మహారాష్ట్రి

ప్రాకృతము నుపయోగింతురు. సాధారణ సంభాషణమున వీరును, బాలికలును, సేవకులును శౌరసేని నుపయోగింతురు. అంతఃపుర పరిచారకులు మాగధిని, నీచసేవకులు పైశాచిని వాడుదురు. ఇట్లు పాత్రల యంతరములను బట్టి సంస్కృత నాటకములలో భాషాప్రయోగము నియమితమైయున్నది. సర్వసాహిత్యమార్గములందును సంస్కృత పద్ధతినే యనుకరించు నలవాటు కల తెలుగువారికి నీ బంధనము కొంత యాటంకము కలిగించినది. ఏలయన సంస్కృత ప్రాకృతములవలెఁ దెలుగున గ్రాంథిక గ్రామ్యభాషలు రెండును వ్యాకరణపరిసంస్కృతములై యుండలేదు. తెలుఁగున గ్రామ్యమునకు స్థిరమైన యాకృతి లేదు. కాఁగా సంస్కృత నాటక కర్తలు ప్రాకృతమును, తద్భేదములను నుపయోగించినచోటులలోఁ దెలుగువారెట్టి భాషావిశేషము నుపయోగింపవలెనో స్పష్టపడియుండలేదు. పోనీ, లాక్షణికులు చెప్పిన యీ యొక్క నిబంధనము నుల్లంఘించి సర్వపాత్రలకు నొకటే భాష నుపయోగించి నాటకరచనకుఁ గడంగుటకుఁ బూర్వాంధ్రకవులకంత నిరంకుశత్వమును, స్వాతంత్ర్యమును లేకపోయెను. దీనికి ఫలమే తెలుఁగున నాటకములు తరుణములో వెలువడకుండుట.

సంస్కృత నాటకములైనను ప్రసిద్ధములైనవి సంఖ్యేయములే. అవి పదియవ శతాబ్దికిఁ బూర్వమే మేమి వ్రాయఁబడెనో కాని తరువాత వాని నంత విరివిగా వ్రాయఁగడంగిన

వారు చాల తక్కువ. వ్రాయఁబడిన నాటకములలోఁ గూడఁ బ్రబోధచంద్రోదయమువంటి నాటకము లేయొకటి రెండో తక్క తక్కినవి ప్రసిద్ధికి రాలేదు. ప్రాచీన సంస్కృతనాటకములు కాళిదాసాదుల కాలములో నప్పుడప్పుడు ప్రదర్శింపఁబడుచుండిన నుండవచ్చును కాని తరువాత వానిని బ్రదర్శింపఁబూనిన వారెవరును లేరు. ఏల యన సంస్కృత నాటకములు బహుభాషాభూయిష్ఠము లగుటచేవిద్వత్సామాజిక పరిషత్తుల కొఱకే యూహింపఁబడినవి కాని నిరక్షరులైన సామాన్య జనుల కొఱకుఁ గాదు. అదిగాక పదియవ శతాబ్దికిఁ దరువాత—అంతకుఁ బూర్వమునుండి సైతము—దేశభాష లధిగమించుచు వచ్చిన యధిక ప్రాధాన్యము కతమున సంస్కృతమునకుఁ బ్రాముఖ్యము తగ్గుచుండెను. ఈ కారణములచే సంస్కృత నాటకముల ప్రదర్శనము లేకుండె ననియే చెప్పవచ్చును. అట్టి ప్రదర్శనము లుండినచో వానిని జూచినప్పుడైన నాంధ్రకవులకు నాటకరచనాభిలాష కలిగియుండెడిదేమో!

నాటకము గద్యపద్యమయమై సారస్వత ప్రయోజనమునే కాక (literary purpose) రంగప్రయోజనమును గూడ (theatrical purpose) కూడ నిర్వహించు కావ్యవిశేషము. ఈ ప్రయోజనద్వితయమునం దేది కొఱవడినను నది సమగ్రమైన, శ్రేష్ఠమైన నాటకము కాఁజాలదు. శ్రవ్యకావ్యములుగా మాత్రము చదివి యానందింపఁదగిన ప్రబోధచంద్రోదయాది నాటకములలో నిట్టిలోపము కొంతవట్టు

కాననగును. శ్రవ్య కావ్యములయందు మనోనయన గోచరములు మాత్రమే కాఁదగు కథాపాత్రలు దృశ్యకావ్యములందుఁ జక్షుర్గోచరములగు చుండుటచే నిష్పాదితమగు ప్రత్యక్షతయే 'కావ్యేషు నాటకం రమ్యం' అన్న నానుడికి ముఖ్యకారణము. శ్రీనాథుఁడు పూర్వనైషధము నాంధ్రీకరించి యాతని తరువాతఁ బంచోపతండములుగ వెలువడిన ప్రబంధము లనునొకజాతి వాఙ్మయమునకుఁ గాదర్శ భూతమయ్యెను. ఈ ప్రబంధములుకూడ గద్యపద్యమయములై దండిచే నిర్వచింపఁబడిన చంపూ కావ్యజాతిలోఁ జేరును. వర్ణనా ప్రధానములే యయ్యు నివి శృంగారాది రస పరిపోషకములై హృద్యములుగ నుండును. కాని నాటకములలోఁ గాననగు సంవాదక్రమముగాని, యవి నిర్వహింపఁగల రంగ ప్రయోజనముగాని వీనియందుఁ జూపట్టవు. పూర్వాంధ్ర కవులు రంగ పరికర సాహాయ్యముచేఁ బ్రయోజితములైన సంస్కృత నాటకములను గాని, యాంధ్ర నాటకములనుగాని చూచి యానందించి యెఱుఁగరు. అందుచేఁ గించిదూనముగా నాటకాకృతినే వహించిన ప్రబంధములఁ బఠించి తదాస్వాదితానందానుభవము చేతనే సంతుష్టులైరి. ఈ కారణము చేతనే పినవీరభద్రాదికవులు సంస్కృత నాటకములను బ్రబంధములుగా ననువదించిరి. దీనిని బట్టి వీరు నాటకములను శ్రవ్యకావ్యములు గానే చూచి వాని సారస్వతప్రయోజనముతో మాత్రమే తుష్టి నొందిరని స్పష్టపడు చున్నది.

విజయనగర వినాశానంతరము తంజావూరు మధుర సంస్థానములు ప్రసిద్ధికి వచ్చెను. ఈ సంస్థానముల నాయకులు వాఙ్మయాభిరుచి కలవారై యనేక కావ్యములను దాము వ్రాసియుఁ, దమ యాశ్రితులచేత వ్రాయించియు నాంధ్ర భాషను సర్వవిధముల నభివృద్ధిచేసిరి. వీరి పోషణమున యక్ష గానములు విరివిగా రచింపఁబడి ప్రదర్శింపఁబడు చుండెను. ఈ యక్షగానములు "జక్కులపాటలు" అను తెనుఁగుపదము నకు సంస్కృతరూప మని పండితు లూహించుచున్నారు. వీని ప్రాచీనతను నిర్ణయించుటకుఁ దగిన సాధనసామగ్రి యిప్పు డందుబాటులో లేదు. తొలుఁదొలుత నివి సత్కవిరచితములు కాక నటులచేతనో, మఱి యే స్వల్పపాండిత్యము కలవారి చేతనో వ్రాయఁబడినవచనరూప సంబంధముకల పురాణ పద్యములతో విలసిల్లు చుండెను. తరువాత తరువాత వీనిని జను లాదరించుటచే విద్వత్కవులు కూడ స్వతంత్రముగా నిట్టివానిని వ్రాయ నారంభించిరి. వీనిలోఁగూడఁ బలుతెఱఁ గులు కలవు. అందుఁ గూచిపూఁడివారు ప్రఖ్యాతిలోనికిఁ దీసికొని వచ్చిన యభినయప్రధానము లైన కలాపము లొక విధము. ఈయక్షగానము లన్నియుఁ బద్య గద్యమయములై సూత్రధారునిచే నుచ్చరింపఁదగిన యుపోద్ఘాతపూర్వకములై నట్టియుఁ, బాత్రప్రవేశసూచకము లై నట్టియు వచనములతో నిండియుండును. కాని వీనిలో నేఁడయు రసవస్తునాయక రూప ములయందు స్థిరత్వమును గాంచినది కాదు. ఇవి శుద్ధదేశి మార్గమునకుఁ జెందినవి. రూపము నందుగాని, లక్షణము

నందుఁగాని సంస్కృత నాటకములకును వీనికిని సన్నిహితసం బంధ మేదియుఁ గానరాదు.

ఇప్పు డిప్పుడు మన భాషలో వెలయుచున్న నాటకములకు సంస్కృత నాటకములే యాదర్శకములు. యక్షగానములే యిట్లు పరిణమించినవనుకొనుట పొరపాటు. ఇంకను నీ యక్షగానములు కాలక్రమమున మాఱి రూపమునందుఁ గించిద్భిన్నములే యయ్యును హరికథలుగాఁ బరిణమించిన వనుకొనవచ్చును. ఇట్టివి శ్రీనాథుని యుగమునుండియు వ్రాయఁబడి యప్పుడప్పుడు ప్రదర్శింపఁబడుచుండుటచే నప్పటివారు వీని ప్రదర్శనముల నవలోకించుటతోడనే సంతుష్టులై సంస్కృతనాటకములను బోలిన నాటకములను మన భాషలో వ్రాయుటకుఁ బూనుకొనరైరి.

పైఁగా నాటకము లాడుటకుఁ గావలసిన నాటకశాలలు కాని, రంగపరికరములు కాని యప్పు డాంధ్రదేశమున నెచ్చటను లేకుండెను. కృష్ణదేవరాయలవంటి రసికులైన సార్వభౌములుకూడ శ్రవ్యకావ్యపఠన మాత్రముచేతనే తృప్తిఁగాంచిరి కాని దృశ్యకావ్యములఁ గన్నారఁ జూచి యానందింపఁదగిన యేర్పాటులు గావించియుండలేదు. కృష్ణదేవరాయల సభలో నృత్యములు జరుగుచుండెనని స్వారోచిషపురప్రవేశ సందర్భమున మనుచరిత్రలోఁ బెద్దనార్యుఁడు రచించిన "మొలుకలకొల్కి కల్కి యొకచేడియ నాటకశాల మేడపై, నిలువున నిల్చి" అను పద్యమువలనఁ

తెలియుచున్నది. కాని యది నాటకసంబంధియగునో కాదో, యయినను నాంధ్రనాటకములకను, వానికిని గల సంబంధ మెట్టిదో తెలిసికొనుట కాధారములులేవు. ఇట్లే తంజావూరు రాజుల కాలమునఁగూడ నృత్యగీతాది వినోదములకై యొక శాల నిర్మింపఁబడెను, అది "సరస్వతీమహాలు" అనుపేరితో నిప్పటికిని నిల్చి యారాజుల సాహిత్యాభిరుచిని వేనోళ్ళ నుద్ఘోషించుచున్నది. ఇందుఁ గూడ నాటకసంబంధులుకాని నృత్యములును, నా కాలమున విరివిగానుండిన యక్షగానములు భాగవతములు మున్నగువాని ప్రయోగములును జరుగుచుండె ననుట కవకాశము కలదు. కాని నాటకములు ప్రయోగింపఁబడె ననుటకుఁ దగిన నిదర్శనములు లేవు.

ఇట్లు నాటకప్రయోగమునకు ముఖ్యావశ్యకములైన రంగ పరికరాదులు లేకపోవుటచేతను, నాటకపాత్రధారులార్యధర్మము ననుసరించి సంఘమున నీచముగఁ జూడఁబడుచుండుటచేతను, ప్రభువులు సైతము నాటకకళ నభివృద్ధిచేయ నంతశ్రద్ధవహింపకపోవుటచేతను నానాఁటికవి యీవాఙ్మయ శాఖయం దభిరుచివహించి కావ్యరచనముచే దానిఁబరిపోషింపఁ బూనుకొనరైరి. ఈకారణముచేతఁ బ్రజాసామాన్యమునకు నాటకప్రయోగ మెంత నీతిప్రదాయకమో, యెంత ప్రశాంతి ప్రదమో యనువిషయము పూర్తిగా విస్మృతమై పోయెను. సంస్కృతనాటక ప్రయోగములు క్షీణించినతరువాత వీథీ నర్తకులయొక్కయు (Street dancers), వీథిగాయకుల యొక్కయు (OPera singers) సంఖ్య యధికమగుటయు,

నాటకములను బరిమితముగనైన సృష్టించి యుండవలసినది. వీరేకాదు, మన పూర్వకవు లందఱును సంస్కృతవాఙ్మయప యోధిపారమును ముట్టినవారే. దీనికి వీ రాంధ్రమునకుఁ బరివర్తించిన సంస్కృత గ్రంథజాలమే తార్కాణము. కొంచెమించుమించుగా వీరు సంస్కృతమునఁ గల ప్రసిద్ధ కావ్యముల నన్నింటిని దెనిఁగించిరని చెప్పవచ్చును. అట్టి వీరు స్వతంత్రముగా నాటకముల వ్రాయకుండినను రసనిధానములై, కావ్యముల నుత్తమములని యెన్నఁబడుచున్న సంస్కృతనాటకములలో నొకదానినిగూడఁ దెనుఁగున గావించకుండుటపమి మిక్కిలి విస్మయావహము. కొందఱు సంస్కృతనాటకముల పరివర్తనమును బ్రారంభించియు వాని రూపమునుమార్చి ప్రబంధములుగా ననువదించుట చూడ నాటకరూపరచనమున కాకాలమున నేవియో యనివార్యములైన యాటంకము లుండవలయు ననుట నిర్వివాదము.

సంస్కృతనాటకములలో నొండు రెండు తక్క తక్కిన వన్నియు శృంగార రసప్రధానములు. మతప్రచారమే ప్రయోజనముగాఁ గల ప్రబోధచంద్రోదయమువంటి నాటకము లంతకుముందు లేవు. తెనుఁగువాఙ్మయముయొక్క పుట్టుక యానాఁటి పరిస్థితులనుబట్టి చాలవఱకు బ్రాహ్మణమతోద్ధరణముతో సంబంధించియుండుట సంభవించెను. అప్పటి యాంధ్రసమ్రాట్టులుకూడ దానికొఱకే విశ్వప్రయత్నములు చేయుచుండిరి. అట్టియెడ పంచమవేద మనఁబరఁగి సర్వధర్మ

సమన్వయసంధానకుడు ముఖ్యులగు భారతమువంటి యుత్తమ గ్రంథములయొక్క పరివర్తనమే మిక్కిలి యావశ్యకమై కనుపట్టెను. అందుచేతనే శ్రీనాథుని యుగము వఱకునుగల తెనుగువాఙ్మయము మాతృకా ప్రచారమున కనువగు పురాణముల పరివర్తనముతోడనే భాసిల్లుచుండెను. పైగా శ్రీనాథునికిం బూర్వులైన యాంధ్రకవులలో నన్నెచోడుని వంటి స్వతంత్ర కావ్యకర్తలు తక్కువ. వాఙ్మయారంభమైన యా ప్రోత్థానములలో నాద్యులైన నన్నయాదుల మార్గము వీడి నాటక పరివర్తన మారంభించి భిన్నమార్గమును ద్రొక్కుట కప్పటి కవులకు ధైర్యము చాలినది కాదు.

సంస్కృత నాటకములలో సంస్కృత ప్రాకృతములకు రెంటికిని విరివియైన యుపయోగము కలదు. సంస్కృతము వలెనే ప్రాకృతము కూడఁ బూర్వులైన యాకరణులచే నిబద్ధమై, నియమితమై యుండుటచే నది సంస్కృతముతోపాటు స్వతంత్రమై కావ్యముల యందు నిరాక్షేపముగ నుపయోగింపఁబడుచు నొక ప్రత్యేక భాషగఁ బరిగణింపఁబడుచున్నది. అంతియగాక సంస్కృతలాక్షణికులు నాటక నిర్మాణమునఁ బాత్రలుపయోగించు భాష విషయమునఁ గొన్ని నియమము లేర్పఱిచిరి. బ్రాహ్మణులును, నాయకులును, రాజులును శుద్ధ సంస్కృతము నుపయోగింతురు. స్త్రీలును, నీచజనులును ప్రాకృతము నుపయోగింతురు. వారలకుఁ బ్రాకృత ప్రయోగ విషయమునఁ గొంత వేఱుపాటు కలదు. కులీనలగు స్త్రీలు గీతములలో మహారాష్ట్రీ

ప్రాకృతము నుపయోగింతురు. సాధారణ సంభాషణమున వీరును, బాలాదులును, సేవకులును శౌరసేని నుపయోగింతురు. అంతఃపుర సంచారకులు మాగధిని, నీచసేవకులు పైశాచిని వాడుదురు. ఇట్లు పాత్రల యంతరములను బట్టి సంస్కృత నాటకములలో భాషాప్రయోగము నియమితమైయున్నది. సర్వసాహిత్య మార్గములందును సంస్కృతమునకే యనుకరించు నలవాటు కల తెలుఁగువారి కీ నిబంధనము కొంత యాటంకము కలిగించినది. ఏలయన సంస్కృత ప్రాకృతములవలెఁ దెలుఁగున గ్రాంథిక గ్రామ్యభాషలు రెండును వ్యాకరణపరిసంస్కృతములై యుండలేదు. తెలుఁగున గ్రామ్యమునకు స్థిరమైన యాకృతిలేదు. కాఁగా సంస్కృత నాటక కర్తలు ప్రాకృతమును, దద్భేదములను నుపయోగించినచోటులలోఁ దెలుఁగువారెట్టి భాషావిశేషము నుపయోగింపవలెనో స్పష్టపడియుండదు. పోని, లాక్షణికులు చెప్పిన యా యొక్క నిబంధనము నుల్లంఘించి సర్వపాత్రలకు నొకటే భాష నుపయోగించి నాటకరచనకుఁ గడంగుటకుఁ బూర్వాంధ్రకవుల కంత నిరంకుశత్వమును, స్వాతంత్ర్యమును లేకపోయెను. దీనికి ఫలమే తెలుఁగున నాటకములు తరుణములో వెలువడకుండుట.

సంస్కృత నాటకము లైనను ప్రసిద్ధములైనవి సంఖ్యేయములే. అవి పదియవ శతాబ్దికిఁ బూర్వ మేనేని వ్రాయఁబడెనో కాని తరువాత వాని నంతవిరివిగా వ్రాయఁగడంగిన

వారు చాల తక్కువ. వ్రాయఁబడిన నాటకములలోఁ గూడఁ బ్రబోధచంద్రోదయమువంటి నాటకము లేయొకటి రెండో తక్క తక్కినవి ప్రసిద్ధికి రాలేదు. ప్రాచీన సంస్కృతనాటకములు కాళిదాసాదుల కాలములో నప్పుడప్పుడు ప్రదర్శింపఁబడుచుండిన నుండవచ్చును కాని తరువాత వానిని బ్రదర్శింపఁ బూనిన వారెవరును లేరు. ఏల యన సంస్కృత నాటకములు బహుభాషాభూయిష్ఠము లగుటచేవిద్వత్సామాజిక పరిషత్తుల కొఱకే యూహింపఁబడినవి కాని నిరక్షరులైన సామాన్యజనుల కొఱకుఁ గాదు. అదిగాక పదియవ శతాబ్దికిఁ దరువాత—అంతకుఁ బూర్వమునుండి సైతము—దేశభాష లధిగమించుచు వచ్చిన యధిక ప్రాధాన్యము కతమున సంస్కృతమునకుఁ బ్రాముఖ్యము తగ్గుచుండెను. ఈ కారణములచే సంస్కృత నాటకముల ప్రదర్శనము లేకుండె ననియే చెప్పవచ్చును. అట్టి ప్రదర్శనము లుండినచో వానిని జూచినప్పుడైన నాంధ్రకవులకు నాటకరచనాభిలాష కలిగియుండెడిదేమో!

నాటకము గద్యపద్యమయమై సారస్వత ప్రయోజనమునే కాక (literary purpose) రంగప్రయోజనమును గూడ (theatrical purpose) కూడ నిర్వహించు కావ్యవిశేషము. ఈ ప్రయోజనద్వితయమునం దేది కొఱవడినను నది సమగ్రమైన, శ్రేష్ఠమైన నాటకము కాఁజాలదు. శ్రవ్యకావ్యములుగా మాత్రము చదివి యానందింపఁదగిన ప్రబోధచంద్రోదయాది నాటకములలో నిట్టిలోపము కొంతవట్టు

కాననగును. శ్రవ్య కావ్యములయందు మనోనయన గోచర
ములు మాత్రమే కాఁదగు కథాంగపాత్రలు దృశ్యకావ్య
ములందుఁ జర్మచక్షుర్గోచరములగు చుండుటచే నిష్పాదిత
మగు ప్రత్యక్షతయే 'కావ్యేషు నాటకం రమ్య' మ్మను
నానుడికి ముఖ్యకారణము. శ్రీనాథుఁడు హర్షనైషధము
నాంధ్రీకరించి యా[illegible] తరు [illegible]ండదోష తండములుగ వెలు
వడిన ప్రబంధము లనునొక్కటి వాఙ్మయమున కాదర్శ
భూతుఁ డయ్యెను. ఈ ప్రబంధములుగాఁ గద్యపద్యమయ
ములై దండిచే నిర్వచింపఁబడిన చంపూ కావ్యజాతిలోఁ
జేరును. వర్ణనా ప్రధానములైతే యయ్యు నివి శృంగారాది
రస పరిపోషకములై హృద్యములుగ నుండును. కాని నాటకము
లలోఁ గానవచ్చు సంవాదక్రమముగాని, యది నిర్వహింపఁగల
రంగ ప్రయోజనముగాని వీనియందుఁ జూపట్టవు. పూర్వాంధ్ర
కవులు రంగ పరికరసాహాయ్యముచేఁ బ్రయోజితములైన
సంస్కృత నాటకములను గాని, యాంధ్ర నాటకములనుగాని
చూచి యానందించి యెఱుఁగరు. అందుచేఁ గించిదూన
ముగా నాటకాకృతినే వహించిన ప్రబంధములఁ బఠించి తదా
స్వాదితానందానుభవము చేతనే సంతుష్టులైరి. ఈ కారణము
చేతనే పినవీరభద్రాదికవులు సంస్కృత నాటకములను ప్రబం
ధములుగా ననువదించిరి. దీనిని బట్టి వీరు నాటకములను
శ్రవ్యకావ్యములు గానే చూచి వాని సారస్వతప్రయోజన
ముతో మాత్రమే తుష్టి నొందిరని స్పష్టపడు చున్నది.

విజయనగర వినాశానంతరము తంజావూరు మధుర సంస్థానములు ప్రసిద్ధికి వచ్చెను. ఈ సంస్థానముల నాయకులు వాఙ్మయాభిరుచి కలవారై యనేక కావ్యములను దాము వ్రాసియుఁ, దమ యాశ్రితులచేత వ్రాయించియు నాంధ్ర భాషను సర్వవిధముల నభివృద్ధిచేసిరి. వీరి పోషణమున యక్ష గానములు విరివిగా రచింపఁబడి ప్రదర్శింపఁబడు చుండెను. ఈ యక్షగానములు "జక్కులపాటలు" అను తెనుఁగుపదము నకు సంస్కృతరూప మని పండితు లూహించుచున్నారు. వీని ప్రాచీనతను నిర్ణయించుటకుఁ దగిన సాధనసామగ్రి యిపు డందుబాటులో లేదు. తొలుదొలుత నివి సత్కవిరచితములు కాక నటులచేతనో, మఱి [illegible] కలవారి చేతనో వ్రాయఁబడినవచన[illegible] [illegible] పురాణ పద్యములతో విలసిల్లు చుండెను. తరువాత తరువాత వీనిని జను లాదరించుటచే విద్వత్కవులు కూడ స్వతంత్రముగా నిట్టివానిని వ్రాయ నారంభించిరి. వీనిలోఁగూడఁ బలుతెఱఁ గులు కలవు. అందుఁ గూచిపూఁడివారు ప్రఖ్యాతిలోనికిఁ దీసికొని వచ్చిన యభినయప్రధానము లైన కలాపము లొక విధము. ఈయక్షగానము లన్నియుఁ బద్య గద్యమయములై సూత్రధారునిచే నుచ్చరింపఁదగిన యుపోద్ఘాతపూర్వకములై నట్టియుఁ, బాత్రప్రవేశసూచకము లై నట్టియు వచనములతో నిండియుండును. కాని వీనిలో నేదియు రసవస్తునాయక రూప ములయందు స్థిరత్వమును గాంచినది కాదు. ఇవి శుద్ధ దేశి మార్గమునకుఁ జెందినవి. రూపము నందుగాని, లక్షణము

నందుఁగాని సంస్కృత నాటకములకును వీనికిని సన్నిహితసం
బంధ మేమియుఁ గానరాదు.

ఇప్పు డీకాలమున మన భాషలో వెలయుచున్న నాటకము
లకు సంస్కృత రూపకములే యాదర్శకములు. యక్షగాన
ములే యిట్లు పరిణమించిన వనుకొనుట పొరపాటు. ఇంకను
నీ యక్షగానములు కాలక్రమమున మాఱి రూపమునందుఁ
గించిద్భిన్నములే యయ్యును హరికథలుగాఁ బరిణమించిన
వనుకొనవచ్చును. ఇట్టివి శ్రీనాథుని యుగమునుండియు
వ్రాయఁబడి యప్పటప్పుడు ప్రదర్శింపఁబడుచుండుటచే నప్పటి
వారు వీని ప్రదర్శనముల నవలోకించుటతోడనే సంతుష్టులై
సంస్కృతనాటకములను బోలిన నాటకములను మన భాషలో
వ్రాయుటకుఁ బూనుకొనరైరి.

పైఁగా నాటకము లాడుటకుఁ గావలసిన నాటక
శాలలు కాని, రంగపరికరములు కాని యప్పు డాంధ్రదేశ
మున నెచ్చటను లేకుండెను. కృష్ణదేవరాయలవంటి రసికు
లైన సార్వభౌములుకూడ శ్రవ్యకావ్యపఠన మాత్రము
చేతనే తృప్తిఁగాంచిరి కాని దృశ్యకావ్యములఁ గన్నారఁ
జూచి యానందింపఁదగిన యేర్పాటులు కావించియుండలేదు.
కృష్ణదేవరాయల సభలో నృత్యములు జరుగుచుండెనని
స్వారోచిషపురప్రవేశ సందర్భమున మనుచరిత్రలోఁ బెద్ద
నార్యుఁడు రచించిన "నాటకులకొల్కి కలికి యొకచేసియ
నాట్యశాల మేడపై, వెలువ్వున నిల్చి" అను పద్యమువలనఁ

దెలియుచున్నది. కాని యది నాటకసంబంధియగునో కాదో, యయినను నాంధ్రనాటకములకును, వానికిని గల సంబంధ మెట్టిదో తెలిసికొనుట కాధారములులేవు. ఇట్లే తంజావూరు రాజుల కాలమునఁగూడ నృత్యగీతాది వినోదములకై యొక శాల నిర్మింపఁబడెను, అది "సరస్వతీమహాలు" అనుపేరితో నిప్పటికిని నిల్చి యారాజుల కళాభిరుచిని వేనోళ్ళ నుద్ఘోషించుచున్నది. ఇందుఁ గూడ నాటకసంబంధములుకాని నృత్యములును, నా కాలమున విరివిగానుండిన యక్షగానములు భాగవతములు మున్నగువాని ప్రయోగములును జరుగుచుండె ననుట కవకాశము కలదు. కాని నాటకములు ప్రయోగింపఁబడె ననుటకుఁ దగిన నిదర్శనములు లేవు.

ఇట్లు నాటకప్రయోగమునకు ముఖ్యావశ్యకములైన రంగ పరికరాదులు లేకపోవుటచేతను, నాటకపాత్రధారులార్యధర్మము ననుసరించి సంఘమున నీచముగఁ జూడఁబడుచుండుటచేతను, ప్రభువులు సైతము నాటకకళ నభివృద్ధిచేయ నంతశ్రద్ధవహింపకపోవుటచేతను నానాఁటికవు లీవాఙ్మయ శాఖయం దభిరుచివహించి కావ్యరచనముచేదానిఁబరిపోషింపఁ బూనుకొనరైరి. ఈకారణముచేతఁ బ్రజాసామాన్యమునకు నాటకప్రయోగ మెంత నీతిప్రదాయకమో, యెంత ప్రశాంతి ప్రదమో యనునంశము పూర్తిగా విస్మృతమై పోయెను. సంస్కృతనాటక ప్రయోగము క్షీణించినతరువాత వీథీ నర్తకులయొక్కయు (Street dancers), వీథిగాయకుల యొక్కయు (OPera singers) సంఖ్య యధిక మగుటయు,

విద్యావిహీనులగు ప్రాకృతజనులు వాని నాదరించుటయుఁ దటస్థించెను. కాని నాగరికులును, విద్యావంతులును వీరియెడ నసహ్యభావమును బ్రకటించుచుండిరి. ఈపరిస్థితివలనఁగూడ నాటకవాఙ్మయ మన్నను, దత్ప్రచారమున్నను నాఁటి కవులకు నీరసభావమే కాని గౌరవము లేకపోయెను.

నాటకకళ సంస్కృతమున సముగ్రత్వమును బ్రాపించినది. తల్లక్షణముల సమగ్రముగా వివరించు లక్షణగ్రంథము లందుఁ బెక్కు వెలువడినవి. ఆంధ్రకవులు సంస్కృత కావ్యముల నాంధ్రీకరించినట్లు కొన్ని నాటకముల నాంధ్రీకరింపక పోవుట యటుండ నీ లక్షణగ్రంథములనైనఁ దెలుఁగున వెలయింపరైరి. తెలుఁగుభాషకుఁ, దత్కావ్యములకు స్వల్పముగ లక్షణములను విపరించినవారు కూడ నీరూపకలక్షణమును బరిత్యజించిరి. పదుమూఁడవ శతాబ్దమునందలి విన్నకోట పెద్దన తన "కావ్యాలంకారచూడామణి" లో నీరూపకప్రశంస కొలఁదిగనైన నొనర్చియుండలేదు. పదునాలవ శతాబ్దమునందలి భట్టుమూర్తి "నరసభూపాలీయ" మను పేర విద్యానాథుని "ప్రతాపరుద్రీయ" మును గొంచెమించుమించుగఁ బరివర్తనము చేయుచు నందలి రూపకప్రకరణమును విడిచినైచెను. ఆంధ్రనాటకరచనము కాని తత్ప్రయోగము కాని లేమికదా-దానిలక్షణము నియ్యెడ వివరింపనేల యని యతఁడద్దానియెడ నౌదాసీన్యము వహించియుండును. నిజము పరికింపఁగా నీలాక్షణికుల యెడఁ గొంచెమైనను దోషములేదు. లాక్షణికుఁ డున్న కావ్యములను, దదంతర్భాగములను బరికించి వానికి లక్షణము వ్రాయునే కాని లేని

వానికి తాన్నె యొకలక్షణము సృష్టించి భావికవు లీమార్గము ననుసరింపవలెనని శాసించునట్టివాఁడు కాఁడు. అందుచే రూపక నామవాచ్యములగు కావ్యములు యభావముచే లాక్షణికు లాశాఖ వాఙ్మయమునకు లక్షణము వివరింపరైరి. లక్షణా భావముచేఁ గవులు రసాశ్రయములైన రూపకములను రచించి యాంధ్రభాషాయోషనలంకరింపరైరి. ఫలితార్థమేమనఁగా— నాటిదేశభాషలలోఁ బెక్కు ఆనాఁడే కళాసర్వస్వములైన రూపకములచే విరాజిల్లుచుండఁగా నాంధ్రమునకు నిన్న మొన్నటిదాఁక నాభాగ్యము లేకపోయినది.

ఇంక పదునేడవశతాబ్దిలోనివాఁడగు నెలకూచి బాల సరస్వతి తాను రచించిన రాఘవయాదవపాండవీయములో 'కవి సమూహిత రంగకౌముదీనామ నాటకవిధాన ప్రతిష్ఠా ఘనుండ' నని వ్రాసికొనెను. రంగకౌముది నాటకవిధాన మని చెప్పఁబడుటచే నాటకలక్షణమును నిరూపించు నొక లక్షణగ్రంథ మైయుండవచ్చును. ఆగ్రంథము నామమాత్రావశిష్టమగుటచే నందెట్టినాటకములకు లక్షణము విధింపఁ బడెనో, దేశ్యకృత్యములకుఁ బట్టి యది వ్రాయఁబడెనో, లేక యది యేదేని సంస్కృతలక్షణమునకుఁ బరివర్తనమో తెలిసికొనుట కవకాశము చిక్కకున్నది. ఆకాలమున యక్షగానము లని యొక పరిదర్శనోచితమైన వాఙ్మయభాగము కొంచెము కొం చెముగాఁ గలవాఱుచుండె నని యిదివఱకే చెప్పఁబడినది. ఈరంగకౌముది దృశ్యప్రబంధలక్షణమును నిరూపించు గ్రంథ మేమో యని సందేహించుటకు వీలుకలదు. లేదా యిదికూడ

నట్టి యక్షగానములలో నొకదాని పేరనుకొన్నను నంతబాధ లేదు. అదిం క్షుణ్ణగ్రంథమైనను యక్షగానమైనను దానినాటకము పట్టి పదునేడవశతాబ్దిలో రంగోద్ధరణమునకై కొంత ప్రయత్నము జరుగుచుండె నని మాత్రము విశ్వసింపవచ్చును.

పదునెనిమిదవశతాబ్ది మొదటిభాగమున కుందిరి వేంకటాచలపతి తన రచించిన కాళికామాహాత్మ్యములో 'చాటుకృతులును బహువిధనాటకములు...రచనగావించి పాండ్యవిభుచే బ్రభూతసంపదలందె నతి' యని వ్రాసికొనెను. ఈతడు రచించిన యీ బహువిధ నాటకము లేవియో నిర్ణయించుటకవి యుపలభ్యమానములు కావు. పైగా నితని ప్రభువులును రసికులు, కవులు, కవిపోషకులు నైన విజయరంగ చొక్కభూపాలాది పాండ్య భూపతులుకూడ నట్టి నాటకముల నభినయింపజేసినట్లు కానబడదు. ఈతడు వ్రాసిన యీ నాటకములుకూడ నప్పటి బహుళ ప్రచారమునందున్న యక్షగాన భేదములే యయి యుండును. కాగా మన మిప్పుడు కాంచుచున్న యాంధ్రనాటకములకు బదునెనిమిదవ శతాబ్దిలో సగమువరకు బీజారోపణము కావింపబడలేదని యూహింపవచ్చును.

పందొమ్మిదవ శతాబ్ది యుత్తరభాగమున విజయనగర పురాధీశ్వరులగు శ్రీమదానంద గజపతిమహారాజులుంగారు సంస్కృత నాటకముల సారము చూఱలు గొన్నవార లగుటచే దత్ప్రయోగ దిదృక్షువులై నాటకసంఘము నొకదానిని స్థాపించి శాకుంతలాద్యుత్తమనాటకములం గొన్నింటి నభిన

యింపఁజేసిరి. తెలుఁగుదేశమున నాటక ప్రదర్శనము లారం భించుటకదియే ప్రథమమని స్థూలముగాఁ జెప్పవచ్చును. కాని యీ యుద్యమముచాలకాల మవిచ్ఛిన్నముగా సాగినదికాదు. మహారాజుగారి మరణముతో నాయనచే స్థాపింపఁబడిన నాటక సంఘముకూడఁ దూష్ణీంభావమును వహింపవలసి వచ్చెను. ఈ కాలమునఁ దెలుఁగుప్రజలలో నాటకాభిరుచి విస్తరింపఁజేసిన కొన్ని విశేషపరిస్థితు లంకురించెను. మహా రాష్ట్రమునను, దదితరస్థలములందును నా కాలమున పార్సీ నాటక సంఘములు బయలుదేరి యాభాషయందలి నాటక ములను విరివిగాఁ బ్రదర్శింప మొదలుపెట్టెను. ఈ నాటక సంఘములు తమతమ దేశములయందే నాటకములను ప్రద ర్శించుటతోఁ దృప్తినొందక తెలుఁగు కన్నడదేశములకుఁ బోయి కొన్నినాటకముల నభినయింప నారంభించెను. క్రొత్తగావచ్చిన యీ నాటకప్రదర్శనము లపారమగు జన సంఖ్య నాకర్షించుచుండెను. ఇట్టి ప్రదర్శనములు తాత్కాలి కముగా జరుగుచుండుటచేఁ దెలుఁగువారిలో స్వభాషయందుఁ గూడ నట్టినాటకములు కొన్ని యుండి ప్రదర్శింపఁబడుచో నుత్సాహముతోఁ జూచుట కభిరుచి జనించెను. ఈ పరిస్థితుల నన్నిటిని బరికించుచుండిన పండితు లప్పుడప్పుడే సంస్కృత నాటకముల నాంధ్రమునకుఁ బరివర్తింపఁ బూనుకొనిరి. తొలి దినములలో నాంధ్రవాఙ్మయమువలెనే నాటకవాఙ్మయము కూడమునుముందుఁ బరివర్తనముతోనే ప్రారంభమగుటయిటుఁ బరిశీలింపఁదగినది.

ఈ నాటకముల పరివర్తనపద్ధతికిని, బూర్వ్యకవుల పరివర్తనపద్ధతికిని విశేషతారతమ్య మున్నది. పూర్వ్యకవులు తగినస్వాతంత్ర్యము వహించి పరివర్తనములు సైతము స్వతంత్రములుగాఁ గానిపించున ట్లొనర్చిరి. వీ రట్లుగాక నాటకములందలి పద్యములకుఁ బ్రతిపదపరివర్తనముచేయుట కారంభించుటచే నీపద్యముల నడక సామాన్యముగాఁ గుంటువడి శ్రుతికటువుగా నుండును. వీరాశ్లోకముల నాంధ్రీకరించుపట్ల నందలి పదములెల్లఁ బరివర్తితము లైనవో లేదో పరిశీలింతురుకాని యందలిభావములు మూలమునందువలె సులభద్యోతకములై సమగ్రముగా వ్యక్తములైనవో లేదో చూడరు. అందుచే నీ పద్యములు కొన్నిచోట్లఁ గేవల నీరసపదముల సముదాయము వలెఁ దోఁచును. పైఁగా వీరు భావవ్యక్తికంత ప్రాధాన్యము నీయకపోవుట చేతను, మూలముకంటె పరివర్తనము సులభముగ నున్నచోఁ దమపాండిత్యమునకు భంగము వాటిల్లు నను భ్రాంతిచేతను మూలములోని పదములకంటెఁ గ్లిష్టతరములైన పదముల నీ పరివర్తనములయందు వాడఁజూతురు. అందుచే మూలసాహాయ్యములేనిదే వీరిపరివర్తనములసంపూర్ణభావము చదువరులకుఁ దెలియనే తెలియదు. అనువాదకుఁ డెంత యసామాన్య ప్రజ్ఞకలవాఁడైనను ననువాదము గుణము నందును, నర్థసౌలభ్యమునందును, రసస్ఫురణయందును మూలమునంత పటువుగా నుండుట దుర్లభము. అందును బైనిచెప్పఁబడినయట్టి దోషములుకూడఁ గొన్ని యుండినచోఁ బరివర్తనములుమూలములతోఁబోల్చిచూచిన మిక్కిలి నీరసములై కావ

వచ్చును. ఈ కారణముచేతనే సంస్కృతనాటకములు పూర్వ
కవులచే నాంధ్రీకరింపఁబడలేదని తెలుఁగువారికి విచారము.

ఎట్లైనను సంస్కృతనాటకముల పరివర్తనము ప్రారంభ
మగుటతోడనే యాంధ్రవాఙ్మయమున నొక నూతనోత్తేజము
పొడసూపినది. ఆ కాలమున మచిలీపట్టణమున నుపాధ్యా
యులుగానున్న శ్రీ కోరాడ రామచంద్రశాస్త్రిగారు నాటకా
భావముచే మన వాఙ్మయమునకుఁ గల్గిన తీఱని కొఱంతను
వారింప భట్ట నారాయణుని "వేణీసంహారనాటకము" నాంధ్రీక
రించిరి. కాని యేకారణముచేతనో యీ పరివర్తనము ముద్రి
తము కాలేదు. వీరు 'మధురీమంజరియ' మను స్వతంత్ర
నాటకమునుగూడ రచించిరి. తరువాతఁ జెన్నపురనివాసు
లగు శ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు ధర్మభట్ట
కృతమైన 'నరకాసురవిజయవ్యాయోగము' ననువదించి ప్రక
టించిరి. ఈకాలముననే విశాఖపట్టణస్థులగు శ్రీ పరవస్తు
వేంకటరంగాచార్యులుగారు కాళిదాసుని యభిజ్ఞానశాకుంత
లము నాంధ్రీకరింప నారంభించి యందలి కొంతభాగమును
దాము ప్రకటించుచుండిన మానసపత్రిక ముఖమున వెలువ
రించిరి. కాని యీ గ్రంథ మసంపూర్ణముగ నుండఁగనే
యాచార్యులుగారు దివంగతులగుటచే నది యట్లే యుండిపో
వలసి వచ్చెను. తరువాత శ్రీ కందుకూరి వీరేశలింగము
పంతులుగా రానాటకమునే తమ నిసర్గమధురమైన శైలిలో
రచించి తొలుత వివేకవర్ధనీ పత్రికాముఖమునను, దరువాతఁ
బుస్తకరూపమునను వెలయించిరి. వీరిట్లు సంస్కృతనాటకము

లను మఱికొన్నింటిని దేనించుటయే కాక యాంగ్లేయ మహాకవి యగు షేక్స్పియరు రచించిన 'మర్చెంటు ఆఫ్ వెనిస్' (Merchant of venice), 'కామెడీ ఆఫ్ ఎర్రర్సు' (Comedy of Errors) అను నాటకములను కూడఁ దెలుఁగునకు దర్జుమాచేసిరి. ఈకాలముననే శ్రీగురజాడ రామమూర్తి పంతులుగారు, వావిలాల వాసుదేవశాస్త్రిగారు మొదలగు మఱికొందఱు పండితులు సంస్కృతాంగ్ల ములనుండి మఱికొన్ని నాటకములననుసరించి ప్రకటించిరి. వీరిలో ఆగురజాడ పంతులుగారిట్లు నాటకములను రచించుటయే కాక యొకనాటకసంఘమును కూడ స్థాపించి తమరచించిన కామెడీ ఆఫ్ ఎర్రర్సు (Comedy of Errors) నప్పుడప్పు డభినయింపఁ జేయుచుండిరి. ఇట్టి సంఘములు మఱికొన్ని విశాఖపట్టణము, విజయనగరము మొదలగు పెద్ద పెద్ద పట్టణములలో స్థాపింపఁబడి యచ్చటి ప్రజలను జరిత్రలోని నాటకముల ప్రదర్శనములచే నానందింపఁ జేయుచుండెను. గుంటూరిలో శ్రీ కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ఇట్టి సంస్థనే యొకదానిని నెలకొల్పి తాము గావించిన పరివర్తనములను, పౌరాణిక కథావస్తు విలసితములగు సత్స్వతంత్ర నాటకములను బ్రదర్శింపఁ జేయుచుండిరి.

ఈకాలముననే (క్రీ॥శ॥ 1880 మొదలు) బళ్ళారినగరమున సరసవినోదినీ సభయనియును, సుమనోరమా సభయనియును రెండు నాటకసంఘములు ఏర్పడి మిక్కిలి ననుస్థలును, నాటక రచనా పరిదర్శనములయందు సమానప్రతిభాశాలులును నగు నిర్మలపురున్యాయవాదులచే జయప్రదముగాఁ గొనసాగింపఁబడు

చుండెను. వీ రిరువురును సంస్కృతనాటకములఁ బరివర్తించు జోలికిఁ బోక చరిత్రమునుండియుఁ, బురాణప్రబంధముల నుండియు వస్తువులను గ్రహించి పెక్కునాటకములను రచించిరి. ఆంగ్లగీర్వాణాంధ్ర భాషలయందసమానవైదుష్యము కలవా రగుటచే వీరి నాటకములయం దాంగ్ల సంస్కృత సరణులు రెండును గానవగును. ఆంగ్లభాషా సంప్రదాయము ననుసరించి యిరువురును విషాదాంతనాటకములు(Tragedies) రచించిరి. వానిలో రామకృష్ణమాచార్యుల విషాద సారంగ ధరమును, శ్రీనివాసరాయుల విజయనగర రాజ్యపతనమును నాంధ్రు లందఱు నెఱిఁగినవే. ఈకవు లిరువురును గొంచె మించుమించుగా సమకాలికులును, సహపాఠులును నగుట వీరినిగూర్చి యొక విషయము చెప్పవలసియున్నది. అదివీరి నాటకవస్తువుల సమానభావము. పరస్పరస్పర్ధచేతను బలె వీరిలో నొకరు నాటకీకరచించిన వస్తువునే రెండవవారును మరల గ్రహించి నాటకముగా వ్రాయుట కాననగును. వీరువు రును మంచి నటకులుకూడనగుటచేఁ దమ రచించిన నాటకము లను దాము స్థాపించిన నాటక సమాజములచే బళ్ళారి, మదరాసు మున్నగు పట్టణములలోఁ బ్రదర్శించుచుండిరి. వీరు రచించిన నాటకములు పెక్కు అముద్రితములైనను నప్రదర్శితములైనవి తక్కువ. ఆంధ్రనాటక వాఙ్మయమున కింత రూపమొసంగి ప్రాణముపోసిన యీ మహనీయమూర్తు లిరువురు నాంధ్రులకుఁ జిరస్మరణీయులు. అచ్చటచ్చట నాంగ్లనాటక పద్ధతుల ననుకరించిన వీరి నాటకములలో

సంస్కృతనాటక ప్రాతికూల్యము కొంత కానవచ్చుటచేఁ బండితులకు వీరి నాటకములపై నంత యభిమానము లేకున్నను బ్రదర్శనకాలమున నివి యాకర్షించు ప్రేక్షకసమూహమే వీరి నాటకములు యభిరంజకత్వమునకుఁ దార్కాణము. ఏ కారణముచేతనో శ్రీనివాసరాయల నాటకములకుఁ గృష్ణమాచార్యులవారి నాటకముల కున్నంతవ్యాప్తి కానరాదు. వారు రచించిన నాటకము లన్నిటిలో విజయనగర రాజ్యపతనము మాత్రమే యెడపదడప ప్రదర్శింపఁబడుట కానగును. ఆచార్యులుగారి♦ నాటకములలోఁ బ్రదర్శనానుకూల్యము మెండగుటచేఁ గాఁబోలును జనాదరముబడయని నాటకమే లేదు. ఇట్లునాటకము లనినఁ దెలుఁగుప్రజలకును, గవులకును విశేషాభిరుచిని గలిగించిన యీ పార్శ్వ నాటక సంఘములు ప్రశంసనీయములు. తరువాత బయలుదేరిన కవులు కేవల పరివర్తనములతోఁ దృప్తిపడక సంస్కృత మార్గానుసారము గనే కొన్ని స్వతంత్రనాటకములను వ్రాయఁబూనిరి. ఆధునికులు వ్రాయుచున్న నాటకములలో నాంగ్లవంగభాషా ప్రభావము కూడ నుంత గోచరించుచున్నది.



♦ ధర్మవరము కృష్ణమాచార్యులుగారు.

౨. విషాదాంత నాటకములు

సంస్కృతనాటక వాఙ్మయమును బరిశీలించి నంతనే తొలుదొల్త మనస్సు నాకర్షించు విషయమందలి విషాదాంత నాటకముల యభావమే. కొంచెమించుమించుగా లోకవృత్తమునకుఁ బ్రతిబింబమని చెప్పఁదగిన నాటకమున నందువలెనేఁ ఖేదమోదాంతములగు కార్యములు రెండును బ్రదర్శనీయములు కావచ్చును. కాని సంస్కృతనాటక కర్తలలో నెవ్వరును దమనాటకముల ఖేదపర్యవసాయులుగా నొనర్చినవారులేరు. దీనికిఁ బూర్వకాలపు హైందవుల విచిత్రదృష్టిపథమే ప్రధానకారణము. ఏలయన బ్రాహ్మణ మతసిద్ధాంతములఁ బూర్ణముగ నమ్మియుండినవారు జీవితమును కేవలమోదమయముగానే చూచిరి కాని విషాదసమ్మిశ్రితముగాఁ బరికించి యుండలేదు. అందుచేతనే సర్వత్రవిషాదరేఖామయములై ఖేదావసానములైన వస్తువుల గ్రహించిన భవభూతిప్రముఖులగు నాటకకర్తలు కొందఱు పూర్వగాథకు ననురూపముగ నున్నను లేకపోయినను నంతము లను బ్రమోదమయములుగానే యొనరించిరి. మూలమున సీత భూగర్భవిలీనయైనట్లు వ్రాయఁబడి యుండ భవభూతి దానిని మార్చి తన నాటకము కృత్రిమావసానాలంకృతప్రకాటమైన సంగీత

రించి యతిక్లేశమున సీతారాములను సమాగమమును జేకూర్చెను.

మరణము విషాదమున కొకవిధమైన యాలంబనము. కాని మరణాంతములైన నాటకములన్నియు విషాదాంతనామ యోగ్యములుకావు. పలయుండు దురాత్ములును లోకకంటకులు నగు వారి మరణము సంతోషమునే చేకూర్చును గాని విషాదము నొసంగదు. అందుచేతనే కంస రావణ దుర్యోధ నాదుల వధతో నవసితములగు నాటకములు విషాదాంతములు కాకపోయినవి. సంస్కృతవాఙ్మయమున కంసవధ, బలిబంధ నము, ఊరుభంగము, మహావీరచరిత్రము మొదలగుమరణాంత నాటకములు కలవు. కాని యిందు మృతులగువా రప్రధాను లును, హంతవ్యులునగు ప్రతి నాయకులగుటచేతను, వీరిమృతి శిష్టరక్షణ దుష్టశిక్షణాద్యుదాత్త గుణాంచితులగు నాయకుల విజయమునకును దద్ద్వారా లోకకళ్యాణమునకును గారణ మగుటచేతను, నివి సాధారణ మోదాంత నాటకములుగానే పరిగణింపఁబడుచున్నవి. లేక వీనినే వధాంతనాటకములని పేరుకొనవచ్చును. ఇట్లుగాక ప్రేక్షకుల సానుభూతి నాకర్షింపఁ గల సుగుణములకు నిధానమైన నాయకునికే యేదోయొక కారణమున మరణము సంభవించి నాటక మచ్చటితో ముగి సినచో నప్పుడది విషాదాంత నాటకమనఁబడును. ఇట్టివి సంస్కృతనాటక వాఙ్మయమం దెచ్చటను గానరావు.

వధ యుద్వేగకారియని సంస్కృతలాక్షణికులు దానిని రంగమునఁ బ్రదర్శింప రాదనిరి. ఒకవేళ నది నాటక క్రియ

కత్యవసరమైనచోఁ గేవలము సూచ్యము మాత్రము కావల యునఁట. ఇట్టియెడ నాయకునివధవిషయము తలంచుట కూడ కూడని పనియేయగు. దశరూపకము నందును సాహిత్య దర్పణమునందును విష్కంభప్రవేశకాదులచేనైన నాయక హింస సూచింపఁదగదని స్పష్టముగ వివరింపఁబడి యున్నది♦. భరతుఁడుసైతమీసందర్భనమున "అంకే ప్రవేశకేవా ప్రకరణ మాత్రిత్యనాటకేవాపి నవధః కర్తవ్యః స్యాద్యస్తత్రసనాయకఃఖ్యాతః" అని ఖండితముగాఁ జెప్పివైచెను. కాని భావప్రకాశపు టష్టమాధికారమున నాయకుని మరల జీవింపఁ జేయునెడ తద్వధచూపచ్చునని తెలుపఁబడినది.♦ శ్రీహర్షుని నాగానంద నాటకమున నిట్లే నాయకమృతి జరిగినను, దేవతా ప్రసాదముచే నతఁడు మరల పునర్జీవితుఁడయ్యెను. మొత్తము మీఁద నాయకమరణాంతమగు నాటక మొక్కటియును సంస్కృతమున లేదు. ఆర్యవాఙ్మయమునందు ధర్మమే నాయకుఁడు. అట్టి ధర్మరూపనాయకునివధ వర్ణితమగుచో నధర్మమునకు విజయము సంపాదించినట్లే. ధర్మమున కపజయము సంపాదింపనొల్లక నాటకము తుదిని మోదాంతమగు మార్పు కల్పింపఁబడెను. అందుచేతనే విషాదాంత నాటకముల కందభావప్రాప్తి కలిగినది.

♦సా.ద. విష్కంభకాద్యైరపినోవధో వ్యాచ్యోఽధికారిణః.
ద. రూ. తృ. 38 అధికారి వధస్యాపిక్వచికిత్స్యాత్కల్పనం
మృతమ్; అర్థాక్రపహారాత్పునః ప్రత్యుజ్జీవిష్య తేయది.

సంస్కృతాను యాయులగు తెలుఁగు కవులలోనుత్తమ కావ్యముల నాయకవధను బ్రదర్శించిన వారొక్కరునులేరు. ఇటీవల పాశ్చాత్య విద్యాసంపర్కముగల యొక్కరిద్దఱీమార్గ మును ద్రొక్కిరి. ఆచార్యులవారును ♦ తమ నాటకములఁ గొన్నిటిని విషాదాంతములుగా నొనర్చిరి. వీనిలక్షణమునకై మనము పాశ్చాత్య విషాదాంతనాటక తత్త్వమును సుంత పరిశీలింపవలెను. ఆచార్యులుగారెక్కువగా ననుకరించినది Shakespeareనే యగుట నాతని నాటకముల లక్షణము నెఱుంగుటయు మిక్కిలి యావశ్యకము.

పాశ్చాత్యనాటకములలోఁ బెక్కు ప్రభేదములున్నను వానిలో మోదాంతనాటకము (Comedy) విషాదాంత నాటకము (Tragedy) అనునవి ముఖ్యములు. పాశ్చాత్యవిమర్శకులలోఁ బలువురు తొలుదొలుత మోదాంతనాటకము సామాన్యమానవుల జీవితముతో సంబంధించినదనియు, విషాదాంత నాటకము మహారాజుల జీవితములతో సంబంధించినదనియుఁ దలంచిరి. కాని తరువాత Johnson మొదలగు వారీయూహలను విమర్శించి కేవలము రాజులను రాజకుమారులను బ్రవేశపెట్టినంత మాత్రమునచేతనే నాటకము విషాదాంతము కాఁజాలదనియు, సామాన్యముగామానవునికిని మానవునకునుగల యంత సన్నిహితసంబంధము మానవునికిని సార్వభౌమునికిని లేకుండుటచేఁ గేవల రాజ పాత్ర ప్రవేశ

♦ ధర్మవరము కృష్ణమాచార్యులుగారు.

నము విషాదాంతత్వమునకే యున్నదని భావనము కలుగఁజేయు నేకాని గౌరవము నాపాదింపఁ జాలదనియు, రాజుల జీవితమువలెనే సామాన్యుల జీవితముకూడ విషాద నాటక వస్తుతా గౌరవమునకుఁ దగినదేయనియు నుద్ఘోషించిరి. నాటకము చదివినప్పుడు కాని, చూచినప్పుడుకాని సామాజికుల మనస్సుల జనించు భావముల యుద్వేగపరిమాణమును, దీవ్రత్వమును బురస్కరించుకొనియే యానాటకముయొక్క విషాదాంతత్వమునుగాని మోదాంతత్వమును గాని నిర్ణయింపవలెనని వారియూహ. విషాదాంత నాటక దర్శనమునఁ గలుగు భావము సామాన్యముగా నిర్భరమై గంభీరముగా నుండుటచేఁ బ్రేక్షకుల మనస్సుల జలింపఁ జేయఁగల్గును; మోదాంతనాటకమువలనఁ గలుగుభావము తేలిక యగుటచేఁ బ్రేక్షకుల హృదయములు ముదితమై వానిలో నంతగాఢమైన చలనము గలిగింపఁజాలదు.*

విషాదాంతనాటకములలో Aristotle చెప్పిన కరుణ సంత్రాసములఁ (Pity and fear) గలిగించుటకుఁ గాని మోదాంతనాటకములలో మోదకారణమైన హాసమును గలి

---

* In vague terms we may say that in tragedy the impression is dark in comdey light; that in tragedy we are deeply moved and our sympathies profoundly stirred in comedy, the impression because lighter is less penetrating and our sympathies are not so freely culled into play. (Prof. Nicoll)

గించుటకుఁగాని వానిలోఁగానవచ్చు సంఘర్షణమే (Conflict) మూలకారణము. దీనికి మోదాంతములోఁ గంటె ఖేదాంత ములలోఁ బ్రాధాన్యము హెచ్చు. బహుభంగికమైన దీనరెండు విధములు మిక్కిలి ముఖ్యములు. అందు మొదటిదానికంటె రెండవది యెక్కువ యుదాత్తమైనది. నాయకునకు నాటకస్థ వివిధపాత్రలలో నొకనితో వైరుధ్యము కల్పించుట యొక పద్ధతి. నాయకుని చిత్తమునందే పరస్పర విరుద్ధములైన రెండు భావములకు సంఘర్షణ కల్పించుట రెండవపద్ధతి. అనఁగా మొదటిది బాహ్యసంఘర్షణము. రెండవదాంతరము. గ్రీకు నాటకకర్తలు పెక్కురీ మొదటిపద్ధతినే తమ నాటకములలోఁ బ్రదర్శించిరి. Shakespeare ఈ పద్ధతినిగూడ నచ్చటచ్చట వాడినను నాంతరవైరుధ్యమునే హెచ్చుగాఁ బ్రకటించెను. ఆతని విషాదాంతనాటకములను గంభీరములుగను నప్రతి మానములుగలు జేసిన యుత్తమగుణ మిదియే. అతఁడు పోను పోను బాహ్యసంఘర్షణను తగ్గించి యాంతరమైన దానినే ప్రదర్శించుటకుఁ గావించిన ప్రయత్న మాతని నాటకము లలోఁ గానిపించుచున్నది. Othello లో నాయకునికిని Iago కును మధ్యబాహ్యసంఘర్షణమున్నను, నా నాటకము నకుఁ బ్రపంచనాటకములలో నత్యున్నత స్థానము నొసంగినది Othello మనమున నుద్భవించిన భిన్నభావముల యాంతర సంఘర్షణమే. అట్లే Hamlet లోఁ బితాపుత్రులకు నడుమ నున్న బాహ్య సంఘర్షణముకంటె Hamletమనస్సంజనితమైన యాంతరసంఘర్షణమునకే యెక్కుడు ప్రాముఖ్యము. Lear లో

బాహ్యసంఘర్షణమే (Outward conflict) హెచ్చు. కాని Macbeth లో నిది యున్నదో లేదో యనిపించును. అందు మనల నాకర్షించునది నాయకహృదయగతములైన యాతీవ్ర భావముల యాంతరసంఘర్షణమే.

కొందఱు నాటకముయొక్క విషాదాంతత్వమునకును నిర్వాహణాపతితములైన నాయకాదుల మరణములకును ముడి పెట్టుదురు. కాని నాటకాంతమున వారిమృతిజరుగుటచేత మాత్రమే నాటక మూనామమున కర్హముకాదు. పైచెప్పిన సంఘర్షణలు తీవ్రముగానుండి ప్రేక్షకుల మనస్సులఁ జలింపఁ జేయుచో నంతమున మరణములు సంభవింపకపోయినను నది విషాదాంతమేయగును. పాశ్చాత్యులలో నాధునికులు తమ విషాదాంతనాటకములలో నీపద్ధతినే యవలంబింతురు. వ్యాధి పీడితుఁడై కాని, జరాపలితుఁడై కాని నాయకుఁడు సహజముగా మరణించినచో నది కరుణసంత్రాసములను గలిగించుటకుశక్తి లేనిదగుటచే మరణాంతమే యయ్యును విషాదాంతముకాదు. Shakespeare తన నాటకములలో బహిరంతరసంఘర్షణలు ప్రదర్శించుటయేకాక యంతమునఁ బ్రధానపాత్రల మరణము నుగూడఁ బ్రదర్శించుటయే కానవచ్చుచున్నది.

నాటకమునఁ బాత్రపోషణాదులు యథార్థముగాఁ జేయఁబడినను, సంఘర్షణము నేర్పుతోఁ బ్రదర్శింపఁబడినను, నాటకకార్య మేకవ్యక్తిగతమైనచో నది విషాదాంతగౌరవ మును బొందఁజాలదు. ఈవిషాదాంతనాటకములలో విశ్వ

జనీనత (Universality) మిక్కిలి ముఖ్యము. ఏతద్గుణాభావ ముచేతనే Shakespeare నాటకములలో సమానమైన రచన గల Arden of Feversham ఉత్తమవిషాదాంతనాటకముగాఁ బరిగణింపుట కందినదికాదు. నాటకమున నీవిశ్వజనీనభావము కలుగుటకుఁ బెక్కుపద్ధతులుకలవు. అందు రాజకుటుంబము లోనివారినే నాయకులుగాఁజేసి వారిజీవితమునే వర్ణింపఁ జూచుటయొకటి. "A tragic hero should be Some one of high fame and flourishing prosperity" అని Aristotle చెప్పిన సూత్రమును బురస్కరించుకొని తరువాత వారు విషాదాంతనాయకుఁడు రాజకుటుంబములోనివాఁడై యుండవలెనని రెండడుగులు ముందునకు వేసిరి. సామాన్యమానవునకుఁగల్గు సుఖదుఃఖములకంటె నొక దేశమును బాలించు బాధ్యతగలరాజునకుఁగల్గు సుఖదుఃఖములు విశ్వజనీనభావమున కాస్పదము లగుటలో సందియములేదు. కనుకనే Shakespeare తన విషాదనాటకములకు రాజులను, దత్సములనుమాత్రమే నాయకులుగా నొనరించెను. అతి మానుషములైన విషయముల నాటకమునఁ బ్రవేశపెట్టుట యీవిశ్వజనీనత కలుగుటకు మఱి యొకపద్ధతి. గ్రీకునాటకకర్తలు తమనాటకములలో దయ్యములకు (Ghosts) ప్రవేశము కలిగించిరి. కాని వీనికిని నాటకస్థ పాత్రములకును వారినాటకములలో నంత సన్నిహితము సంబంధములేదు. Shakespeare వారి ననుకరించి తానుగూడ విషాదాంతనాటకములు కొన్నిటిలో వీనిని వాడెను. కాని యతఁడు గ్రీకునాటకములలో వలెఁగాక భౌతికములుగానొనర్చి

వానికిని నాయకునికిని దగ్గఱసంబంధము కలదని సూచించెను. Hamlet లోని రాజభూతమును Macbeth లోని గాలి దయ్యము (Witches) లును నిట్టివారే. నాయకమనోభావములకును వీని దర్శనమునకును గార్యకారణసంబంధమున్నట్లు కానవచ్చును. వీనినిగాంచునప్పుడు ప్రేక్షకుల హృదయములలో ననంతములును, నవ్యక్తములునగు ప్రపంచశక్తులతోడి సన్నికృష్టమైన స్పర్శ పొడచూపుచుండును.

విధిప్రభావమును (Sense of fate) ప్రదర్శించుటకూడ విశ్వజనీనభావోత్పత్తికి వేఱొకవిధము. విధియుఁ బాత్రాంతరమువలె నిక్కడి ప్రాధాన్యమును వహించుచు, నాయకుని వంచించుచు, నాతని తప్పుచేఁతలకుఁ జెయినవ్వు నవ్వుచుండును. Shakespeare ఈ విధి ప్రభావము ను గాఢముగాఁ బ్రదర్శించినది యొకే Romeo and Juliet లో. అందుచేతనే యాతని యితర విషాదాంతనాటకములకును దీనికిని సుంత భేదము కలదు. అతని నాటకములలో యదృచ్ఛాసంభవమును (Chance) గూడఁ బ్రదర్శించుటకలదు. డంకను Macbeth గృహమునఁ గతిథిగా నగుడెంచుటయు, Othello విచారాంధీభూతుఁడై యుండు సమయమునఁ Bianca చేరుమాలును దెచ్చుటయు యదృచ్ఛాఘటితములే. కాని యొక్క Romeo and Juliet లోఁ దప్ప నితరమైనాటకమునను కేవల యదృచ్ఛాసంభవమే నాటకముయొక్క విషాదాంతమునకు Catastrophe మూలకారణమగుట కానరాదు. Hamlet

ఇంగ్లండుపోవుచు నొంగమోసముఁ జేశాగ్రుఁడు జేయుట యుచిం
తితసంభవమే యయ్యును నదియే నాటకముయొక్క ఖేదాంత
మునకుఁ గారణముగాఁ బరిణమింపలేదు. ఇది స్పష్టము.
Chance నే నాటకకార్యసాధకముగాఁ జూపుట నాటక
నిర్మాణకళలో నొక గొప్పలోపము.

విశ్వజనీనభావోత్పత్తికిఁ దోడ్పడు సాధనములలో నుప
కథ (sub-plot) మఱియొకటి. రంగస్థలపరికరములు చాలినన్ని
యుండకపోవుటచే గ్రీకునాటకకర్తలీ సాధనము నుపయో
గించుకొనలేకపోయిరి. Shakespeare తన విషాదాంత
నాటకములన్నిటిలో వ్యక్తిభావసూత్రముల ననుసరించి నాయకుఁ
డనుభవించు విషాద మన్యజనసామాన్యమని సూచించుటకై
యీ యుపకథారచనము జేయుచుండును. ఇది యాధి
కారికవస్తువుయొక్క ప్రతిబింబముగాఁ గాని దాని వ్యాఖ్యా
నముగాఁ గాని రచింపఁబడును. లీయరు నాటకములో
Glouster కథ, రాజునకు సంభవించిన దురవస్థ యతఁ
డొక్కఁడే యనుభవించునది కాదనియు, నట్టి దన్యులకుఁ గూడ
సాధారణమేయనియు సూచించుచు దానిని విశాలముగా
నొనరించుచున్నది. రాజహత్యకై మాక్బెత్తును ప్రేరేచిన
ప్రలోభనములకే Banque కూడ గుఱియగుట యిట్టిదే.
ఈ పై రెండునాటకములలోను నుపకథ సామ్యరీతిని రచింపఁ
బడినది. ఇతర విషాదాంతనాటకములలో నిది ప్రతియోగము
(in contrast)గాఁ జూపఁబడినది. (Hamletనాటకమున Lae

నాయకులకును, Polonious రాజ భూతములకును నిట్టి పరస్పర వైరుధ్యము కలదు.) విశ్వజనీన భావమును గలిగించుటకై యిట్టివే యితరమార్గములు మఱికొన్ని కలవు. ఇందేసాధనము నవలంబించినను నాభావమును గలిగించుట మాత్రము విషాదాంతనాటకములలోఁ బ్రధానము. అది లేనిచో నాటకము సర్వాంగసంపూర్ణమేయయ్యును Arden of Feversham వలె విషాదనాటకౌన్నత్యమును బడయజాలదు.

సాధారణముగా విషాదాంతనాటకములలో నాయకుని యౌన్నత్య పతనముకాని, మనస్సంక్షోభముకాని, దుఃఖానుభవముగాని ప్రదర్శింపఁబడును. మరణముకూడ నొక్కొక్కయెడ ప్రదర్శింపఁబడుట యున్నను, నితరాంగములన్నియు సంపూర్ణములై యున్నప్పు డది లేకున్నను నాటకముయొక్క యౌత్కృష్ట్యమునకెట్టి భంగపాటును గలుగదు. ఎట్లైనను విషాదాంతనాటకము గంభీరమై (Serious)కరుణరేఖానిబిడమై యత్యుదాత్తముగ నుండును. ఇట్టి నిరాశా నిరుత్సాహముల కాస్పదమైన విషాదాంతనాటకము ప్రేక్షకుల కానందము (relief) కలిగించుట యెట్లనువిషయమునఁ బాశ్చాత్యవిమర్శకులు పలువురు పలువిధములఁ దలంచిరి. దుఃఖాది దుస్సహ భావములానందము లెట్లగునని యాశంకచేసికొని సాహిత్యదర్పణకారుఁ డదే రస రహస్యమనియుఁ నదే యనుభవైక వేద్యమనియు సమాధానము చెప్పికొనెను. కాఁగా మన యాలంకారికుల మతమున వానియానందత్వసిద్ధి శంకనీయమే కాదు. Aristotle విషాదాంతనాటకము కరుణ సంత్రాసము

లను గలిగించుటచే సామాజికుల భావములఁ బవిత్రీకరించి సంస్కారపూతములైన వానినుండి తాదృశములైన యన్య భావములఁ దొలఁగించునని చెప్పెను. మఱియు విషాదాంత నాయకులు వీరులై (Heroic) యుదార చిత్తులై (noble) యుండుట గ్రీకు నాటకకర్తల నాఁటినుండియుఁ గానవచ్చు చున్నది. ఏదోయొక కారణముచేత నాయకుఁడు వధాది క్రూరకృత్యముల నొనరింపవలసి వచ్చినను, గవియే తత్కా ర్యారంభమునకుఁ బూర్వమున నాతని మనోజనితములగు భావములలో నైతికములైన యౌదార్యచిహ్నముల నచ్చు కొట్టుటచేఁ బ్రేక్షకుల కనిర్వాచ్యమైన యానందపారవశ్య మును గలిగించుట కవకాశము కలుగుచున్నది. Macbeth Duncan హత్యకుఁ బూర్వము తాఁ జేయఁబోవుచున్న దోష మును సహస్రముఖములఁ బరికించెను. కంపమానగాత్రుఁడై సత్వర[illegible] ఖడ్గమును గాంచుచు మహాభయము నకు గుఱియయ్యెను. అతనిని జంపి తానే రాజైనను దన యుదారమైన [illegible]చేఁ బ్రతిక్షణ పీడితుఁడగుచు జీవిత శేషమును నైరాశ్యకలుషితముగనే గడపెను. అతని యందలి యీ యౌదార్య మాతఁ డొనరించిన యీ హత్యాదోషమును మఱువఁజేసి ప్రేక్షకులలో నానందసిద్ధి కలుగఁజేయును. విషాదాంత నాటకములలోఁ బ్రదర్శింపఁబడిన నాయకుని దుఃఖానుభవములలోఁ గొన్ని ప్రేక్షకులకుఁగూడ సామా న్యములే యగుటచే వారు నాయకునిపై సానుభూతి చూపు టలో స్వయంసానుభూతిని (Self pity) గూడఁబొందియానంద

పరవశులగుదురు. విషాదాంతనాటకములఁ బ్రదర్శింపఁబడిన మహారాజులయొక్కయుఁ, దత్సదృశులయొక్కయు, దురవస్థలైహికజీవిత మంధకారబంధురమనియుఁ గర్మానుభవమెంతటి వారికిని దప్పదనియు నశాశ్వతమైన యీ ప్రపంచముపైని మమత్వముంచుట యవిద్వాంసుని లక్షణమనియుఁ, దాత్త్విక భావములఁ గలిగించి తమ కరుణ విశేషముచేఁ బ్రేక్షకుల మనస్సులలోని దుఃఖాంధకారమును లఘూకరించుటయుఁ గలదు. ఇవి యన్నియు నిట్లుండఁ బాత్రలద్వారాకవి వ్యక్తముచేయు కవితా చమత్కృతి సాధారణ శ్రవ్యకావ్యములలోకన్న నభినయ సహాయమువలన విస్పష్టమై శ్రోతల కవ్యయానందమును గలుగఁజేయును. పాత్రపోషణాదులవలెనే నాటకమునఁ గవితాగౌరవముకూడ నొక యపరిహార్యమైన యౌన్నత్యహేతువు. ఇతరాంగము లెంత సమగ్రముగాఁ గూర్పబడినను నీరసమైన కవిత్వము నాటకమును గొప్పలోపముగానే కానిపించును.

విషాదనాయకుఁడు (Tragic Hero) విషాదాంత నాటకములలో నాయకునికి మిక్కిలి ప్రముఖమైన స్థానముకలదు. నాటకమే యతఁడు. తఱచుగా నీ నాటకములలో మోదాంతములలో వలెఁగాక యొకటి రెండుపాత్రలు మాత్రము తమ యసాధారణమైన యౌన్నత్యముచే నితరపాత్రల నతిశయించుచు నాటకసౌధమునకు మూలస్తంభములవలెఁ గానవచ్చుచుండును. మోదాంతనాటకములలోఁగూడ నాయకుని

కితరపాత్రలకంటె హెచ్చు ప్రాముఖ్యమున్నను, నందలి సర్వ పాత్రములును నాటకకార్యము నిర్వహణమున సమాన స్థానమునే యాక్రమించి యుండును. విషాదాంతనాటకమునకు సర్వమైన గాంభీర్యమును, నుదాత్తతను జేకూర్చువాఁడు నాయకుఁడొక్కఁడే. ఈకారణమువలననే సాధారణముగా నీ నాటకములు నాయకుని పేరు చేతనే వ్యవహరింపఁబడు చుండును.

Aristotle విషాదాంతనాయకుఁ డుదారగుణసంపూర్ణుఁ డేయయ్యును మానవసామాన్య దౌర్బల్యముచే నజ్ఞాతముగాఁ గాని, యింద్రియార్థవివశుఁడైగాని యేదేని దోషమునాచ రించు వాఁడుగానుండవలెనని నుడివెను. మానవసహజమైన యేస్వల్పలోపమో యొకానొక ప్రమాదమో (Error of judgement) యొక కారణముగా ఆరిస్టాటిలు చెప్పెను. అంతేకాని యాతఁడు దోషాచరణమునకుఁ దావొసఁగని [illegible] ముగా నుండవలెనని యాతనియుద్దేశము [illegible] గ్రీకు నాట కర్తలును నాటకములలో జ్ఞాతముగాఁ [illegible] దోషము నాచరించిన నాయకులనే ప్రదర్శించిరి. ఇట్టి నాయ కులు Shakespeare నాటకములలో నెచ్చటను గానరారు. కాని యతని తరువాతి నాటకకర్తలు పెక్కుర గ్రీకునాటక

"The tragic hero is a person neither eminently virtuous or just, nor yet involved in crime by deliberate vice or villany but by some reason of human frailty." Aristotle

కర్తల ననుసరించి యట్టి వారిని బ్రదర్శించిరి. Shakespeare తన నాటకములు కొన్నిటిలో మనఃపూర్వకముగ దోషము నాచరించిన నాయకులను జిత్రించెను. Macbeth రాజును చంపుటయు, Othello తన భార్యను జంపుటయు మనఃపూర్వకములే కాని యజ్ఞాతములు కావు. Othello తన ప్రియురాలిని జంపవలెననియే చంపినను నతని దోషాచరణములో నజ్ఞాతత్వముకూడఁ గొంతవఱకు గోచరించుచున్నది. ఏలయన Desdemona యథార్థముగఁ బతివ్రతయేయైనను Iago తన బుద్ధి కౌశల్యముచే నామె దుష్ప్రవర్తనయును, నవిశ్వాసమును స్పష్టముగా నిరూపించి Othello చే నాఘోరకార్యమును జేయించెను. ఇట్టిసమయములలో Macbeth లో వలె దోషాచరణము తరువాత నాయకుని శీలమునఁ బరివర్తనము కలిగించినచో నాటకముయొక్క యుదాత్తత్వమున కేలోపమును సంభవింపదు. అవిమృశ్యకారిత్వముచే నాపదను దనయంత తాఁ దెచ్చుకొనుటకూడ Shakespeare నాయకులలోఁ గాంచ నగును. లీయరు జ్ఞాతముగగాని యజ్ఞాతముగఁగాని తానే దోషమును జేయక పోయినను, Cordelia ను విసర్జించుట యను ననాలోచిత కృత్యముచేఁ దరువాత పెక్కుకష్టముల ననుభవించెను. Coriolanus మేర మీఱిన యౌద్ధత్యముచేఁ దన వినాశనమునకుఁ దానే కారణమయ్యెను. Antony యిట్లే పిచ్చివలపుచే "క్లియోపాత్రా" యధరపానము గావించి నిధనమును బ్రాపించెను.

నూతనయుగ(Renaissance) ప్రారంభమునఁగొండఱు విమర్శకులు అరిస్టాటలు పద్ధతికి విరుద్ధముగ నేదోషములు లేని సద్గుణైక పుంజములు కూడ విషాదాంతనాయకులుగా నుండవచ్చునని నుడివిరి. Dr. Smart "Tragedies" అను తన వ్యాసములో నీ పద్ధతికిఁ బ్రబలములైన నిదర్శనములు చూపెను. వీరి యభిప్రాయము ప్రకారము నిస్సంగులగు యోగిపుంగవులు సైతము విషాదాంత నాయకులుగానుండఁ దగుదురు. కాని నిర్దోషనాయకములగు విషాదాంతనాటకములు చాల తక్కువగ నున్నవి. Romeo and Juliet లో రోమియో యెట్టిదోషమును నాదరించి యుండలేదు. ప్రేయసీ ప్రియులిరువురును మనఃపూర్వకముగనే వివాహకార్యము నుపక్రమించిరి కాని విధి వారి పరిణయప్రయత్నములను భగ్నము కావించెను. కొందఱు తల్లిదండ్రుల యనుమతిలేక వివాహముచేసికొనఁ బ్రయత్నించుటయే యాతరుణదంపతు లాచరించిన దోషమనియు, వారాదోషమునకుఁ దగిన ప్రతిఫలము ననుభవించిరనియుఁ జెప్పఁజూతురు. కాని యీదోషారోపణమెట్లైనను రోమియోలో నేదోయొక దోషమును గనిపెట్టవలయునను ప్రయత్నముయొక్క ఫలితముగానే గోచరించుచున్నది కాని సహజముగాలేదు. ఏలయన నాప్రియులా పరిస్థితులలో నట్లుగాక యన్యథా ప్రవర్తించుట కవకాశమే లేదు. మొత్తముమీఁద నీనాటకకార్యము చాలవఱకు దైవముపై నాధారపడియున్నది. కావుననే దీనికి నన్యనాటకములకున్నంత ప్రసిద్ధియుగౌరవమునులేదు. నిర్దోషులగు నాయకులు

కల నాటకములన్నియు నిట్టి యుదాత్తభావమునఁ గొలువడి యుండును. అందుచే విషాదనాయకునియందు జ్ఞాతకృతమైనదో, యింద్రియవశత్వమైనదో, యేదోయొక దోష ముండవలయునను ఆరిస్టోటలు నియమము సమంజసముగానే యున్నది.

ఒక్కొక్కప్పుడు విషాదనాయకుఁడు సర్వవిధముల గుణోత్తరుఁడే యయ్యును, సరిపడ దుర్గుణమం దేదోయొక్క దానికి వశుఁడై యుండును. అప్పుడు ధర్మ్యమైన యాతని యంతరాత్మను దీకిని జరిగిన యాంతర్వైరమున నంతశ్శత్రువే బలవత్తరమై నాయకునిచే నొక దోషమును జేయించును. ఈదోషము తరువాత నట్టిదోషములు పెక్కింటికి దారిచూపును, చిన్నకాలువడు [illegible] నాచరించిన దోషము నెఱింగి పశ్చాత్తప్తుఁడై యాత్మహత్య గావించుకొనును. షేక్స్పియరు విషాదనాయకులు పలువురిట్టివారే. ఒక్కొక్కప్పుడు నాయకుఁడు తన లోపమువలనఁ గాక బలవంతములైన బహిశ్శక్తులచే దోషాచరణమునకు గొడికట్టును. ఈవిధముగా దోషము నాతఁడు నటింపక [illegible] [illegible] [illegible]యుఁడై యుండును. ఇట్టి నాయకుల నొక్కనికి విషాదాంత నాటకములలోఁ గానవచ్చుచుందురు.

విషాదాంతనాటకములలో నాయకుఁడు తనసద్గుణజాలముచేఁ బ్రేక్షకుల సానుభూతి నాకర్షించువాఁడుగా నుండవలెను. అతని మనస్సులో ధర్మాధర్మభావములకు సంఘర్షణము సంభవించినప్పు డాతఁడు వెలువరించు నౌదార్య

సూచకములగు వాక్యములు, దోషాచరణానంతర మాతఁ
డనుభవించు పశ్చాత్తాపమును ప్రేక్షకులలో సహానుభూతి
కలుగుట కాధారపడును. నాయకుని మరణము సామాజికుల
హృదయములలో 'అయ్యో! పాపము' అను ననుకంపను
గలుగఁజేయనిచో విషాదాంతనాటకముయొక్క యుద్దేశ
తయే భగ్నమైనదన్నమాట. నాయకుఁడు మరణించుటయే
మేలనుభావము ప్రేక్షకులలోఁ గలిగినయెడల నట్టివాఁడు
రావణదుర్యోధనాదులవలె [illegible] ప్రతినాయకుఁడే
యగునుగాని విషాదనాటకములకుఁ దగినవాఁడు కాఁడు.

ఈ విషాదాంతనాటకములలో నాయకుని స్థానము
తెలుప రెండువిధములుగా నుండును. ఒకదానియందు
నాయకుఁడు చాకచక్యముగ కథానాయకుఁడై నాటకకార్యమునం
తను తన చేతిమీఁదుగానే నడుపును. ముఖ్యరంగము మీఁద
జరుగు సర్వకార్యములును నతని సంకల్పానుభావముల స్వయంకృత
ఫలితమని కానవచ్చును. ఇతర పాత్రలన్నియు నప్పుడు వస్తు
విస్తరణమునకుఁ దోడ్పడును. షేక్స్పియరు నాటకములలో
Macbeth ఇట్టివాఁడు. రెండవదానియందు నాయకుఁడు లీయరు
రాజువలె నాటకకార్యము నారంభించి యనాలోచితమైన
యొక స్వాపరాధముచే సంభవించు ననంత కష్టములపాలయి
పరవశుఁడై ప్రవర్తింపవలసి వచ్చును. లీయరు నాటకములో
మొదటి యంకమైన తరువాత నాటకకార్యమంతయు నతని
హస్తములనుండిజారి యతని కూఁతుండ్రపై నాధారపడి
యుండును. ఇది యిట్లుండ నొకొక్కతఱి నాటకమున

నాయకుఁడొక్కఁడుగాక యిరువు రుండుట సంభవించును. ఈ యిరువురి పరస్పర సంఘట్టనముచేతనే యప్పుడు విషాద భావములంకురించును. Othello నాటకమునఁ జివరి యంకము వఱకు నాతఁడు చేయునదెద్దియులేదు. Iago ఒక్కఁడే నాటకమున కంతకును జీవగఱ్ఱయై తుదిదాక కథను సాగించు చుండును. ఇందుఁ బంచనాట్యగ్రస్తుఁడైన యియాగోయును, నసూయాపరవశుఁడై యంత్యదశ ప్రాపింపనున్న Othello యును సమాన ప్రాముఖ్యము కలవారుగానే కానవచ్చు చున్నారు. ఇప్పుడిప్పుడు నిర్నాయకములైన (Heroless) విషాదాంతనాటకములుకూడ బయలుదేరుచున్నవి.

విషాదాంత నాటకములలో మిక్కిలిగా దృష్టిని నాకర్షించు విషయ మందలి లాలిత్య రాహిత్యము. ఇదియే ఖేదమోదాంత నాటకములకుఁగల ప్రధాన భేదము లలో నొకటి. మోదాంతనాటకములు స్త్రీపుంపాత్రపరిమిళన ముకలిగి పౌరుషముతోపాటు పూఁబోడి తనమునుగూడఁ బ్రదర్శించు చుండును. ఖేదాంత నాటకములలో స్త్రీ పాత్ర లుండుటయే యరుదు. ఉన్నను వారు స్త్రీసహజ లాలిత్య మునఁ గొఱవడి సర్వవిధముల పురుషసదృశులై యుందురు. మాక్‌బెత్తు భార్యయు, కార్డీలియాయు నిట్టివారే. Disdemona లో స్త్రీ లాలిత్యము మూర్తీభవించియున్నది, కాని యామె నాటకము వస్తువిస్తృతి కేవిధముగను సహాయపడదు.

ఇతరవిషయములలోవలెనే ఖేదమోదాంతనాటకము లకు శైలిలోఁగూడ సుంత భేదముకలదు. మోదాంతనాటక

ములలో గద్యమునుకాని యంతకంటెంగొంచెమున్నతమయ్యు దానికి సన్నిహితమైన పద్యమునుగాని వాడినచోఁ జాలును. కాని ఖేదాంతనాటకములలో వాని భావరంజకత్వమున కను గుణముగా లయాన్వితమైన ఛందోగమన ముండుట మిక్కిలి యావశ్యకము. ఇట్లని నెూదాంతములలో నుత్తమ కవిత్వమును కాని ఖేదాంతములలో గద్యాత్మకమైన సంభాషణనుగూడఁ బ్రవేశపెట్టరాదను నియమములేదు. పాత్రల యన్యోన్యతార తమ్యమును [illegible] మితిమీఱిన విషాదోత్క ర్షను దగ్గించుటకుఁగా [illegible] గద్యపద్యాత్మకములైన సంభాష ణముల రెంటిని నాటకమునఁ బ్రవేశపెట్టవచ్చును. దీనినే Horace "Sometimes Comedy may exalt her voice and chremes when in a passion may rail in timid strain; and so a tragic writer may often express the tragic grief in prosaic style" అని చెప్పెను. Shakespeare ఇట్లే. విషాదాంతనాటకములలో నచ్చటచ్చట గద్యసంవాదమును గూడ వ్రాసియుండెను. Hamlet లో సతనియున్మాదమును సుపరిచితులతోడి సంభాషణయును ప్రేతభూమియందలి (Church-yard) యనాగరకులసంభాషణమును గద్యములోనే వ్రాయఁబడినవి. కాని మొత్తముమీఁద (Shakespear) తనవిషా దాంతనాటకములలోఁ జాలభాగమును (Blank verse) అను ఛందస్సహితభాషలోనే వ్రాసెను. Romeo and juliet మొద లగు నాటకములలో నతఁడు లయాధిక్యముతోఁ గూడిన ఛందోవృత్తముల వాడ [illegible]యుఁగలదు. అధునాతనులు నాటక ములు ప్రకృతికి సన్నిహితములుగా నుండవలెననునుద్దేశముతో

వానిని గద్యములోనే వ్రాయుచున్నారు. ఇట్లు చేయుటలో వారు. తమపూర్వులు పద్యములు వాడి చూపఁగలిగిన రంగపాత్ర సమీకరణమును (balancing of Characters and scenes) ప్రదర్శించుటకుఁ దగినయుక్తమైన సాధనమును గోల్పోవలసిన వారైరి. అదియునుగాక విషాదాంతనాటకములలో లయాన్వితభాషవలన నొకగొప్పలాభము చేకూరుచున్నది. ఏలయన నిది విషాదతత్త్వము (tragic spirit) నొక్క నైరాశ్యమును మహాభయమును కొంతవఱకైన తగ్గించుటకు సమర్థతకలది.

విషాదాంతనాటకభేదములు — విషాదాంతనాటకములలోఁ బెక్కువిధములుకలవు. గ్రీకునాటకములలో 'chorus' అను గాయకబృందముయొక్క ప్రవేశము సార్వత్రికము. ఈనాటకములలో నైక్యత్రయము యథాక్షరముగాఁ బాటింపఁబడెను. కాని రానురాను chorus ప్రాముఖ్యము సంపూర్ణముగాఁ దగ్గుటయు, నైక్యత్రయమును యథేష్టముగా నతిగమించుటయుఁ గానవచ్చుచున్నది. ఎలిజబెతుయుగమునకుఁ బూర్వము విషాదనాటకతత్త్వమొక గొప్పవానికి మహాసౌఖ్యమునుండి పతనమునొంది దుఃఖమునందుటలోనే యిమిడియుండెను. అప్పుడప్పుడే యీనాటకములకుఁ గద్యాత్మకమైన యాకారమొసంగఁబడుచుండెను. వానిలో నీతిబోధ కొంతప్రాముఖ్యమును వహించుటయుఁ దఱుచు. తరువాతివాఁడగు 'మార్లో' మహాకవినాటకములకుఁ జారిత్రికమైన విలువవిరివిగాఁ గలదు. కాని వీనిలో రచనాక్రమమునందును పాత్రపోషణాదులయందును పెక్కులోపములుండుటచే నివి మహోన్నతములైనవి యని

చెప్పుటకు వీలులేదు. అయినను Shakespeare విషాదాంత నాటకములలోని మహత్త్వము కొంత ప్రాయముగా వీనియందునుగలదు. Shakespeare రచనలలోని నీ విషాదాంతనాటకములకొక స్థిరమైన యాకార మేర్పడెను.

ఈతని తరువాతి వారితని పెక్కువిషయములలో ననుకరించిరి. ఇతని నాటకములు భిన్నభిన్న రచనా క్రమములు కలిగి యున్నను వాని యన్నిటికిని సాధారణములైన లక్షణములు కొన్ని కలవు. వానిలో విషాదతత్త్వము నధాధికమైన [illegible]చరణమువలనను, బుద్ధిభావమధ్య[illegible]మైన యాంతర సంఘర్షణము వలనను ద్యోతకమగు చుండును. ఈ రెండు [illegible] [illegible] ప్రతియోగులై యుండుటయుం గలదు. వీనిలో నతిలోకములైన శక్తుల ప్రభావము విరివిగా నుండుటయే [illegible] యుని నాయకుని జీవితముతో సన్నిహిత సం[illegible] కలిగియుండుట యొకవిశేషము. అదియుంగాక యి[illegible] నాయకులందఱు [illegible] పరిస్థితినే నావరింపఁబడి విధి [illegible] [illegible] సంతయమవస్థలో నుందురు. ఇతని తరువాత వీర్యాత్మకములైనట్టియు, [illegible]యాత్మకమైనట్టియు విషాద నాటకములు వెలువడినవి. భయాత్మకములైన వానిలో (Horror tragedies)సన్ని వేశములకుఁ బ్రాధాన్యము హెచ్చు. ఆధునికులు సాధారణ గృహజీవితముతోఁ గూడిన విషాదాంత నాటకములను (Domestic Tragedies) వ్రాయుచున్నారు. కాని వీనిలో విషాదనాటకముల కావశ్యకములైన ధీరత్వమును గాంభీర్యమును గొఱవడి యుండును.



నిగమశర్మ అక్క

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

ఈచల్లనితల్లిపేరేమో తెనాలి రామకృష్ణకవి మనకుఁ దెలుపలేదు. అతనికే తెలియదేమో వాల్మీకి అగస్త్యునికి పేరులేనియన్న నొకనిని సృజించెను. అతనికి పేరొక్కటే కాదు, మఱేదియు లేదు. ఈయమసృష్టి యట్టిదికాదు. రామకృష్ణుఁ డమృతములో లేఖిని నద్ది దిద్ది తీర్చి యాడించిన పుత్తడిబొమ్మ యిది. కావున పేరులేకున్న నేమి? నిగమశర్మ వంటి పెద్దపేరే 'నేతిబీరకాయ' కాలేదా? తెనాలివాని నిర్మాణములో పేరుపెంపుగల యేయితరవ్యక్తికిని ఈయనామధేయకుఁగల జీవకళలో, నయనాణ్యములలో పదింట నొక పాలును లేదు.

ఎవఁడో యొక చిత్రకారుని వేళాకోళము చేయుటకై తాను చిత్రింపఁగలఁడని చెప్పి, గోడసంద తోఁకలు వ్రాసి గుఱ్ఱము లాప్రక్కనున్నవని చెప్పి రాయలవారిని నవ్వించిన వాఁడఁట రామకృష్ణుఁడు! వాని కవిత్వమందేమో యీ

* తెనాలి రామకృష్ణుని పాండురంగ మహాత్మ్యము. 3 ఆ,

ధర్మము చాలఁ గానవచ్చును. అంగసృష్టి అంగిసృష్టికన్న ఎక్కువ. కాని యాయంగములే, ప్రాతఃకాలమునఁ బ్రాకారము మీఁద నిక్కి చూచు లేఁదీఁగల కొనలవలె, ప్రాణశక్తితో తకతకలాడుచుండును. సంపూర్ణ వస్తునిర్మాణమునకు అతని యందులేనిది నేర్పుకాదు' ఓర్పు. వేళాకోళపుఁగందువలను పరిహాసపు పట్టులను వెదకుట యతని స్వభావము గావున ఒకవస్తువు నాద్యంతపుష్టిగాఁ బరీక్షించులోపల చూపు వేళాక చోటికి పాఱును. మొదటిదానియెడ శ్రద్ధ తగ్గును. పరిహాస కుశలత తెలివి చుఱుకుఁదనమునకు గుర్తు. అది గలచోట సామాన్యముగ సోమరితనమును, అశ్రద్ధయునుండును. కథల లోని కొంటెభాగవతపు రామకృష్ణుఁడే కావ్యములందును కొంచెము నాగరక వేషపు నాజూకులతో ప్రతిఫలించు చున్నాఁడనుట రసికులందఱును గమనించిన విషయమే. ఇతని రచనలోని మాటలపోటు, నిర్లక్ష్యపునడక, భావముల తీండ్ర-అన్నియు దాని పరిణామములే. కాని కొంత శ్రద్ధ వహించి పనిచేసెనా ప్రతిమయాంగములు అంగాంగములును కళకళలాడునట్లు నిలుపక పట్టి ప్రదర్శించు అపూర్వసూత్ర ధారవిద్య ఇతనికిఁ గలదనుట కీ పేరులేని పేరంటాలే శాశ్వత సాక్షి.

ఈమెతండ్రి సభాపతి. పేరుకుఁ దగినట్లు "వేదముల్ వోసిన గాదె, శాస్త్రములు పుట్టినయిల్లు, కళాకలాపముల్ డాసిన రచ్చ." పీఠికాపురసంస్థానమున పేరెన్నికగన్న వైదికాచార్యుఁడు. అగర్భశ్రీమంతుడు. రాజాధిరాజుల

క్రొముక్కులు దిన్నవాఁడు. ఆహితాగ్ని. ఇంటిలో ముప్పొద్దు భగవదారాధన, అతిథుల సమారాధన, శిష్యుల వేదముల సంత, శాస్త్రముల చదువు- వీనికిఁ దోడు వడ్డివ్యాపారము, కుడివారము మేలువారము రెండునుగల సేద్యము, దానికి వలయు పశుశిశుదాసదాసీజనములు, 'రాజాలయమునకు రాకపోకలు:—వీనితో తీరిక గలిగినప్పుడు 'అంగడి'కిఁ బోయి గ్రామకార్యము దీర్పవలసిన ధర్మాధికారము. ఇట్టితఁడు వైదిక లౌకికములు రెంటిని సమానముగా కలిపి మెదిపి కరుపుపోసిన దొడ్డవిగ్రహము. చదువు, చనవు, పరువు- మూఁడును సంపాదించిన మూర్తి.

తల్లి 'అతులనిష్ఠ' గల ముసలిముత్తైదువ. అత్తగా రవసానకాలమున నిచ్చిన హరిసుదర్శనపుఁ బేరు అమూల్య పవిత్రాభరణముగా నెంచి పండుగవేళలఁ బెట్టుకొని తీసి దాఁచుచు, తరతరములనుండి కూడఁబెట్టగా వచ్చిన 'మూల విత్తము' రహస్యమును బైలుపడనీక భద్రముగాఁ గాపాడుచు వయసు ముదిరినను గొడ్డువోక బిడ్డలను కడుపునిండఁ గనుచు ధర్మార్థములు రెంటిని సమానముగా సంసారమందు నిర్వహింపఁగల్గిన పెద్ద యిల్లాలు.

ఇట్టి తలిదండ్రుల కడుపునఁ బుట్టిపెరిగిన పెద్దకూఁతురు మన కథానాయిక. కులాభిమానము, ధర్మార్థములందలి జాగ్రత్త, తెలివితేట, పలుకులనయగారము, శీలనైర్మల్యము పనిపాటలందలి దిట్టతనము, తీవ్రమైన ప్రయోజనదృష్టి- ఇవన్నియు నామెకు చిన్ననాఁటినుండి చెప్పక చూపక వచ్చిన

చిట్టలు. వారింత చదువుల సమాచారము తెలియరాదు. ప్రాయశః ఆమె వారిని నేర్వలేదు. నష్టమును అంతగాలేదు. అత్తవారిల్లు పుట్టినింటికి కైదామడలదూరము. ఈ సంసారముతో వియ్యమందిన యీసంసారపు పెద్దతన మెట్టిదో మనము కొంత యూహింపఁగలము. తమకంటె గొప్పవారింటికే యాఁడబిడ్డ నిచ్చుట కందఱును బ్రయత్నింతురు. ఇఁక భర్త?— అతఁడు రామకృష్ణకవి సిద్ధకుంచెనద్ది గోడపై దీడి చిత్రించిన తోఁకలలో నొకటి. భార్య చేతితోఁ దాఁకినచోఁ గదలును. అంతే. ఇరువురికిని 'ఇంతలు అంతలు నగు సంతానము' సమృద్ధి.

తనయింటఁ దాను మర్యాదగా సంసారము చేసికొనుచున్న యామెకు పుట్టినింటినుండి వార్త యొకటి వచ్చి చాల మనసు నొప్పించినది. తమ్ముఁడు నిగమశర్మ వచ్చి పోకిరీమై పోయినాఁడు. ఆస్తియెల్ల నించుమించుగా కరఁగఁ దిన్నాఁడు. ఆచార్యవ్యవహారము లడుగంటినవి. మానమర్యాదలు, చదువుసంతలు నశింపవచ్చినవి. అభక్ష్య భక్షణము, అపేయ పానము, అప్పులు, జూదము, మోసము, దొంగతనము మొదలగువానికి లోఁగి కడపటిలోఁతునకు దిగినాఁడు. కంచంతకాఁపురము. తలిదండ్రులు ముదుకలు. దిక్కు విచారించువారు లేరు.

ఇంటి పెద్దకూఁతురు తాను. నిగముఁడు తానెత్తి ముద్దాడిపెంచి పెద్దఁజేసిన తమ్ముఁ గుఱ్ఱ. వానికి బుద్ధిఁజెప్పి

త్రోవకుఁ దేలేనా యనుకొన్నది. మగనిని, బిడ్డలను గట్టు
కొని యొకనాఁడు బయలుదేరి పుట్టినింటికి వచ్చినది.

ఇంటిలోఁ జూడఁగా అన్నియు నన్ని త్రోవలై చెడి
చెటాకులఁగలసినవి. 'సన్నాహము' అను జీవధర్మమే లేదు.
ఎవరును ఏపనికిని పూనుకొనువారు గానరారైరి. తలిదం
డ్రులు చెఱియొకమూల ప్రాణావశిష్టులై వగల మునిఁగి సుడి
వడియున్నారు. పెరుమాళ్ళ యింటిలో బూజు నిండినది.
పాత్రలు ప్రాఁచిపట్టినవి. పెద్దయిల్లు చూచి మధ్యాహ్నము
నకు వచ్చు నతిథులు మాటాడించువారు లేక వేఱుగృహ
ముల వెదకఁబోవుచున్నారు. చిన్నపిల్లలు వేళ కన్నము, నీరు
విచారించువారులేక మాసి నలఁగినారు. పాఁడియావులు
బందలుదొడ్లకో, బైటి తెరువులకో పాలయినవి. పనివారు
మొగముఁ జూపుట యరుదైనది. వారి జీతబత్తెము లరయు
వారు లేరు. పుస్తకభాండాగారములోని తాటాకుల గ్రంథ
ములుకొన్ని—దీపారాధనయందలి యనర్థచేఁగాబోలు— నిప్పు
పాలైనవి. కొన్ని దుమ్మునిని తాళ్ళుదెగి చెల్లాచెదరైనవి.
కొన్నిటిని ఎరవుతీసికొనిపోయినవారు నిగమశర్మ పుణ్యాన
మాకే దక్కెనని తామే యుంచుకొన్నారు. శిష్యుల పాఠప్ర
వచనములమాట చెప్పనే పనిలేదు. మడి, మట్ర, చేను,
చేట్టు- మొదలగునవియెల్ల చేయివేసినవారి సొత్తులైనవి.
ఇన్ని యనర్థములకు మూలకారణము తమ్ముఁ డింటిలో
లేఁడు. ఎక్కడ నున్నాఁడో ఎప్పుడు వచ్చునో రానేరాఁడో
తెల్పువారు లేరు.

ఇట్టి సన్నివేశమునఁ గాలుపెట్టి యా మగనాలు తానును ఏశ్చవారిజతలో కన్నీరు గార్చుచు నెదచెడి కూర్చుండలేదు. తాను ధైర్యముతో నిలఁబడి యిరువదిచే తులఁ బనిచేసి యిరువది కాళ్ళతోఁ దిరుగకున్న ఈ యింటికి ముక్తి లేదని యోచించెను. కాని వచ్చినవెంటనే సవరించు ప్రయత్నములు చేయలేదు. అత్రప్పదోష మామె యెఱుగును. కావున మౌనముతో 'కొన్ని దినములు గడపినది.' ఏల? సన్నివేశము వెనుకముందులు కలయఁజూచుటకు, కళ్లెపుఁ ద్రాళ్ళన్నియు బిగువుగాఁ జేతులఁ బట్టుకొనుటకు, తా నెంతైనను పొరుగూరిదిగదా! ఆఁడుబిడ్డగదా! ఇంత పెద్దసంసారము చెడినది చక్కఁబెట్ట వలయునన్నచో తటాలున తనమాట లెవరు విందురు? ఈ తీర్పునకు నేర్పును, ఓర్పును గావలయును, కావుననే మొగము సింద్రించుకొని వారికి వీరికి గసరితిట్టక, యుపదేశముల నుపన్యాసముల గొడవకుఁ బోక, మొట్టమొదలు మూలస్తంభములవంటి ముసలి తలిదండ్రులను దేర్పవలయునని తలఁచినది. 'తీండ్రగల వచన రచనా చమత్కారంబులు' ప్రయోగించి వారివంత కొంత దొలఁగించి మొగముల గెలివి గలిగించినది. వారికి వలయు నుపచారము లెల్లఁ దానే చేసినది. భగవదారాధనకు వలయు నేర్పాటులు చేసి జరిపించినది. తొంగిచూచి పోఁబోవు నతిథులను దయచేయుఁడని పిలిచి యాదరించి యుపచరించినది. తల్లిని రహస్యముగా నడిగి తమ్ముని చేతికిఁ దప్పిన మూలధనమున్నచోటు తెలిసికొని మఱింత భద్రపఱచినది. నయభయ

ములచేతను, కలియఁగలుగు మాటల చేతను పిల్లలను, పని
వాండ్రను లోఁగఁజేసికొన్నది. పసులకొట్టమును జక్కఁబెట్టి
పాఁడి వెలయించినది. భర్తను బిలిచి పుస్తకముల భాండాగా
రమునఁ గూర్చుండఁబెట్టి వాని దుమ్ము దులిపించి, కట్టించి,
ఎరవుపోయిన చోటులు దెలిసికొని పంపి బదనాముచేయించి
తెప్పించి నిలువరించినది. శిష్యులు మరల వచ్చిచదువుసంతలు
జరుపుకొనునట్లు ప్రోత్సాహించినది. పైరుపంటలు రైతుల
పాలు గానీక తనకొడుకుల నప్పుడప్పుడు పంపి యుస్తువారీ
చేయించి స్వాము లున్నా రనిపించి హద్దుకుఁ దెచ్చినది!
మెఱుఁగుఁదీఁగవలె నన్నిటను దానేయై పాటుపడి యిల్లు వెలిఁ
గించినది!

ఇట్లన్నిటను ఆమెజాణతనము సాఁగినది గాని తన
చిన్నమఱఁదలిని జూచినప్పుడేమి చేయవలయునో తోఁప
లేదు. వయసు చిన్నది; పొంగివచ్చు యౌవనము; అరు
దైన చక్కఁదనము. కాఁపురమునకు వచ్చిన నాఁటినుండియు
మగని మొగమైనఁ జక్కఁగాఁ జూచినదో లేదో! తనవారు
నావారనువారు లేరు. మీఁదుమిక్కిలి తానెంత మనసు
నొచ్చి 'నలంగియు నత్తమామల చిత్తంబు వచ్చునట్లు భక్తి
శక్తులు మెఱసి పాటులంబడు' ధర్మము కర్మముఁ గల
యిల్లాలు. ఆవేదనామూర్తియెడ తన ధైర్య మొందుకును బనికి
రాక వదినె, యూరక "వగచి వగచి తెగచి కనుపు చుమ్మలు
చుట్టి కన్నీ రుట్టిపడం బొటుపొర లగుచుండి" నది! అని
వార్య మగు దుఃఖమునకు హార్దమగు సహానుభూతియే ప్రతీ

కారము. ఇట్టి పదినెను సంపాదించుకొనఁగల పుణ్యవతులు మఱిదండ్రెందఱు గలరు?

ఇట్లున్నాళ్ళు గడచెనో! ఉన్నదున్నట్టుగా 'చుక్క తెగిపడినవమువుఁ' ఒక్కనాఁడు తమ్ముఁడు వచ్చి వాలినాఁడు. అప్పులవారివలె ఆఁకలికిని దలదాఁచుకొనుట సాధ్యము గాదుగదా! ఎన్ని పూటలనుండి పస్తుండెనో? మధ్యాహ్న భోజనపంక్తికి తండ్రి మొగము కనఁబడునని భయము. కావున మెల్లఁగ తల్లిని బీడించి 'చల్దివంటకము' దిని చప్పున తప్పించుకొని పోదమని వచ్చినాఁడు. కాలిడిన వెంటనే అక్కమొగము కనిపించినది. తప్పించుకొని పోఁగలఁడా? ఆప్రేమమయి చిఱునవ్వు సంకెలలను ద్రెంచుకొని ఆ మహనీయమూర్తియెడ తనకుఁగల గౌరవభారమును దిగఁద్రోసిపోవుటకు శక్తి యెక్కడిది? వచ్చి నమస్కరించినాఁడు. ఇతరులు పెద్దవారు తన్ను శిక్షింపఁగా 'గడునువడి నడికోర్చి గడిదేఱి వంకపరకచాటును మాని' రాజారోషుగాఁ దిరుగ మరగినవాఁడు ఆమెయెదుర వంచినతల యెత్తలేఁ డయ్యెను.

నమస్కరించిన తమ్ముని గౌఁగిలింపఁ బోయినది. కాని వానిని సమీపించి చూచి నప్పుడు తాఁక మనసురాలేదు. ఎక్కడ చూచినను మేనినిండ "మహోన్మత్తమత్తకాశినీ దత్తంబు లగు నఖాంకంబులు" నెత్తురులు చిలుకుచుండెను. మనసునఁగాని, మేనిలోఁగాని యింతయు మైల కెన్నఁడును

చోటీయని యామెకు వాని యట్టి శరీరమును గాఁగిలించుట యాయూరి వాడవదినెలఁ గాఁగిలించుటయే యగుననితోఁచెఁ గాఁబోలు! ఊరక, లోనివెగటెల్ల నడఁచుకొని, "సీమంతపుఁ బెండ్లికొడుకవు గమ్మని హేతుగర్భితంబుగా" ఆశీర్వదించినది. అతఁడు గుమ్మడికాయలదొంగ. గిలియున్నది, ఆ దీవనలోని భావము కనఁగొన్నాడు. ఉపన్యాసములు ఉపదేశములు చీవాట్లును ఈమెయు నుపక్రమించునేమో! ఇది యెక్కడి గొడవ పోదమని యుంకించినాఁడు. ఆమె వ్రేలును జూపకయే హాస్తమునేగాదు మేనెల్ల దిగద్రొక్కఁగల జాణ. అత్రపడి వాని కసహ్యమైన భావమును సూచించి పొరపడితి నని యెఱిఁగినది. వానిది పోఁకోర్వని సుకుమారత్వము. ఈత్రోవ కాదని నిర్ణయించి "సాంగేతవినయ సౌహార్దమార్దవమధురంబు లగు మాటల తేటలం బందిఁబెట్టి" నది. ఆ పందిరియే వాని పాలికి పంజరమైపోయినది. చాలనందుకు "ఈ చిన్న మేనల్లుని జూచితివా? ఇంక" అని యిందుబింబమువంటి తన కడగొట్టు కొడుకును—ఊరక చూపలేదు—చంక కిచ్చినది. వాని మొగమునఁ గానవచ్చిన యాఁకలినకసకలు చూచి కీనిఁ గట్టి వేయు బ్రహ్మాస్త్రమిదిరా యని "మీ బావబంతి నారగింతువు గాక. శాకపాకంబులు నిమిషంబులోనం గావింతు" నని ప్రయోగించినది. ఈలోన ముఖ్యమైన వ్యక్తిని మఱఁదలిని మఱచునా? ఆమెకు కనుసన్నచేసి వానికాళ్ళు గడిగించినది. ఇఁక ఇన్ని బంగారుత్రాళ్ళనుండి తప్పించుకొనుట యెట్లు? వాఁడు గ్రుక్కుమిక్కనక తలంటుస్నానము, నూతనవస్త్ర

ధారణము, వెండ్రుకల తడియార్చు, పూలముడుపు, గంధపుమై పూఁత-మొదలగు నన్ని యుపచారములకును మేనొగ్గినాఁడు. అపురూపముగా మగనికీ సేవలు చేయఁగల్గి వానియిల్లాలు ధన్యురాల ననుకొన్నది. ఆమెయాశలు మొలచినవి.

ఇంతలో వంట తయారైనది. దేవతలకు బోనాలుపెట్టి నంత-సామాన్యముగా మెచ్చుకొను స్వభావములేని పోరాని పెద్దచుట్టమునకు విందులు చేసినంత-శ్రద్ధతో భయముతో అక్క తమ్మునికి పలువగల వంటలు వండినది కనుగీటినంతలో నవె! తలిదండ్రులకును భర్తకును మానసమంత్రము వేసినది. తన బిడ్డలతోపాటు వారిపంక్తిలో తమ్మునికీ చేయూఁత తానే తృప్తిగా వడ్డించినది. వాఁడు భుజించినపిదప-ఎంత చెడినను వైదికుల యింటిబిడ్డఁడుగదా-వార్చి యింటితిన్నెపైఁ గూర్చున్నాఁడు. భార్యకు రెండవమాటలు కనుసన్న చేయవక్కఱ లేదుగదా! ఆమె వచ్చి అరుగు చెంత నిలుచుకొని తాంబూలము చుట్టియిచ్చుచున్నది. అతని కిప్పుడు పదునాల్గులోకములును చల్లగా సుఖముగా నిండుగడుపుతోఁ గానవచ్చుచున్నవి. చీవాట్లను, తిట్లను చిఱునగవుతో స్వీకరింపఁగల యుదారహృదయముతో నున్నాఁడు.

తానును ఇంతలో భుజించి వంటయింటి పనుల ముగించి వచ్చినది. పరగడుపుతో ఈ మహాకార్యము నెఱవేర్చుట తనకును కష్టము గదా. చంటి వెంట సందడిసేయు సంతానము. నెమ్మదిగా అరుగుదగ్గఱ నిలిచి, చీరపేల చిట్టడవిగా

నున్న వాని తలనుజూచి "సీ! ఏమిటా యిది!" అని ప్రేమ ప్రస్తావనచేసి, జుట్టుముడివిడిచి విదలించి, ఈళ్ళు గ్రుక్కి, అంట్లఁ బొడిచి, గోరుముక్కున దిగ దువ్వి, తూరుపెత్తి, పేల నన్నిటిని దిగిచి ముడివేసినది. వాని నుదుట నున్న నలఁచినది. పాణిపద్మములు గరగరగాఁ గడుగుకొన్నది. ఆ వేళకు సరిగా అద నెఱిఁగిన మఱఁదలు విడెము మడిచి యిచ్చుచుండఁగా దాసి తెచ్చిపెట్టిన పీటపైఁ గుడిప్రక్క నించుక మోరప్రక్క కూర్చున్నది. ఎడమప్రక్క బిడ్డఁడు చన్నుగ్రోలుచున్నాఁడు. ఈ ఠీవిని భావించి కవి "పద్మకర్ణికఁ గొలువున్న పద్మహస్త" నున్నదన్న పోలికలో నతిశయోక్తి యేమైనఁగలదా? కావుననే యతఁడు ముక్కాలుముప్పినను ఆ స్త్రీయంతయుఁ గనఁబడిపోయినయాయింటిలోఁగూడ—నిగమశర్మ తల్లిఁ జేసి కాఁబోలు—దాఁచియుంచిన "పసిమిపసిఁడివీవన" తెప్పించి మఱదలిచే వదినెకు విసరించుచున్నాఁడు! వజ్రాలవీవనతో విసరినను ఆదిత్యమూర్తికిఁ దక్కువయేకదా!

చెప్పవలసిన మాటలు చెప్పుట కింతకంటె మంచి సమయ మేది? "ఏమినాయనా! ఎన్నాళ్ళకొరా మాయూరికి నీవువచ్చి? ప్రారంభించి యఖండముగా జరుగుచున్న వేదపాఠమునకు విఘ్నమగునని తలఁచితివికదా!" అని తిన్నగా ఏనమాటలతో నుపక్రమించినది. కాని ద్రౌపదివలెనే యామెయు "రక్కసతాల్మి"తో మదిలో నణఁచిపెట్టుకొన్న [illegible] ఖ్యాసన నన్నుమఱుఁగు మాటలతోఁ దీఱునా?

"సాలగ్రామాలగనిలో గులకరాయివలె సముద్రమువంటి యాతండ్రికడుపున ఇట్టివాఁడ వెట్లురా పుట్టితివి!" అనియొక్క మాటుగాఁ గసరి పల్కినది. బ్రహ్మనుండి తమవఱకు మచ్చ పేరెఱుఁగని బ్రాహ్మణవంశమే! తలిదండ్రులు ముసలివారు. తమ్ములు కసుగందులు. తా నింటికి పెద్దకొడుకు. వారిగతి యేమి? చేసికొన్న యిల్లాలి దిక్కేమి? వచ్చిపోవువిద్వాంసుల మన్నించుమాట యెట్లు? ఇంటిమర్యాదల కేమిత్రోవ? తనయొక్కని చెడునడవడిచే ఇంటివారందఱి శీలము పిల్లిశీలమని, చదువులు చిలుక చదువులని తోడివారెల్ల నవ్వుచున్నారే! "ఏల యిట్లు జేలవైతివి? అన్నా! ఏల నీకీ గుణము?" అని కడుపోఁక కొరలి పల్కినది.

కాని యిది తప్పుదారి. పాపముచేయువారు తిట్లచే నెప్పుడును తమచేఁత మానరు. మీఁదుమిక్కిలి తిరుగఁబడుదురు. వెనుక గురుజనము శిక్షించినప్పుడు వారికదే మర్యాద జరిగినది. వచ్చినపని వానిని దారికిఁ దెచ్చుటకాని తనకడుపు కసిదీఱ నాలుగుతిట్లు దిట్టి మరలిపోవుట గాదు. అది యుదాసీనులు అజ్ఞానులును జేయు పని; హితకాంక్షులు చేయునది గాదు. ఆ 'కుశలాంకయు' కిది తెలియకపోవునా? అలుక మగిడించికొన్నది. స్వరము మార్చినది. సామరస్యము వెలిఁబుచ్చినది. 'భారతమునకు కర్ణునివలె నీవే యీయింటి కాధారము. నీవులేనిది కథనడువదు' అని యతని పౌరుషమున కన్వయించి పురికొల్పినది. 'నీవు యజ్ఞము చేయఁగా వేదికను నే నలంకరించి సుమంగలీపూజ లందుమనని గంపెఁడాసతో వేఁచు

మందిలోఁ జెప్పుకొన్నావే! నాయాశలు త్రెంచితివే!' యని సౌభాగ్యమును జూచి కన్నీరు పెట్టుకొనఁబోయినది. 'కామవికారము బలమైయుండెనేని రూపగుణకులశీలములుగల్గు బ్రాహ్మణకన్యలను వేయిమందినైనను పెండ్లాడరాదా! బ్రాహ్మణగృహస్థునికి బహుపత్నీవ్రతము తప్పని యెవరు చెప్పఁగలవారు! ఈసానివారకాంతల వ్యవహారము నీకెందుకు? వారిదోపిళ్ళకు మన్నీలు, అధ్యులును దట్టుకొనఁ జాలరే! ఇఁక బీదసంసారులము మనగతి యేమి?' అని తీవ్రమైన వ్యావహారికదృష్టితో వాదించినది. 'అదియుఁబోనీ! చేతనున్న డబ్బుమాత్రికు తెలివితో వెచ్చించి యూరకుంటివా! అప్పైయుండిన నా కింతదుఃఖ ముండదే! "ముక్తాకురుంబంబు నఖండ సేతుహృతముల్ కాశ్మీరఖండంపుఁ గేదారంబుల్ తెగనమ్మి"తివే! "నీకేమి భార్యలేదా? బిడ్డలుపుట్టరా? వెన్నంటిపుట్టిన తమ్ములు లేరా? ఇట్లు కులధ్వంసము చేయుదురా యెవరైనఁ?" అని తనవారి తప్పులను క్షమించి సరిపుచ్చుకొనఁగల స్త్రీహృదయమార్దవమును వెలువఱిచి అధర్మము చేసినను అవివేకముగా చేయరాదను సామాన్య న్యాయమును సాటిచెప్పినది. వేశ్యాజనుల వంకరటింకర లన్నియు సూదులతోఁ బొడిచినట్లు వాని గుండెకంట నొత్తి గ్రుచ్చి యెత్తిపెట్టినది. కడకు వానిచేతిలో చేయివేసి' చేయిదాఁటుగా నడచిన పూర్ణకాముఁడవే! నాతమ్ముఁడవే! నీకీ బికారితనమేల? వలదు నాయనా! ఇంకనైన వదలు తండ్రీ!' యని దీనదీనముగా వేఁడుకొన్నది. "నీకుఁ గావలసినాభార్యి

కౌస్తుభమైనఁ దెచ్చెద" నని ధీరధీరముగా ప్రతిజ్ఞ చేసినది! తమ్మునికిఁ దెచ్చి యీకున్నను ఆమె తానే కౌస్తుభమై తెన్నాలి కవిమూలమున తెలుఁగువారి చేతికబ్బినది!!

ఇంతటి తెలివితేటలు, నగవుబిగువులు, అందచంద ములు కరువుపోసి తయారుచేసిన అపూర్వామృతమూర్తికి రామకృష్ణకవి దృష్టిచుక్కగా నొక మసిబొట్టు ముక్కుపైఁ బెట్టినాఁడు!

అక్కసద్బుద్ధిమాట లాదరించి నిగమశర్మ నాలుగునా ళ్లింటిలో వివేకము దెచ్చుకొన్నవానివలెనుండి, యొకనాఁటి రాత్రి చేతికిదొరకిన యింటిసొమ్ములెల్ల హరించి మూటగట్టు కొని పండుకొన్న పడుకకును జెప్పక పాఱిపోయెను. అప్పు డింట నందఱు నేడ్చిరి. వారితోడ నక్కయు నేడ్చినది. ఎందు కనుకొన్నారు? తమ్ముఁడు చెడెనే యని కాదు, ఇల్లు మునిఁ గెనే యని కాదు; తన ప్రయత్నము వ్యర్థమాయెనే యని యును గాదు! మఱి "కొత్తగాఁ జేయించుకొన్న ముక్కర" పోయెనే యని దుర్వారమై యడలెనఁట!

పరిహాసము పవిత్రవస్తువునుగూడ గమనింపదేమో!



విజయనగర సామ్రాజ్యము
దాని ఉదయ ప్రశస్తులు



మల్లంపల్లి సోమశేఖరశర్మ

ప్రాచీనహిందూదేశచారిత్రము ప్రధానముగ హిందూ మత సంస్కృతిచరిత్రమేకాని రాజకీయమునకు సంబంధించిన చరిత్రము కాదు. ప్రాచీనకాలమున పుట్టిన ఉద్యమములన్నియు మతవిషయక మయినవే కాని రాజకీయములయినవి కావు. ఒకవేళ రాజకీయములయిన ఉద్యమములుకూడ ఉన్నవన్న యెడల అవి మతధర్మములను పోషించి పరిరక్షించుకొనుటకును, ఉద్ధరించుకొనుటకును పుట్టినవే కాని తదన్యములుకావు. కుంఫిణీ పరిపాలనము వచ్చిన నాటినుండియే మనచరిత్ర రాజకీయముగ మారుచున్నది. ఉద్యమములు రాజకీయములయినట్టియు, ఆర్థికములయినట్టియు ప్రధానాశయములతో నడపబడుచున్నవి. ఈ ప్రధానసూత్రమును మనము గమనించిననే కాని ప్రాచీన హిందూదేశచరిత్రపరమార్థము మనకు బోధపడదు; ప్రాచీన హిందూదేశచారిత్రమే యర్థముకాదు.

వేదకాలమునాఁటినుండి హిందువునకు తనమతమన్నను తనసంస్కృతియన్నను తనప్రాణముకంటెను అధికమయినది. మన సంస్కృతికిని, మన సర్వస్వమునకు మూలము **వేదము.** **హిం**దూసభ్యతాసౌధరాజము వేదవిజ్ఞానము పునాదిమీఁద లేచినదే. వేదములనుండియే మనమతములు, మనశాస్త్రములు, మనపురాణములు, మన ఇతిహాసములు—ఇంతేందుకు, మన విజ్ఞానము, మనధర్మము, మనసర్వస్వము సమస్తము ఆవిష్కారము నొందినవి. హిందూజీవితమున వేదసంస్కృతిజన్యము కాని దొక్కటికూడ లేదు. హిందువుజీవితము తెల్లవారి లేచినదిమొదలు తిరిగి యతఁడు కనులుమూసి నిద్రించు వఱకును వేదవిజ్ఞానానుబంధములగు మతకర్మలతోనే నిండి యున్నది.

పుట్టినదిమొదలు గిట్టినవఱకును ఈ వేదభూమిని హిందువుజీవితమును నడపు కీలకము మతము. మతమును విడిచి, హిందువు లేఁడు; హిందువును విడచి మతము లేదు—అవినాభావసంభంధమే. తప్పించుకొనఁజూచినను మతము ఆతనిని విడిచినదికాదు. ఆతని కష్టసమయమున, ఆతని దుఃఖసమయమున ఆతనికి కలవరము కలిగిన యూరార్పు మిత్రమయినది మతము. ఆతని సంతోషసమయమున, ఆతని సుఖసమయమున ఆతని యానందము నినుమడింపఁజేసి ఆతని జీవితమునకు ఒకపవిత్రమయిన, అనిర్వాచ్యమయిన అపూర్వశోభ తెచ్చినది మతము. ఈ కారణమున హిందువయిన ప్రతివాఁడును తల్లినిబిడ్డవలె తనమతమును, తనసంస్కృతిని అంటిపెట్టుకొనుచువచ్చినాఁడు.

మత మతనిదాది; మత మతనిమిత్రము; మత మతనిగురువు; మత మతని జీవితాధినేత, మత మతని యుపాస్యదైవము. మతమువినా మఱి ప్రపంచమే లేదు హిందువయినవానికి. భౌతికములయిన భోగములు, వినశ్వరములయిన భాగ్యములు- అన్నియు మతమునకు తరువాతివే. ఇట్టిది భారతవర్షమునందలి ప్రాచీన హిందూజాతిజీవితరహస్యము.

వేదకాలమునాఁటినుండి ఈ మతసంస్కృతిని బ్రాహ్మణులు నారు పోసి నీరు పోసి పెంచగా భూనేతలయిన జనపతులు ఈ సస్యము సహోరాత్రము లేమఱక కత్తితీసి కాపు పెట్టి తమ యధికారమున కడ్డులేనంత మేర విరివిగా పైరుపెట్టువారు. వర్ణములును, వర్ణాశ్రమములునుగూడ ఈ మత సంస్కృతి పరిరక్షణమున కేర్పడినవే. హిందూసంఘము నుస్థితియు, హిందూసంఘము ఆయువును ఈ ధర్మమునుమీఁద, ఈ సంస్కృతిమీఁద నిలబడినదగుటచేత ఈ యాయువుపట్టును దమగుప్పిటఁబెట్టుకొని, కంట పత్తినికొని పదిలముగ కాపాడుచువచ్చినందుకు ఫలముగ మిగిలిన సాంఘికులు బ్రాహ్మణునికి అగ్రపదమునొసంగి యతనిని పూజించిరి. బ్రాహ్మణుని వేదాధ్యయనాదులు, బ్రాహ్మణుని వేదకర్మలు—అన్నియు హిందూసంఘక్షేమము నిమిత్తము, అభ్యుదయము నిమిత్తము నయినవి. ప్రాచీన భారతవర్షమునకు బ్రాహ్మణుఁడు ఒకదివ్యచక్షువు; ఒకక్రియాశక్తి. ఈరీతిని ప్రాచీన భారతవర్షమున బ్రాహ్మణుఁడు హిందూసంఘమున కొకయాదర్శమును హిందూసంస్కృతి కొకచిహ్నము నయినాఁడు. ఇతని తరువాతి

గౌరవస్థానము గోవుది. మనది ముఖ్యముగ వ్యవసాయక దేశమగుటవలన హిందూసంఘము భౌతికజీవనమంతయు కృషి పాశుపాల్యములమీఁదనే యాధారపడియుండుటవలన ఇది చక్కఁగ గుర్తించిన ప్రాచీన హిందువులు గోవును, గోసంతతిని అమితగౌరవాభిమానములతో ఆదరించుచు వచ్చినారు. బ్రాహ్మణుఁడు హిందూసంఘము ఆధ్యాత్మిక భాగ్యప్రపత్తికి ప్రతిమూర్తి కాఁగా, గోవు హిందూసంఘముయొక్క భౌతిక భాగ్యప్రపత్తికి ప్రతిరూపలాంఛనమై యాధారస్తంభమైనది. రాగద్వేషపూరితమయిన వర్ణవిభాగముద్దయని కాదు బ్రాహ్మణుఁడు హిందూసంఘమునకు నారాధ్యుఁడయినది; అతనిలో హిందూసంఘము మహోన్నతమయిన యాదర్శమును ప్రతిష్ఠించుకొన్నది. రూపుగైకొన్న వారి యాదర్శ మతఁడు. బ్రాహ్మణుఁడన్నది వారి లోకసకలకల్యాణాత్మకమయిన తేజము; గోవన్నది సకల భోగభాగ్యములకు నిదానమయిన యొక దివ్యమూర్తి. గోబ్రాహ్మణులకు శుభము కలుగవలెనని బ్రాహ్మణుఁడు మంత్రపూతము కావించి జలము విడచునపుడెల్ల శుభంకరమయిన, పవిత్రమయిన ఆతని యాశయమున సర్వమంగళములతో విరాజిల్లు సకలచరాచర ప్రపంచము నవలగ్నమై తేజరిల్లినది. సకలభూతకోటికి హితము కోరు, తమ సంఘక్షేమాభ్యుదయములకు కారణమైన అట్టి బ్రాహ్మణుని కడమవర్ణములవారు గోదాన, భూదాన, హిరణ్యదానాదికముల నొసంగి సత్కరించి పూజించువారు. గోబ్రాహ్మణులకు విపత్తు కలిగినదన్న తమ భాగ్యభోగ్యము

లకును, ప్రాణాధికమయిన తమ సంస్కృతికే కాదు, సకల మంగళజగత్తునకే విశిష్ట కలిమియని భావించిన హిందువుల భావన. అట్టి విపత్తే సంభవించుచో తనువెంటనే మహీపతి ఖడ్గము, మహామంత్రి సమాలోచనము, గురుదేవుని యుపదేశము, పురోధసుని మంత్రోచ్చారణము, సైన్యాధిపతి సమరకౌశలము, వైశ్యుని భాగ్యవైభవము, వర్ణస్థుల అప్రతిమాన సేవానురక్తి శక్తులు అన్నియు చేయిచేయి కలిపి, తచ్ఛరీరరక్షణార్థము, తద్బంధ విమోచనార్థము ముందంజవైచి మొనతీర్చి పోరాడించునవి. పుణ్యభూమియనుచు బాసికముకట్టి యీ కర్మక్షేత్రమునకు భర్తలయిన హిందూపృథివీపతు లెల్లరు అవినశ్వరమయిన, శాశ్వతమయిన, అనాదియగు ఆబ్రహ్మకల్పాంతస్థాయియైన హిందూమహాధర్మమునకు, హిందూసంస్కృతికి అండయై నిలిచి తమ బాహువుల బలిమిని, తమ కైదువుల కలిమిని పరిరక్షించి చిరంతనానుభూతులయిరి. ఈపూర్వోక్త కారణములవలన ఇదివరలో నుడివినట్లు మన ప్రాచీనచారిత్రమంతయు దేశీయ విదేశీయ, జాతీయ విజాతీయ, వైదిక అవైదిక విజ్ఞానసంస్కృతి సంఘట్టనముల చరిత్రమే; ఆ విజ్ఞానసంస్కృతి మహాసాగరము పోటుపాటుల, ఉచ్ఛ్వపతనముల చరిత్రమే.

రాజ్యములెన్నో యుదయించినవి; రాజ్యములెన్నో యస్తమించినవి. పుట్టినారు, గిట్టినారు రాజులెందరో. ఈ భారతభూమి నెన్నెన్ని సంక్షోభములు సంభవించినను, మున్నెన్ని ప్రచండఝుంఝామారుతములు భయంకరముగ

రేఁగినను వీటితో తనకేమియు సంబంధము లేనియట్లు, తనను కాదన్నయట్లు హిందూసంస్కృతిప్రవంతి, హిందూధర్మవాహిని ముద్దుముద్దుగ తప్పటడుగులు వేసికొని యింపులుగొలుపు చిన్నారి బిడ్డవలె, ఒకరిజోలికిపోనక మెల్ల మెల్లఁగ తనదారిఁ దానుచూచు కొనుచు ప్రవహించు చిన్ని సెలయేటివలెనే కాలానుగుణ ముగను, రంగానుగుణముగను తన పురోగమన వేగమును సరిదిద్దుకొనుచు, మహాపథిక యాత్రికవలె ఈ యనంతకాలపథ మున ప్రయాణము సాగించుచునే యున్నది. భక్తిభావబంధు రమై హిందూసంఘము విచ్ఛిత్తులు లేని ధారాయిచ్చుచు, దాని కంగరక్షమై వెన్నంటి పోవుచునే యున్నది. హిందూ ధర్మమున కాశ్రయమిచ్చి యాదుకొన్న రాజ్యములే ప్రజల స్మృతిపథమున నిలయములు నిర్మించుకొని నిలిచిపోయినవి. హిందూసంస్కృతి కండయై నిలిచి ఎన్నెన్ని యవాంతరములు సంభవించినను దానిని పరిరక్షించిన భూపతులే యశస్వం తులై జాతికి పూజనీయులైనారు. ఈ ధర్మోద్ధరణమునకు, ఈ సంస్కృతిపరిరక్షణమునకు ఆదుకొను అవసరముండే లేక పోయెనా, ఆదుకొని దానినుద్ధరించు రాజ్యమే లేకపోయెనా— కాసెలు కట్టి, వీరచందన మలఁది, పిడియములు తీసికొని ముందు కడుగిడి వెలిగుడారు నిర్మించిన వారు ప్రజాప్రముఖులే; సర్వభారమును తము యాదలఁదాల్చి దానిని విపదంబుధితరిం పఁజేసి పారము జేర్చినవారు ప్రజలే. స్వధర్మమన్న, స్వమతమన్న స్వసంస్కృతియన్న ప్రాచీన భారతీయుల కంతటిప్రీతి; అంతటి అభిమానము; అంతటిభక్తి. వారికి భోగపరత యెంతనిశితమో

త్యాగలాలసయు సంతోషకము. జీవించియుందుమా దేవేంద్ర భోగము లనుభవింపవలె; లేదా గౌరవావహముగ చచ్చి వీరస్వర్గము చూఱగొనవలె. చావుబ్రతుకులను దముకుప్పిట బెట్టుకొని చెలగాటములాడిన వీరాధిపులు వారు; బ్రతుకను చావను నేర్చిన కళాకుశలురు వారు.

ఉత్కృష్టమైన హిందూధర్మ పరిరక్షణము నిమిత్తము ప్రాణాధికమయిన తమ సంస్కృతిని పోషించు కొను నిమిత్తము ప్రజలే ముందు కడుగిడిన ఘట్టములు మన ప్రాచీన చారిత్రమున ఎన్నియో లేవు; అసలే లేవనున్నను అది యతిశయోక్తి కాదు; సత్యదూరము కాదు. తమ రాజ్యమును రక్షించుకొనుకొఱకు తమ యర్థప్రాణములను ధారవోసిన రాజులుకలరు. పేరాసతో నూతన రాజ్యలాభము నకై కైదువు తీసి జళిపించిన మన్నీలును నున్నా రెందఱో. సాధారణముగ మన హిందూదేశ చారిత్రమున జరిగిన యుద్ధము లన్నియు రాజులు రాజ్యసంపాదనము కొఱకో, రాజ్యరక్షణముకొఱకో, నేలరాజులు, రాణువల నుపయోగించు కొనిచేసినవే. ప్రజలుతమ మహాభాగ్యసర్వస్వమయిన తమ సంస్కృతిని కాపాడుకొనునిమిత్తము రాజసహాయ్యమేమాత్రమును లేనిదే తమకుఁ దామయి విజృంభించిన ఘట్టములును అరుదే, విజృంభించి విజయలక్ష్మినిగైకొన్న ఘట్టములును అరుదే. అట్టి అపూర్వమయిన, అతిలోకమయిన ఘట్టము ఒకటి మనదక్షిణ హిందూదేశచారిత్రమునసే, అందునను మన యాంధ్రదేశ చరిత్రాధ్యాయమునసే కనఁబడుట మనభాగ్యము కదా! అట్టి

యనూనవిఖ్యాతి మన యాంధ్రులకుమాత్రమే దక్కుట మన యదృష్టముకదా! అట్టి కీర్తి పదునాలుగవశతాబ్దియందు సంభవించినది. కొండవీడు, విజయనగరము లట్టి యపూర్వ పరిస్థితులకు ఫలముగ నేర్పడిన రాజ్యములు. కాకతీయ సామ్రాజ్య పతనముతో ఒకశక మంతరించి వేఱొక నూతనశక మారంభమైనది.

౨

పదుమూఁడవశతాబ్ది కడపటి దశకము నుండి దక్షిణాపథమంతయు అట్టుడికినట్లుడికిపోయినది. బలిష్ఠములయిన, పటిష్ఠములయిన రెండు సంస్కృతి సాగరములు రాచి రాపాడిన కాల మది. ఎదురు ముఖములందున్న రెండు మతవాహినులు పరస్పరము ఢీకొన్న కాల మది. ఇస్లాముమత తేజము ఉత్తర హిందూస్థానమునంతను లోగొని తన చంద్రధ్వజము నచట సుస్థిరముగ ప్రతిష్ఠించి దక్షిణాపథముపై తనదృష్టి మరల్చినది. తొలిచూపు వేఁడికోపునకే దేవగిరి యాదవ రాజ్యము రెక్కలు విరిచి మొగ్గి నిలువలేక చంద్రధ్వజమునకు మోకరిల్లినది. ఓరుగల్లు మీఁది కింకను వారి చూపు.

శ్రీ ముత్కాకతి ప్రతాపరుద్ర నృపతి పరిపాలనమున ఓరుగల్లు దుర్నిరీక్ష్యముగఁ వెలిఁగిపోవుచుండిన కాలమది. సామాన్యభూపతులుగా ఆ ప్రతాపరుద్ర [illegible] దక్షిణాది నున్న జంబుకేశ్వరతీర్థము దాఁక [illegible] గుడిగోడలను కడపంచు

కొనిపోయి అక్కడ తి[illegible]వుడయాను మహాదేవునికి విజయమంగళనీరాజనములిచ్చి మ్రొక్కులు చెల్లించినాఁడు. తిరుగేదీ నాఁటికి తెలుఁగుబిడ్డలధాటికి? గోదావరిగంగనుండి బయలు దేరిన తెలుఁగు[illegible]చౌకళింపునకు కావేరీతీరము కడపటి హద్దయినది. స[illegible]ధనుర్ధరుల సింగాణులీవిశాల విహారభూమికి పెట్టనికోటగోడలుగా కాపయినవి. ప్రతాపరుద్ర క్షోణీశ్వరుని బాహువిక్రమమునకు పాండ్యబలము పంచబంగాళమైనది; చోళులు కూలిపోయినారు; స్వాతంత్ర్యపుబావుటా లెత్తిన కాంపిలమన్నీలు పిక్కబలము చూపినారు. ప్రతాపరుద్రుఁ డంతటి వీరశిరోవతంసము. అతఁడు పరమశైవుఁడయి తన సామ్రాజ్యమున శైవమును పోషించునాఁడు. నాఁడు వర్ధిల్లిన శైవము తెలుఁగునాఁటిని చైతన్యవీరపరిప్లుతితో తొణికిసలాడించినది; కాకతీయసామ్రాజ్యమున కూపిరిపోసిన జీవశక్తియది; ఆంధ్రావని కొక క్రొత్తతేజమును, క్రొత్తరూపము నిచ్చినది. ఆంధ్రులను గుండెలు తీసిన బంట్లుగ, వెలపెట్టఁగని వీరమూర్తులుగ దిద్దినది నాఁటి శైవమే. శివుఁడు కాకతీయయుగమున కుపాస్యదైవము. ఆ మహాశివశక్తి ప్రభావముచేత తెలుఁగుబిడ్డఁడు వీరమూర్తియై శివపాదశేఖరుఁడు కాఁగా తెలుఁగుమన్నెఁడు ప్రతాపరుద్ర జననాథుఁడు వీరరుద్రుఁడయి విఖ్యాతికెక్కినాఁడు

ఇట్టి వీరరుద్రుని పరిపాలనమున ఇటు దక్షిణాదిని తన ముద్ర నచ్చొత్తించిన అఖండమయిన శివశక్తి, అటు ఉత్తర

హిందూ [illegible] ంబము కావించుకొన్న అప్రతిహతంబగు [illegible] ఇస్లాము శక్తి - రెండును నొరసికొని యొరసి కొని, రాపాడిరాపాడి తుదకు భగ్గురని జ్వాజ్వాలించినవి. ఉల్లోలకల్లోల పారావారములు రెండు కలసి కలగుండువడి ఘూర్ణిల్లినవి - ఇంక ప్రళయమును విలయమునుకాక మఱి యేమి ?

వీరాధివీరుడు పరితాపకరుం డంత సుకరముగ వశ మయ్యెడువాడును కాడు; ఇస్లాము సైన్యములు [illegible] పూర్తిగా [illegible] చేయనూ యుద్ధాంకురములు నవియుకావు. ఈ ఘోరరణము దక్షిణాపథమున తెలంగాణము నందు ప్రాచీనాంధ్ర వీరగర్భ [illegible] పొంగులు వారి దీప్తి మెఱసిన ఓరుగంటి కోటకొత్తళములముందు ఈసంఘర్షణము తీవ్రమయి, తీవ్రతరమయి, తీవ్రతమమయి ఏండ్లును పూండ్లును సాగినది.

వేలకొలది సంవత్సరములనుండి తెగితెగక లుపోకుండ వచ్చుచుండిన ధర్మసంస్కృతిసంతతి ప్రవాహమును భద్రముగ కాచి కాపాడి నిలబెట్టవలసిన బాధ్యత తెలుగు బిడ్డలపయి బడినది. ఆ బాధ్యతను వారు గుర్తింపక పోవను లేదు; కను నిపాయ కరమయినదని తొలగదోయను లేదు. భరింపరాని మహాభార మయినను భక్తితో సంతోషపూర్వకముగ తలకెత్తుకొన్నారు. దాని విలువను గుర్తించినారు గనుకనే తమయుద్ధప్రాణము లను ధారవోసినారు తృణప్రాయముగ. మనసంస్కృతి, మన

ధర్మము, మనకళలు—మనజీవితసర్వస్వమే నశించినచో ఇంక
మిగిలిన దేమిటి మనకు? జాతి బ్రతుకునది తనధర్మసంపోష
ణముకొఱకు; తన సంస్కృతి ప్రతిష్ఠాపనముకొఱకు; బ్రతికినా
చచ్చినా తత్పరిరక్షణము కొఱకే. ఆ రెంటికి కొఱగానినాఁడు
మనకు ప్రపంచమే నిస్సారమని నడుములు బిగించి శం
ఖాలు పూరించి విజృంభించినారు ఆనాఁటి యాంధ్రవీరులు
నిలబడుచు, నిలిచి యాలకించుచు, [illegible] రమునకీర్తి మెఱ
సిన ఆ [illegible] డ, "[illegible] త్రిప్రాభవము దీక్ష
నిదర్శనములు [illegible] కోటగోడలు" కథ పొంచి
యుండి యాలకించు[illegible]—వీరులున్నచో ఇప్పటికిని వినఁ
గలరు— ఈ తెలుంగురాతి గుండె రాయిచేసికొని
యచ్చటి శిలా సముత్కరము పరిశీలించు నాఁటి మేటిపోరా
టపు ఉదుటుదటులు.

ఇస్లాము సైన్యము ఓరుగంటిపై కెత్తివచ్చినది
యొక్క తడవయు కాదు; కాకతీయాంధ్రులు వినుతవా
హిని నోడించినది ఒక్క పర్యాయమును కాదు. ఎన్ని
తడవలు ఆంధ్రులకు విజయలక్ష్మి చేపడినదేమి, తుదకు
ఆంధ్రుల అవిమృశ్యకారిత్వమున శత్రుజనభయంకరుఁడయి
ఇస్లాముమతదీక్షితులకుఁగూడ బీతుగొలిపినసవలక్షధనుర్ధరాధి
నాథుఁడు వీరప్రతాపదేవమహీపతి దైవదుర్విపాకమున నోటువడి
మహమ్మదీయులకు బందియైనాఁడు! ఓరుగంటి దేవాయతన
జయస్తంభాగ్రముల రెపరెపలాడు వరాహలాంఛిత హేమ

పట్టములు విమతసూరుత్రాణులకు బలిగాలినవి. ఆంధ్రనగర మోరుగల్లు సుల్తానుపుర మయినది. పంచమహాశబ్దములు మెరసిన రాజప్రాసాదపు మొగసాలల శంకానారెత్తులు మ్రోగినవి. ఏకవీరాపై గోపుట కాకతీయ ప్రాభవము కడముట్టినది. ప్రతాపరుద్రచక్రవర్తిని ఢిల్లీనగరమునకుఁ గొని పోవుచుండ పరరాజన్య పాదపీఠికెన్నఁడు నాత్మీయమౌళిమకుటన్యాసమునకు ప్రవాళకాంతులతో నివాళి యిచ్చి యెఱుంగని యామహాభిమాని స్వేచ్ఛచే మధ్యేమార్గమున దివంగతుండయ్యెను.

కాకతిప్రతాపరుద్రుని యస్తమయముతో నల్లని చీఁకటు లాంధ్రావని నలముకొన్నవి. ఆంధ్రసౌర్యాగ్ని హానగువడినది. హిందూసంస్కృతికి తలదాచుకొను నెలవు లేకపోయినది. హిందూధర్మమునకు విపద్దశ సంప్రాప్తమై యది నిరాలంబయు నిరాశ్రయయు నైనది. ఓరుగంటి పతనముతో ఆంధ్రుల స్వాతంత్ర్యభాగ్యరేఖలు దీప్తి మాసిపోయినవి.

నాఁడు మొదలు హిందూధర్మము నుద్ధరించుకొనుటకు, హిందూసంస్కృతి కాశ్రయము కల్పించుకొనుటకు దక్షిణాపథమున ప్రప్రథమమున ప్రయత్నము చేసిన విఖ్యాతి ఆంధ్రులది. రాజులేని రాజ్యము; ధర్మోద్ధరణముకొఱకు చేసిన ప్రజల ప్రయత్నము. ప్రజలే నాయకుని నెన్నుకొన్నారు. అతని గొడుగు నీడకుఁ జేరి శమబలములకు హెచ్చరిక తెలిపినారు శ్రీమన్మనుమూరి ప్రోలయనాయకుఁడు ఈమహాప్రయత్నమునకు మాఱు డాకుతోరణము కట్టినవాఁడు. అతని పితృవ్యపుత్త్రుఁడు ముసు

నూరి కాపయనాయకుఁడు విఘ్నేశ్వరపూజ కావించి యభీష్టార్థమును సాధించి కృతకృత్యుఁడైన వాఁడు. మరల, ఓరుగంటి రాచలోఁగిళ్ళమీఁద తెలుఁగుబావుటాలు విప్పారినవి. దుర్గప్రాకారముల ఆంధ్రధనుర్ధరులు బాణకృపాణ పాణులై కాపువెట్ట హిందూధర్మసంస్కృతులకు మరల నీనాటనే యాశ్రియమేర్పడినది.

3

ఓరుగంటి విజయము ఇతర ప్రాంతముల యందలి యాంధ్రుల కుత్సాహము పోసినది. కాకతి ప్రతాపరుద్ర భాండాగారాధిపతులయిన హరిహర బుక్క రాయాదులు కాపయనాయకుని అడుగుజాడల ననుసరించిరి. కాపయనాయకుని రాజ్యమునకంటెను గొప్ప రాజ్యమును నిర్మించి హిందూధర్మము నుద్ధరించి దానికి శాశ్వతముగ పట్టముకట్టవలెనని వారి యాశయము. కానైతే ఆశయము గొప్పదే; ఉన్నతమయినదే. కాని దానిని కార్యరూపమున బెట్టుటేలాగు ధనమాలేదు; ధాన్యమాపూజ్యము. అంగబలమును, అర్థబలమునుగూడ కఱవయిన నేమిచేఁగుఁగలరు? ఉన్నతాశయము లుండి ప్రయోజనమేమి ధనవిహీనునికి? అయినను నిరుత్సాహము పొందలేదు వారు. వజ్రసంకల్ప ముండవలెనుగాని కార్యసాధనమునకు కొదువా?

శ్రీ విరూపాక్ష పుణ్యతీర్థమున పరిభ్రమించుచుండఁగా వారికి తపస్సంపన్నుఁడు శ్రీ మద్విద్యారణ్య భగవత్పాదుల దర్శనము లభించినది. నివేదించుకొన్నాఁడు హరిహర రాయలు తనయావేదనను కొంచెమయినదాఁచక. ఉదాత్త మయిన యాశయము; ఉత్సాహమయిన సంకల్పము విద్యారణ్యులవారు నిశితమయిన చూపుతో హరిహరుని హృదయమును పరిశీలించినారు. వినమ్రమయిన హరిహరరాయల వదనసీమను రాజతేజము మెఱసినది. దూరదర్శి విద్యారణ్యుల వారి హృదయము భావగభీరమయినది. శ్రీవిరూపాక్షపీఠమునకు ధర్మకర్తలు విద్యారణ్యులవారు. దేశకాలపాత్రముల స్వరూపాను భావములు వారి దివ్యదృష్టికి కరతలామలకము లయినవి. హిందూధర్మమునకుఁదగిన యాశ్రయదోహదము లొసంగిననే కాని హిందూజాతియే యంతరింపఁగలదని తెలిసికొన్నారు వారు; ఏఁడుగడియలకాలము శ్రీవిరూపాక్ష శ్రీ భండారమును హరిహరరాయలకు కొల్లవిడిచి, ఇచ్చ వచ్చినంత ధనమును గైకొనవలసినదని హెచ్చరించినారు. హరిహరరాయలు గురుపాదులకు మ్రొక్కి ఆ ధనమును పరిగ్రహించినాఁడు.

సర్వ కార్యార్థ సాధకమయిన ధనము చేపడినవు డింక కొదువయేమి? సైన్యము లాయత్తమయినవి. సైనికులలో నూతనోత్సాహ ముద్దీపించినది. హిందూధర్మ సంరక్షణము; హిందూ ధర్మోద్ధరణము—ఈ భావములెల్ల వారిలోను ఒక క్రొత్త జీవనమును, క్రొత్త యావేశమును

పుట్టించినవి. హిందూధర్మమును కాపాడవలె. హిందూసంస్కృతి కొక మహానిలయమును నిర్మింపవలెనన్న భావములు వారినిండుమనస్సులనుండి యుత్క్షిప్తములయినవి. ఒరలలోని కత్తికటారులుకూడ హిందూధర్మోద్ధరణమని గుబాళించినవి. ఆముష్మికసుఖాస్తికయిన హిందూధర్మసంస్కృతి. ఇది విధ్వస్తమయినచో నిక హిందువులకు పదచ్యుతిగాక గతి యేది?— శ్రీవిద్యారణ్యమహామునీంద్రుడు పురోహితుడు; శ్రీవిరూపాక్షుండు ఉపాస్యదైవము. అభినవప్రతాపదీక్షితులయిన హరిహరరాయాదులు మొక్కలుకోసినబంట్లు పురోగాములయిన నాయకులు. ఎంతటి యుత్కృష్టారంభము!

ఏతన్మహాసంకల్పమును కార్యరూపమునం బెట్టుటకు హరిహరరాయాదులు పావనమయిన తుంగభద్రాప్రశాంతిలో క్రుంకులిడి ప్రతినలుగైకొని కంకణములు కట్టినారు. హరిహరరాయని సోదరులు నలుగురు నీ పవిత్రకార్యాచరణమున తోడునీడగ జరించి చేయగలిగినదెల్లం జేయుటకు నెనుకీయమని అన్నగారికి బాసయిచ్చినారు. ఆ శుభముహూర్తమున విద్యారణ్యులవారు శంఖధ్వానము గావించి "విజయీభవ, దిగ్విజయీభవ" యని హరిహరరాయలపై మంత్రపూతమయిన శుభ్రాక్షతలు చల్లి ఆశీర్వాదములను గురిసినారు. వేదాధ్వరాగ్ని శిఖలవలె భాసిల్లు నా యైదుగురు సోదరులును దుర్నిరీక్ష్యతేజోవిరాజితులైరి. హరిహర రాయాదుల సైన్యము ధాటికి అడ్డమూకలు లేకపోయినవి. ఇరుగు పొరుగులనున్న హిందూరాజన్యుల కీనూతన సందేశమును, ఈ యభినవప్రత

మును వినిపించినారు. వారు ఆ రాజన్యులును, మండలికు
లును వ్రతదీక్ష స్వీకరించి హరిహరునికి విధేయులయి, అతనికి
బాసటలైరా సరియే; అట్లు కానినాడు యుద్ధము.

అత్యంతశీఘ్రకాలముననే దక్షిణాపథమున ఈనూతన
లక్ష్యము—ఈ హిందూధర్మ పునరుద్ధరణము—వేలకొలది,
లక్షలకొలది జనమునకు క్రొత్త తేజమును, క్రొత్తబలము
నొసంగినది. మానవుడు జీవించుట కాహారమెట్లో జాతి జీవిం
చుట కున్నతభావము లట్లు. ఒక్కొక్క మంత్రద్రష్ట,
ఒక్కొక్క తేజస్సంపన్నుడు ఒక మహోన్నతాదర్శమును, ఒక
మహోన్నతభావమును జాతికి ప్రసాదించును. ఆ భావముమీద
ఆయాదర్శముమీద ఆ జాతి మరల కొంతకాలము క్రొత్త
జీవముపోసికొని తనువు నిలుపుకొనును. ఆ ప్రసాదపటుత్వము
తగ్గునంతకాలము జాతి కభ్యుదయమే, అభివృద్ధియే. అది సన్నగిల్లిన
మరల జాతికి నిర్వీర్యతయే; అభివృద్ధికి ప్రతిష్టంభనమే. ఇస్లాము
శక్తి మెఱసి, హిందూజాతికి దిగ్భ్రమగొలిపి, దానికి నిర్వీర్యత
ఘటించినది. సరిగా ఈసమయముననే శ్రీవిద్యారణ్య శ్రీపాదు
లవతరించినారు. తమ కార్యార్థమును సాధించుటకు హరి
హరాదులను పరికరములు కావించుకొన్నారు. ధర్మోద్ధరణ
మను నొక్కదివ్యసందేశము నిచ్చినారు. ఇక నీనూతన మం
త్రము వాడి వడి వత్తియగుచున్న హిందూజీవనవల్లికకు
క్రొత్తనీరు, క్రొత్తదీప్తి సంతరించుటలో ఆశ్చర్యమేమి?

రాజ్యములు రాజ్యములు ఏకమయినవి. హిందువులు
హిందువులు తమ ప్రాంతపగలు మఱచి ఈనూతనాదర్శము

కొఱకు చేయిచేయికలిపి పనిచేసినారు. హరిహరరాయల బలము లోటమియున్నది ఎఱుఁగనిదై నవి. పూర్వాపరసముద్ర ములవఱకు తనయాజ్ఞ కడ్డులేకుండఁజేసి హరిహరరాయలు తన సోదరులతోను, తనసైన్యములతోను వచ్చి శ్రీ విద్యా రణ్య శ్రీపాదులకు ప్రణమిల్లినాఁడు.

'మహాత్మా! ఈ విజయమంతయు తమ యాశీఃప్రభావ మున సిద్ధించినది. అపజయమెఱుఁగని ఈసైన్యములు తాము పరిపాలించిన ధర్మముతో చేకూర్చినవి. విజయ లబ్ధము ఈ రాజ్యము మీయది; ఈ బలములు మీయవి. భవదాజ్ఞాబద్ధులము; నా సోదరులును, నేనును తమ దాసాను దాసులము. ఉత్తమప్రయోజనమునకు తనువు ధారవోయుట కంటె ప్రమోదకరమగున కార్యము వేఱొండు లేదు. మమ్మనుగ్రహింపుఁడు జ్ఞాని ప్రభుఁడు' అని హరిహరుఁడు చేతులుకట్టుకొని సవినయముగ ప్రార్థించెను. విద్యారణ్యుల వారి వదనమున మందహాసరేఖలు తొలకాడినవి. ఆసంయమి వరుఁడు హరిహరరాయల యొక్కయు, అతని సోదరుల యొక్కయు భక్తిశ్రద్ధల కలరినాఁడు; మదిలో ముదమంది నాఁడు. 'హిందూధర్మము సోదరులపంచకము బాహుబలప్రజ్ఞ భద్రముగ, చిరస్థాయిగ నుండఁగల'దని యాశించినాఁడు. 'వత్సా!" అని సాదరముగ హరిహరుని సంబోధించినాఁడు; 'నాకొసంగిన రాజ్యమును మరల నీ భుజాస్కంధములమీఁదనే బెట్టుచున్నాను. ఈరాజ్యము నీయదియు కాదు; నాయదియు

కాదు. త్రిలోకాధినేతయగు మహాదేవుడు శ్రీ విరూపాక్షు నిది. ఈ విరూపాక్షస్వామి శ్రీ సన్నిధియే ఈ రాజ్యనిర్మాణము నకు మూలకారణము. దానంజేసి ఆ స్వామికి కార్యకర్తవై ఈ రాజ్యమును నీవే పాలింపుము. హిందూధర్మము నేమఱక పరిరక్షించినంతకాలము ఈ రాజ్యమునకు భంగము లేదు. కట్టు మీా విరూపాక్షసన్నిధి నొక మహానగరము. దానిని రాజధాని గావించుకొని సముద్రమేఖలయయిన యీాభూమిని నిర్వక్రపరాక్రమముతో పాలింపుము, అని యాశీర్వదించెను. శ్రీ విద్యారణ్య మునీంద్రుల యాశీర్వాదసమయమున తుంగ భద్రానదీతీరస్థమయిన యీా విరూపాక్షమహాదేవాలయమున మధ్యాహ్నికమహానైవేద్యావసరమున విజయఘంటికానినాద ములు సెలంగినవి; మంగళ నీరాజనములు వెలిగినవి. విజయ నగరరాజ్యము రూపొందినది. నాడు మొదలు విజయనగర ప్రభువులు విద్యారణ్య శ్రీపాదుల యుపదేశాదేశములను శిరసా వహించి హిందూసంస్కృతి కొకవిపత్తును గలుగకుండ కాపాడి బహువిధముల పోషించిరి.

ఇస్లాముమతము దక్షిణాపథమును ముంచి యెత్తకుండ విజయనగరరాజ్యము చెలియలికట్టయై ఖ్యాతి మీాఱినది. కృష్ణాతరంగిణి దిగువను గల దక్షిణ హిందూ దేశమునందలి హిందువులు తమశక్తినంతయు సంతసముగా గుచ్చి విజయనగరమున నలంకరించినారు. నాడు విజయనగరరాజ్యమే తలసూపక పోయినచో ఈ పాటికి మన చరిత్రను వేఱొకరీతిని చదువు

చుండెడివారము. ఆపత్కాలమున, ప్రాణావసానసమయమున
ఆదుకొని విజయనగరరాజ్యము హిందూధర్మమును, హిందూ
సంస్కృతిని సంరక్షించి సాకుటయేకాక దానికొక క్రొత్త
చేవ చేకూర్చినది. హిందూమత చారిత్రమున ఇది యొక
యపూర్వఘట్టము. హిందువుల రాజకీయ చారిత్రమునఁగూడ
ఇది యొకయద్భుతసన్నివేశము. ఆకాల మట్టిది. హిందూస్వా
చిహ్నితములయిన సర్వశక్తులను సేకరించి ఐక్యముచేసిన కాల
శిల్పి విజయనగరరాజ్యమని చెప్పవచ్చును.

కాపయనాయకుఁడు ఓరుగంటిని కొంతకాలము పాలించి
హిందూధర్మమును కాలఁబడనీయక నిలిపినాఁడు కాని పొంగులు
తేరుచుండిన ఇస్లాముమతశక్తి గుఁగుబలాది కాపయనాయ
కుని రాజ్యమును ముంచివైచినది. ఇఁక నటుమీఁద విజయ
నగరసామ్రాజ్య మొక్కటియే హిందూధర్మమున కైకైక
శరణ్యమై విరాజిల్లినది. నాఁడు మొదలు విజయనగరసామ్రా
జ్యము నుత్తరించి దక్షిణమున కన్యాకుమారివఱకుఁగల
దేశము ననుశాసింపవలెనని ఇస్లాముదీక్ష; ఎంతమాత్రమును
కృష్ణకు దక్షిణమున చంద్రధ్వజమునకు తావీయఁగూడదని
విజయనగర సామ్రాజ్యము ఘోరఘోరప్రతిజ్ఞ: ఈరీతిని
మధ్యయుగమున పదునాలుగవశతాబ్దినాఁటి హిందూచారి
త్రము 'కర్ణుని తలభారత' మన్నట్లు 'ఆంధ్రుల తలభారత'
మయినది, ఆనాఁటిసామ్రాజ్యపాలకులు స్వధర్మ నిర్వహణమునకు
వెనుదీయలేదు; అవసరమైన నసువు లొడ్డుటకు వెనుకంజ
వేయలేదు.

హరిహరరాయలు విజయనగరసింహాసనము నధిష్ఠించిన మొదటిమొడయఁడు. బుక్కరాయ లితని సోదరుఁడు. ఇతఁడు హరిహరుని యనంతరమున రాజ్యమునకు వచ్చెను. అటుపిదప నీ బుక్కరాయల సంతతివారే రాజధానియైన విద్యానగరమున అవిచ్ఛిన్నముగ రమారమి రెండువందల సంవత్సరముల పాటు రాజ్యమేలినారు. హరిహరాదుల మూలపురుషుఁడు సంగమరాయ లగుటచేత వీరు సంగమవంశజులని ప్రసిద్ధులయిరి. ఎందఱుభూపతులు విజయనగరమున రాజ్యముచేసినను వారందఱును శ్రీ విరూపాక్షస్వామి కార్యకర్తలే. రాజ్యమేలినరాజులు శైవులగుదురుగాక, వైష్ణవు లగుదురుగాక, వారు పాలించినరాజ్యము శ్రీ విరూపాక్షస్వామిది. విజయనగరమహీధవులు ఆ స్వామిరాజ్యమునకు ధర్మకర్తలు. వారు వేదవిద్య నాదరించినారు. వేదవేదాంగ పారంగతులయిన పండితులును, కవులను గోహిరణ్యాదిదానాదికములఁ దనిపినారు; అగ్రహారము లొసంగి పోషించినారు. వారెన్నెన్ని యగ్రహారదానములు కావించినను అవి యన్నియు శ్రీ విరూపాక్షమహాదేవునివలన జరుపఁబడవలసినవే. పెత్తనమే తమది కాని రాజ్యము తమది కాదు. అందువలననే విజయనగరాధీశు లిచ్చిన యగ్రహారదానములను దెలుపు దానపత్రములు—తామ్రశాసనము లన్నిటగూడ చివరనుండునది దానమిచ్చిన యా విజయనగర జనవరుని వ్రాలుకాదు—శ్రీ విరూపాక్షునిది; 'శ్రీ విరూపాక్ష' అనియే. సంగమవంశమువారిలోనొకఁ

డయిన విరూపాక్షరాయలు తన పితృపితామహాదులవలం బించిన శైవమును వదలి వైష్ణవమును పుచ్చుకొని వీర వైష్ణవుఁడయి, తదనుగుణముగ దానపత్రములమీఁది సంతకమును 'శ్రీ రామ' గ దిద్దెనియు, ఆకారణముననే విజయ నగర రాజ్యాధిపత్యము సంగమ వంశమువారి కటుపిదప లేకుండ పోయెననియు ప్రతీతి. మూఢవిశ్వాసమని దీనిని మనము నవ్వివేసిన నవ్వివేయవచ్చునుకాని విరూపాక్షరాయల తరువాతమాత్రము విజయనగర రత్నసింహాసనమెక్కి రాజ్య మేలిన యాతని వంశస్థుఁడెవ్వఁడును లేఁడన్నదిమాత్రము నిజము. తుళువ వంశజులయిన వీరనరసింహరాయ, కృష్ణదేవ రాయాదులు మాత్రము వైష్ణవులయినను దానపత్రముల మీఁద మరల 'శ్రీ విరూపాక్ష' యనియే వ్రాలు చెక్కించి నారు.

మరల విజయనగరము దశ మారినది ఆరవీటివంశము వారి కాలమున. క్రీ. శ. ౧౫౬౫ లో రక్షసతంగిడి (తలికోట) యుద్ధావసరమున విజయనగరసామ్రాజ్యము కలభాగ్యము లన్నియు నాహుతియైనవి. వింధ్యగిరికి దక్షిణమునఁ గల భారతావనినంతను తనయసాధారణ ప్రజ్ఞావిశేషములచేత నూటాడించి దద్దరిల్లఁజేసిన అరవీటి రామరాయలు సమరక్షేత్రమున వీరశయనము నొందెను. హతశేషులాతని సోదరులు అరవీటి తిరుమలరాయలు మొదలైనవారు విజయనగరరాజ్యమును సర్వవిధముల నుద్ధరించి రక్షింప ప్రయత్నము చేసిరి కాని వారి కాలముననుండియే విజయనగరసామ్రాజ్యమునకు క్షీణదశ

యారంభము. ఆరవీటి తిరుమలరాయ, రంగరాయ, వేంకటపతి రాయాదులకు తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి ఇలువేల్పు. ఈ కారణమున విజయనగర అగ్రహారదానపత్రములమీఁద 'శ్రీ వేంకటేశ' యనియు. 'శ్రీరామ' యనియు నేర్పడినది వ్రాలు. విజయనగర రాజ్యవైభవ భాగ్యములును తారుమారైనవి. తుళువవంశజులైన కృష్ణదేవరాయాదులనాఁటి ప్రాభవప్రతాపములు మాత్రము విజయనగరమున కంతరించి పోయినవి. విజయనగరప్రతాపభానుఁడు ప్రాయము కొడలి చరమ దశకు వ్రాలిపోయెను.



౫

విజయనగర సామ్రాజ్యము వెలసినది హిందూధర్మసముద్ధరణమునకు. శైవులయినను, వైష్ణవులయినను, స్మార్తులయినను- హిందువులందఱు నొక్కటి. ఇంతియకాదు, జైనబౌద్ధములును హిందూమతమువంటి వే. మతములన్నియు సమానములు; సమాదరణీయములు. ఒకదానికెక్కువయు లేదు; ఒకదానికి తక్కువయు లేదని సర్వమతసమానత్వమును పాటించినవారు విజయనగరాధీశ్వరులు. అంతకు పూర్వము పాలించిన నృపాలురెవ్వరునుగూడ ఈవిధమయిన సర్వమతసమానత నిట్లు వ్రతదీక్షగ బాటించినవారుకారు. విజయనగర సామ్రాజ్యము శతాబ్దుల

తరబడి విలసిల్లుట కీ వ్రతదీక్షయె ప్రధానకారణము. ఇట్లనుట వలన విజయనగరరాజ్యమున మతవైషమ్యములు లేవనికాని, మతకలహములు జనింపనేలేదని కాని భావింపరాదు. అట్టి వైషమ్యము లున్నను, అట్టికలహములు జనించినను వెంటనే విజయనగరాధిపతులు జోక్యముకలిగించుకొని కలహ కలుషితములయిన మతములకు మైత్రి చేకూర్చి వానిని శుభ్రస్నిగ్ధములుగ నొనరించుచువచ్చిరి. హరిహరరాయలకు పిదప విజయనగర రత్నసింహాసనము నధిష్ఠించినపూర్వ పశ్చిమసముద్రాధీశ్వర శ్రీ బుక్క రాయ మహారాయల సర్వమత సంవర్ధనదీక్ష చరిత్ర యెఱుఁగనిది గనుకనా ? బుక్కరాయలు పరిపాలించుచుండినకాలమున వైష్ణవులకును జైనులకును వైషమ్యము లొదవి విభేదములుకలిగి తుదకు కలహముగ పరిణమించినవి. వెంటనే రాయలవారు ఉభయ మతములవారిని పిలువనంపించి, 'జైనవైష్ణవదర్శనములు రెం డును సమానయోగ్యత గలపి; వైష్ణవులవలన జైనులకు, జైనధర్మమునకు హానికాని, నష్టముకాని సంభవించినచో దానిని వైష్ణవులు తమకు సంభవించిన హానిగను, నష్టముగనే భావింపవలెను. వైష్ణవము సోదరమతమయిన జైనమును మిత్రభావముతోఁ జూచి యాదరింపవలె' నని చెప్పి యా యుభయమతములనాయకులకును చేతులుకలిపి సఖ్యము నొడఁగూర్చెనఁట ! అపూర్వముకదా బుక్కరాయమహా రాయల సర్వమతసామరస్యాకాంక్ష ! అశోకవర్ధనునియనంతర మున సర్వమతములును సమానముగ వర్ధిల్లవలెనను ఆవేద నను, సర్వమతములయెడలను సమానమయిన యనురాగమును

గనబరచిన రాజన్యుఁడు—ఈ బుక్కరాయలు తక్క—మఱి యొకఁడు కనఁబడుట కష్టము. విజయనగరసామ్రాజ్యమున కేతెంచి యచ్చటి స్థితిగతులను స్వయముగాఁబరిశీలించి చూచిన 'బేరాస్' అను విదేశీయుఁడు ఏ మతస్థుఁడైనను తన మత విశ్వాసముల కనుగుణముగ ఈ రాజ్యమున స్వేచ్ఛగ బ్రతుకవచ్చునని యీ విధమున వ్రాసి యున్నాఁడు.

"The king allows such freedom that ever man may come and go and live according to his own creed without suffering any annoyance and without inquiring whether he is a Christian, Jew, Moor or Heathen. Great equity and justice is observed by all."

ఆమధ్యయుగమున యూరోపుఖండమున మతాచార్యులు ముద్రవేసిన సిద్ధాంతములను, విశ్వాసములనే కాని తదన్యములను ప్రతిపాదించినను, ఆదరించినను జను లెట్టి క్రూరమారణహింసలకుఁ బాలుకావలసివచ్చెడిదో యూరోపు మధ్యయుగచరిత్రపాఠకులకుఁ దెలియనిది కాదు. అట్టివారిని స్వదేశముననుండి వెడలగొట్టుట, బ్రతికియుండగనే తగుల బెట్టుట—ఒక్కటా, ఇట్టిదారుణకృత్యములు, మతము పేరిట నెన్నెన్ని జరిగినవి! అట్టికాలమున ఈ దక్షిణాపథమున అంతటి మతసహనమునుజూపి, సర్వమతములు సమానమని బోధించి భిన్న మతములవారికిమైత్రిచేకూర్చుటకు పాలుపడిన విజయనగరాధీశులు మనకు వంద్యులుకదా !

మధ్యయుగమునాఁటి రాజ్యములన్నిటిలో ఈ విధ మయిన ఉదారాశయములతోను, ఉన్నతాదర్శములతోను

వెలసిన విజయనగరసామ్రాజ్యమే ఎంతో గొప్పది. అప్పటి మిగిలిన ఏ రాజ్యములకు నింతటి సౌందర్యములును లేవు; ఆశయ ములును లేవు. కట్టతెగిన ప్రవాహమువలె దక్షిణదేశమును ముంచివేయ వచ్చుచుండిన ఇస్లాముమతవాహిని ఉద్ధతిని గమ నించి ఆంధ్రులు, కర్ణాటులు, తమిళులు, ఒకరేమిటి, దక్షిణా పథమునందలి యన్నిజాతుల వారును తమజాతివిభేదములను, మతసంప్రదాయవిభేదములను మాఱచి పరస్పరము సహా కారము కావించుకొని, తమ ప్రజ్ఞాప్రతిభా విశేషముల నుప యోగించి, తమ శక్తియుక్తుల నన్నిటిని ధారవోసి సృష్టించిన రాజ్యము విజయనగరము. వీరు కన్నడులు, వీరు తెలుఁగులు, వీరు తమిళులన్న జాతీయాహంకారవివేకవిభేదముల కే మెడము లేనినాఁడు సృష్టించిన రాజ్యమిది. నాఁడు వారందఱును పరి గణితులయినది హిందువులుగమాత్రమే. వారిది హిందూ మతము. మతస్థాపన మనుమిషతో మహమ్మదీయులు దక్షి ణాదికి చొచ్చుకొనివచ్చి రాజ్యమును విస్తరింపఁజేసికొనఁ బ్రయత్నించినారు. మతసంరక్షణమును పేరుతోనే హిందువులు తమ స్వేచ్ఛాస్వాతంత్ర్యములను, రాజ్యమును నిలుపుకొన కంకణబద్ధులయి నిలిచినారు. నాఁటి ప్రయత్న మంతయు ఇస్లామువారినుండి హిందూమతము విధ్వస్తము కాకుండ, హిందూజాతి నామమాత్రావశిష్టము కాకుండఁ గాపాడుటకే. మతముతోపాటు జాతిచచ్చుటా? జీవించుటా యన్న దేనాఁటి ప్రశ్న. ఇందునిమిత్త మానాఁడు ఏజాతివారు కానీ, ఏమతము వారు కానీ, హిందువయిన 'ప్రతివాఁడు'ను కాసె కట్టి కోక చుట్టి, కత్తి పట్టి విజయనగరాధీశుని ముత్యాలవెల్ల గొడుగు

నీడను పరిచినారు. ఈ విధమున దిశలు మారుమ్రోఁగిన యా ప్రశ్నకు నాఁటి హిందువులు పేరుగా నిలిచి విజయనగర రాజ్యమును వెలయించి, విజయధ్వానము సేసి ప్రత్యుత్తర మిచ్చినారు. విజయనగరము తుంగభద్రకు దక్షిణమునఁగల దేశమున కాలపురుషుఁడు మలచిన కడపటి సామ్రాజ్యమే, కాదు. కడపటి హిందూమహాసామ్రాజ్యము నదియే. అది మధ్యయుగదక్షిణాపథము హిందూధర్మమునకు కట్టిన పట్టము; దక్షిణదేశీయులు దానిని పూజించి పట్టిన మంగళనీరాజనము. హిందువుల ప్రతిభకు, హిందువుల ప్రజ్ఞకు, హిందువుల శౌర్య సాహసోత్సాహములకు నిదానమయిన సామ్రాజ్య మది. ఆసేతు హిమాచలముగల హిందూదేశమున వేలకొలఁది సంవత్సరములుగ జరుగుచువచ్చిన విమత, విజాతీయ సంఘర్షణములు కారణముగఁ బొనుగువడుచుండిన, సన్నగిలుచుండిన హిందూదీపకళికకడపటి దీప్తిప్రకాశములలో నొకటి విజయనగరసామ్రాజ్యము.

విజయనగరాధీశ్వరులపరిపాలనమున దేశమత్యంతౌన్నత్యమును పొందినది. కళలు వర్ధిల్లినవి; శాస్త్రసంపద పెంపొందినది; వేదశాస్త్రాభిరతి హెచ్చినది; కులములు [illegible] విరాజిల్లినవి; ప్రజలు తెలివిమీఱినారు; వర్తకవ్యాపారము హెచ్చినది; చీనాదేశమునుండి పోర్చుగలు దేశమువఱకు వర్తకపుటోడలు పరుగులు తీసినవి; భోగభాగ్యవైభవము లతిశయించినవి. ధర్మమునెడ నభిమానమును, సత్యమునెడ నాదరమును కుదురుకొనినది,

"Strict justice and truth are observed towards all by the Governors of the country."
అని బేరాస్‌ను,

"This country is so well populated that is impossible in a reasonable space to convey an idea : of it."
అని అబ్దుర్ రజాక్‌ను వ్రాసియున్నారు. దాని వైభవోన్నతులనుగుఱించి వేఱే మనము వర్ణించుట యెందుకు?

విజయనగరసామ్రాజ్యనిర్మాణముతో దక్షిణాపథమున హిందువునకు మరల ఉత్పత్తి పుట్టినది. హిందువన్న గౌరవము బలిసినది; హిందూమతము గణనీయమయినది. విజయనగరసామ్రాజ్యము హిందువుల దాది; హిందువుల యప్రతిమానశౌర్యదీప్తి; అకుంఠితకార్యదీక్ష; అసమాన ఆత్మవిశ్వాసప్రకటనము; అతులమయిన ధర్మాభినిరతి; హిందువుల యంతిమాశయము. శ్రీ విద్యారణ్యశ్రీపాదులవారు ఆ విజయనగర సామ్రాజ్యనిర్మాణమునకు పూనుకొని హిందువు జీవితమునకు, కార్యదీక్షకు వెలకట్టినారు. శ్రీపాదులా సామ్రాజ్యనిర్మాణమునకు పునాదిరాయి వేసిన ముహూర్తము హిందూజాతికి శుభోదయమయినది; విజయనగర సామ్రాజ్యసంస్మరణమున స్వేచ్ఛ, స్వాతంత్ర్యము, ధర్మాభిరతి, కార్యదీక్ష, త్యాగము, ఐకమత్యము, సత్యప్రియత్వము అనురంగులింద్రచాపమునవలె మనోహరములయి, కనుపించుచు మెఱయుచుండఁగలవు.

కూచిపూడి భాగవతులు

విద్వాన్ దివాకర్ల రామమూర్తి ఎం. ఏ.

ప్రాచీనాంధ్రనాట్యము పుట్టినిల్లు కూచిపూడి

౧

కూచిపూడి చిన్నగ్రామము. బందరునకుఁ బది లేక పండ్రెండుమైళ్ళ దూరమున నున్నది. ఇప్పటికిని లౌకిక వ్యవహారములు చక్క దిద్దుకొనుటకై యూరివారు మచిలీ పట్టణము రావలసినదే. అగ్రహారికులగు బ్రాహ్మణులు విశేషముగా నుండుటచేతఁ దీనినే కూచిపూడి యగ్రహార మందురు. ఈయగ్రహారమునకు దగ్గఱగా నెనిమిదిమైళ్ళ దూరమునఁ గృష్ణాస్రవంతి ప్రవహించుచుండును. వారి కళోపాసనకాధార మీ కృష్ణామధుతోయము. కృష్ణవేణీ స్రవంత్యాగతమందవాయువులు వారి గళమందున్న జీరలకు విరోధులు. కృష్ణాపులినసీమములలో వారు గానమును సాధింతు రని వినుకలి.

అగ్రహారము చిన్నదియుఁ గాదు; పెద్దదియుఁ గాదు; సామాన్యమగు విస్తీర్ణముగలది. రాజవీథి కిరుప్రక్కలను నెత్తగు వేదికలు గృహపురోభాగమ్ములందుండును. ఉదయమునఁ

"Strict justice and truth are observed towards all by the Governors of the country."
అని బేరాస్‌ను,

"This country is so well populated that is impossible in a reasonable space to convey an idea : of it."
అని అబ్దుర్ రజ్జాక్‌ను వ్రాసియున్నారు. దాని వైభవోన్నతులనుగుఱించి వేఱే మనము వర్ణించుట యెందుకు?

విజయనగరసామ్రాజ్యనిర్మాణముతో దక్షిణాపథమున హిందువునకు మరల ఉచ్ఛ్వాసము పుట్టినది. హిందువన్న గౌరవము బలిసినది; హిందూమతము గణనీయమయినది. విజయనగరసామ్రాజ్యము హిందువుల దాడి; హిందువుల యప్రతిమానశౌర్యదీప్తి; అకుంఠితకార్యదీక్ష; అసమాన ఆత్మవిశ్వాస ప్రకటనము; అతులమయిన ధర్మాభినిరతి; హిందువుల యంతిమాశయము. శ్రీ విద్యారణ్యశ్రీపాదులవారు ఆ విజయనగర సామ్రాజ్యనిర్మాణమునకు పూనుకొని హిందువు జీవితమునకు, కార్యదీక్షకు వెలకట్టినారు. శ్రీపాదులా సామ్రాజ్యనిర్మాణమునకు పునాదిరాయి వేసిన ముహూర్తము హిందూజాతికి శుభోదర్కమయినది; విజయనగర సామ్రాజ్యసంస్మరణమున స్వేచ్ఛ, స్వాతంత్ర్యము, ధర్మాభిరతి, కార్యదీక్ష, త్యాగము, ఐకమత్యము, సత్యప్రియత్వము అనురంగులింద్రచాపమునవలె మనోహరములయి, కనుపించుచు మెఱయుచుండగలవు.



కూచిపూఁడి భాగవతులు

విద్వాన్ దివాకర్ల రామమూర్తి ఎం. ఏ.

ప్రాచీనాంధ్రనాట్యము పుట్టినిల్లు కూచిపూఁడి

౧

కూచిపూఁడి చిన్నగ్రామము. బందరునకుఁ బది లేక పండ్రెండుమైళ్ళ దూరమున నున్నది. ఇప్పటికిని లౌకిక వ్యవహారములు చక్క దిద్దుకొనుట కీయూరివారు మచిలీపట్టణము రావలసినదే. అగ్రహారికులగు బ్రాహ్మణులు విశేషముగా నుండుటచేతఁ దీనినే కూచిపూడి యగ్రహార మందురు. ఈయగ్రహారమునకు దగ్గఱగా నెనిమిదిమైళ్ళ దూరమునఁ గృష్ణాస్రవంతి ప్రవహించుచుండును. వారి కళోపాసనకాధార మీ కృష్ణామధుతోయము. కృష్ణవేణీస్రవంత్యాగతమందవాయువులు వారి గళమందున్న జీరలకు విరోధులు. కృష్ణాపులినసీమములలో వారు గానమును సాధింతురని వినుకలి.

అగ్రహారము చిన్నదియుఁ గాదు; పెద్దదియుఁ గాదు; సామాన్యమగు విస్తీర్ణముగలది. రాజవీథి కిరుప్రక్కలను నెత్తగు వేదికలు గృహపూర్వభాగములందుండును. ఉదయమునఁ

గళ్లాపుఁజల్లి ముగ్గిడిన తరువాత నాగృహాపురోభాగములు సరస్వతీవిహారసదనములవలెఁ దోఁచును. వేకువయందు గురువులు శిష్యులకు గృహప్రాంగణములందలి యున్నతవేదికల మీఁద నుపవిష్టులై పాఠములు చెప్పుచుందురు. ఎప్పుడు చూచినను నా గ్రామమునం దేదో యొకమూల సంగీతము వీనులఁబడును. సాయంసమయములందు సూర్యారుణకిరణము లేటవాలుగాఁ బడుచుండఁ జల్లనిగాలి కృష్ణానదినుండి గ్రామముమీఁదకు విహరించుచున్నప్పు డాగ్రామ వీథుల యందు నడచిన గాంధర్వలోకములో విహరించు నట్లనిపించు నని యా యూరివారు పలుకుదురు. జన్మభూమి స్వర్గము కన్న నెక్కు డానందహేతువన్న విషయము వారల నట్లని పించినదనుటకు వీలుండను. ఎచ్చటచూచినను గిన్నెరవలెఁ గోకిలస్వరములతో విద్యార్థులు పాడుచుందురు. ఇది వారి కుగ్గుపాలతోఁ బెట్టినవిద్య.

అగ్రహారికులు ప్రాచీనశిష్ట వ్యవహారభాష మాట్లాడు దురు. 'ఏమంఛారు' ఇత్యాదిపదములు వారుపయోగింతురు. 'అటువంటివిన్ని – ఇటువంటివిన్ని ' అను 'టిన్నులు' వారి సంభా షణలో దొరలును. ఛాందసకీతిని వారు మాటాడుదురు. అందఱును కొద్దిగనో గొప్పగనో సంస్కృత వాసన చవి చూచినవారే!

అగ్రహారమునందు బ్రాహ్మణులొక్కరే కాపురములు లేరు. ఇతరవర్ణముల వారును నున్నారు. కాని బ్రాహ్మణుల గృహసంఖ్య విరివి, ఆఱు నెలలునవహా వాసముచేసినవారు వీరగుదు

రన్న సామెతప్రకారము బ్రాహ్మణ సేవాపరాయణులగు వారియందుఁగూడ సంగీతము లయించినది. వారభినయ క్రమ శిక్షనొందకున్నను వాసనయంటి సామాన్యముగాఁ బాడఁ గలరు. అభినయముచేయగలరు. వారి వాసన కొన్ని సమయ ములందు భాగవతుల కత్యుపయోగముగ నుండును.

నిసర్గముగా సృష్ట్యాదినుండి స్త్రీ ప్రకృతి సునిశిత మయినది. పురుష ప్రకృతికిఁ గార్యవ్యగ్రతావిశేషమున సుని శితత్వము మోటువాఱును. పురుషుని కంఠమునందు స్థాయిభావ ముగు తెలచు మాఱును. స్త్రీగళమందు స్థాయి నిశ్చలముగా నుండి యొగుడుదిగుడులు, ఎత్తుదింపులు లేని శబ్దము జనించును. కూచిపూడిలోనియాఁడువారు పాఠశాలలయందుఁ జదువు కొనినవారుకారు. సంగీతబోధకునియొద్ద నిత్యము గానకళా భ్యాస మొనరించినవారుగారు. అనుక్షణము వారి యిండ్లలో సంగీతము మాఱుమ్రోఁగుటంజేసి వారనుశ్రుతముగా వచ్చిన వంశపారంపర్యముచే సంగీతవిద్యాశ్రితను లగుదురు. వారు 'హార్మోనియము' వాయింపునకు మోసపడరు. ఉచ్చైఃకంఠ ములతో సధ్యాత్మరామాయణ కీర్తనలు ముక్తిప్రదముగా నేర్చుకొందురు; నేర్పుదురు; పారాయణము చేయుదురు. వారు గృహకార్య నిమగ్నులై కాలముగడుపుదురు. వ్రాయను జదువను గల్గుట సకృత్తు. వారిసంగీతము సరసమును హృదయ రంజకమును సనుట యనుభవసిద్ధము.

కూచిపూఁడి గ్రామసస్యకేదారములు కృష్ణానదీవంతీయ్యుదకవర్ధితములు. పంటలదినములలోను, వర్షాకాలమునందును నగ్రహారికులు వ్యవసాయము చేయుదురు. వారాకాలమున నుద్యోగము నాసించలేదు. స్వతంత్రజీవులు. నాటకసంచారము లేని వ్యవధిదినములయందుఁ గర్షకులుగాఁ గాయమును దిట్ట పఱచుకొందురు. కూచిపూఁడివారు కర్షకులు; గాయకులు; అభినయవేత్తలు; విద్వాంసులు.

౨

సిద్ధశాస్త్రి * కూచిపూఁడి భాగవతులకుఁ గులపతి.

కూచిపూఁడివారు నాటకకళోపాసకులయినవిధమును వివరించుగాథ లనేకములువాతావరణమునిండి నెగడుచున్నవి. పుక్కిటిపురాణము లెన్ని యేని కలవు. కాని చరిత్రను బరిశీలించి నచో క్రీ. శ. 1610 సంవత్సరమునాటికే కూచిపూఁడివారి భాగవతములు విరివిగా దక్షిణమున నాదరింపఁబడుచు వచ్చిన వని తేలును. అంతప్రసిద్ధి కానాఁటికి రావలసియున్న యెడలఁ గొన్నివందల సంవత్సరములకుఁబూర్వమే వారు కళోపాసకులుగానుండితీరవలయును. వా రెప్పటివారైన నేమి! వారే నాఁటినుండియో యిప్పటివఱకును గళోపాసకులుగానే

* ఈగాథ పెద్దలనుండి గ్రహింపఁబడినది.

యున్నారు. కూచిపూండివారికిఁ గులపతి సమానుఁడగు సిద్ధ శాస్త్రికథను మనము ప్రథమాంకురముగా గ్రహింపఁదగును.

కూచిపూండిగ్రామములో సిద్ధప్ప యను బ్రాహ్మణ యువకుఁ డుండెడివాఁడు. ఇతనికి విద్యాగంధమంటలేదు. ఇతనితో సోమరితనము చెలిమిచేసినది. గ్రామస్థులందఱినోటను నితనిమాటయే నానుచుండినది.

ఆగ్రామములోనే యింకొక సంపన్నగృహస్థుఁ కలఁడు. ఇతనికొక కూఁతురున్నది. అల్లునికొఱకు దేశదేశములు తిరిగి యా ముసలిబ్రాహ్మణుఁడు విసిగిపోయెను. ఘటన సిద్ధప్పకు నిర్ణీతమైయుండఁగా వేఱొకసంబంధమేల కుదురును. వారి యాచారము ప్రకార మెనిమిదిసంవత్సరములు పిల్లకు నిండక ముందే వివాహముచేయవలయును. కాఁబట్టి చేయునదిలేక యాముసలివాఁడు తనకూఁతురిని సిద్ధప్పచేతిలోఁ బెట్టెను. అందఱామె దురదృష్టమునకుఁ జింతించిరి. సిద్ధప్ప యిప్పుడు ఘోటకబ్రహ్మచారిగాఁడు. వివాహితుఁడు, గృహస్థు. మామ గారు సిద్ధప్పను జేరఁదీసి "విద్యావిహీనఃపశుః" అనుసూత్రము చెవికెక్కించిరి. ఆబాలికనోము మంచిది. ఆమె మంచిపూవులనేనాఁడో వరలక్ష్మీదేవిని బూజించినది. సిద్ధప్ప మనస్సు బోధనారజ్జువులఁ దగుల్కొనినది. కృష్ణదాఁటి విద్యార్థిగా నెక్కడికో పయనమయ్యెను.

మాధుకరము సిద్ధప్పకు నిర్విఘ్నముగఁ గొనసాగినది. మూలమాశ్రయించిన భక్తునకువిద్యాకల్పకము శాస్త్రపుష్ప

ముల రాల్చినది. సిద్దప్ప కల్పకవివిస్స్ఫోటములయిన శాస్త్ర పుష్పములచేఁ దన్నలంకరించుకొన్నాఁడు. బహుతరవిద్యార్థుల సాంగత్యము వేదాభ్యసనము చేయించినది. విద్వత్ప్రభువులు శిష్యునకుఁ గావ్యదానముచేసి స్వధనమును వృద్ధిచేసికొనిరి. సిద్దప్పవిద్యాధనమును బెంపొందఁజేసికొనెను. ఇప్పుడు సిద్దప్ప కూచిపూఁడివీథులం దిరుగు సోమరి గాఁడు. పండితసభాస్థల పూజితుఁడు; విద్వదవతంసుఁడు; సిద్ధశాస్త్రి; పండితారాధ్యుఁడు.

ఇతనికి గృహచింత గలిగినది. గురుపాదుల సెలవు గైకొని యింటికిమరలినాఁడు.

అది శ్రావణమాసము. నీరు తటములరాసి కోసినది. నిర్మలముగా నిండుచూలాలివలెఁ గృష్ణానది ప్రవహించు చున్నది. సిద్ధశాస్త్రి కృష్ణానదిని జూచినాఁడు. తన గ్రామ మందలి నటరాజు ధ్వజస్తంభమునుజూచి యమితానందము ననుభవించినాఁడు. అప్పుడే చీఁకటులు గ్రమ్ముచున్నవి. నక్షత్రము లొకటొకటి సిద్ధశాస్త్రి యూహలవలెఁ దలసూపినవి. క్షణములోనింటికిఁబోయి చేరవలయునని యాతని మనస్సు ముందునకు గంతులు వైచినది. మధ్యన నురుగులు గ్రక్కుచు బుసగొట్టు కాలభుజంగమువలె నిగనిగలాడి పాఱుచున్నది కృష్ణానది., కనుచూపుమేరలో మహాసౌఖ్యమున్నది. ఏమి

లాభము! ఉట్టిలో నమృతభాండమున్నది. ఆ యుట్టి త్రాచు లతో నిండినది. ఆలోచించినాఁడు. అంగవస్త్రమును మొలకు బిగించి నది కడ్డముగా దుమికి యద్దరికిఁబోవఁ గడంగినాఁడు. ఆతని యాతురత యంతటి సాహసమునకు నతనిని దింపినది.

నదీమధ్యమునకుఁ బోయినాఁడు. క్రింద కాళ్ళకుభూమి తగులుట మానినది. అప్పుడే యాయాస మధికమయినది. ముందునకుఁబోలేఁడు; వెనుకకు మఱలలేఁడు. కొన్ని క్షణము లలో నాతని కూపిరియాడి మీఁద తేలునా యనునంతటి యవస్థవచ్చినది. జీవించుట మర్లభమని నిరాశఁజెంది, తుది కాలమున సర్వవిషయ పరిత్యాగ మొనరించి "పాహి నారా యణా" యని దేవుని స్మరణచేసినాఁడు. అంతలో దైవవశ మున నుత్తుంగోర్మి యొకటి హఠాత్తుగా నాతని నొడ్డునకు విసరినది. "బ్రతుకు జీవుఁడా" యనుకొని గ్రామములోనికి సిద్ధశాస్త్రి చేరినాఁడు.

శ్వశురగృహములో యుక్తవయస్సువచ్చిన సిద్ధశాస్త్రి భార్య ప్రత్యహ మెప్పుడెప్పుడనుచుఁ గాకికి బలిశ్న వేయుచుఁ గాలము పుచ్చుచున్నది. సిద్ధశాస్త్రి మామగారింటికిఁ జేరెను. వృద్ధదంపతులు విద్యాలంకృతుఁడగు నల్లునిఁజూచి మురిసి ముచ్చటపడినారు. సిద్ధశాస్త్రిభార్య యీ దినమునఁ గాకి యఱచి గంతిడిన దిందుల కేమో యని పైకి కనఁబడని సంతో షమును బొందినది.

మఱునాఁడు సిద్ధప్ప యా మహాసాధ్వి ముఖకమలములో యోగినీచిహ్నాలు గుర్తించెను. సిద్ధశాస్త్రి సర్వ విషయ పరిత్యక్తుఁడాయెను. ఆపుణ్యకాలపువధువు యోగిని యాయెను.

శాస్త్రిచరిత్ర తుంటరులత్రుప్పునొందిన నాలుకలలోఁ బడినది. అతనిశృంగార మంతర్హితం బయినది. పై కుబుక లేదు. కృష్ణానదీమధ్యమున నాతఁడొందిన తురీయాశ్రమము జ్ఞప్తికి వచ్చినది. సర్వశాస్త్రవేత్త సన్యాసాశ్రమమునుస్వీకరించెను. శృంగారమంతయు నతనిలోఁ గుదింపఁ బడినది. పరమభాగవతకళ యతనిలోఁ దొంగిచూచినది. ఆతనివర్తనములోఁ జిందులాడినది వైరాగ్యము ఆతనిమాటలు శాస్త్రములకెత్తు ఆతఁడు భగవత్సాక్షాత్కార్యదర్శి. శాస్త్రబ్రహ్మ.

కొందఱు పండితులు విద్వత్తుగలిగిన వారయినను వారి యొద్దకు శిష్యులు విద్యార్థులై రారు. కొందఱు స్వల్పజ్ఞులయినను వారిచుట్టును తేనెపట్టుచుట్టును తేంట్లుమూఁగినట్లు శిష్యులు కావ్యపాఠములకొఱకు మూఁగెదరు. ఈ తారతమ్య మాయా పండితుల ముఖవర్చస్సులలో నుండును. కొందఱివదనము లాకర్షించును. ఆ యదృష్టము నోఁచికొనినది సిద్ధశాస్త్రివదనము. ఆతనిచుట్టు శిష్యులు పాఠములకొఱకు మూఁగినారు. సిద్ధశాస్త్రి శాస్త్రపరిమళము వార్తల నాకర్షించినది.

సిద్ధశాస్త్రి శిష్యులకుఁ గానవ్యవేదపారములతో పాటు భరతశాస్త్ర ముపదేశించెను. ఆంగికాభినయములు వారలచే నభినయింపఁజేసి చూచి యానందించెను. శిష్యులలోఁ గొందఱిని గానకళాసరస్వతులుగాఁ జేసెను. నూతనకళను సృష్టించినాఁడు. ఆతఁ డానాఁడు నాటిన కళాబీజములు మొలిచి పెద్దవైనవి.. ఆతఁ డనుశాసించిన విధముగా నావిద్య లాయూరిబిడ్డల కుగ్గుతో బెట్టినవైనవి. ఆతనియాత్మ సంతోషించినది.

సిద్ధశాస్త్రిలో నిముడ్చుకొన్న శృంగార మేమైనది? ఆతనితో లయమొందలేదు. ఆతఁడు తన శృంగారమంతటిని భామకలాపమందుఁ గరగించిపోసి రూపసృష్టి కావించినాఁడు. దీనినే గొల్లభామవేష మందురు పామరజనము. ఇది శృంగార విషయమయిన గ్రంథము. అభినయమందుఁ జూడఁదగినది. ఇతని శృంగారంపుఁ బాట ననుభవించినవాఁడు సత్యభామతోఁ బలుమాఱ్లు నయగారాలాడి బుగ్గపోటులుతిన్న శ్రీకృష్ణమూర్తి. సిద్ధప్పకు హృదయభారము తగ్గినది. విధ్యుక్తము ముగిసినది. భరతమునితోఁ దుల్యమయిన గౌరవపదము దొరకినది. యోగసమాధినుండి యాతఁడు సిద్ధినొందినాఁడు.

— —

3

కూచిపూడివారి సంగీతము-నృత్యము.

సంగీతము లలితకళలలో నొకటి. కవిత్వము, చిత్రరచన లతో సమానమగు స్థానము సంగీతముగూడ సంపాదించినది. కవిత్వము భాషాసంస్కారుల నానందపరవశులఁ జేయును. చక్కఁగా మధురముగు గళమెత్తి పాడఁబడిన సంగీతము, చెవులుగల్గినవారల నందఱను దన్మయులఁ జేయును. శ్రోతల తల త్రిప్పు లధికమగును. 'ఓహో' లు రవళించును. ఈ యంశమునఁ గవిత్వము సంగీతమునకు వెనుకఁబడిన దన వచ్చును. సంగీతము సర్వజన హృదయాకర్షకమగు లలితకళ.

సప్తస్వరసమ్మేళనము సంగీతము. నిర్వాతప్రదేశమున శబ్దము ప్రయాణము సాగింపదు. గాలిలోఁ గదలింపఁబడిన చిన్న వాయుతరంగముల వలన శబ్దముత్పన్నమగును. ధ్వని తరంగములు చెవులందాఁకి కదలింపఁబడిన కదలికలకనుగుణముగు ధ్వని కలుగును. ఆ ధ్వనిని మనము మాటగా వింటుము. సంగీతమునకాది "ఓం" ప్రణవ మందురు. ప్రణవనాదము కొన్ని స్వరములకూడిక. స్వరములు వాయుచలనము వలనఁ గాని జనింపవు. స్వరములు ముఖమునుండి వదలు గాలుల హెచ్చుతగ్గులపై నాధారపడియుండును. వాయు విస్తీర్ణమున హృద్యమగు ధ్వనులు గలుగుటకే సన్నాయిపాంబకాండ్రు వ్రేళ్ళతో రంధ్రముల మూయుచును తెఱచుచును. హార్మోనియము మీఁద మీటలద్దుచు నొక్కుదురు. పినాకవాయిద్యము

లందు చేతులను పైకి క్రిందికిఁ దిఁగలపై నటిపింతురు. ఇది శాస్త్ర సమ్మతము.

కొన్ని కొన్ని స్వరసమ్మేళనములు శ్రవణములకు సుభగములగును. ఆస్వరసమ్మేళనములను రాగములందురు. స్వరమిశ్రభేదముల ననుసరించి రాగములు మారును. రాగములు మారినచోఁ గలుగు ధ్వనితారతమ్య మందఱెఱిఁగినదియే! సంగీతశాస్త్రానుసారముగా సంగీతమభ్యసించుట కష్టసాధ్యమగుపని. కంఠము మధురముగాఁ బలికినంతమాత్రమున నది శాస్త్రసమ్మతమైన సంగీతము గాదు. శాస్త్రపరిచయముగల విద్వాంసులే గానసభలయందుఁ బాడుదురు. శ్రీయుతులు హరినాగభూషణము, ఆదిభట్ల నారాయణ దాసు గార్లభ్యసించి యాంధ్రుల ముంచెత్తిన గానము శాస్త్రసమ్మతము.

కూచిపూడివారి కంఠములనుండి యశాస్త్రీయములగు స్వరములు రావు. వారిమధురకంఠములందుఁ దియ్యని కిన్నరగానములు ధ్వనించును. శాస్త్రవిచారణ వచ్చినచో వారు వెనుకఁ బడని పాండిత్య సముద్రులు. వారిశాస్త్ర పద్ధతి యాధునికులకుఁ దలనొప్పి కల్గించును. ఇదివారి దౌర్భాగ్యము. అల్లిబిల్లి కూనరాగములు వినఁ, జెవికోసికొను వారికి శాస్త్రబద్ధ సంగీతమేల రుచించును! "గొల్లభామ డబ్బా" పాలరుచి నెఱిఁగిన పిల్లలకు గంగిగోవుపాలేలరుచించును!

'భారతి' మాసపత్రికయందలి త్రివర్ణచిత్రములందు చైత్రశ్రావణే త్యాదినామములతోఁ జిత్రములు ప్రచురింపఁ బడుచున్నవి. ఆభావ చిత్రములట్లేలయుండవలయును? పూర్వ కాలచిత్రకళా విశేషములసయా సమాధానము. * చిత్రస్వరూప మట్లెందు కుండవలయును? పూర్వులు మాత్రము హృదయాకర్షకములగు చిత్రకళల నభ్యసింపలేదా? చూచి నంతఁ గనుఱెప్పలు మూఁతవడని చిత్రములు ప్రాచీన జిత్ర లేఖనములం దెన్నియున్నవి?

చిత్రకారుని భావముకొఱకు వెదకులాడు వా రరుదు. ఆతఁ డనుభవించి చింతనఁజేసి, యన్యదుర్లభమైన యొకదివ్య సమాధినుండి రచించిన చిత్రములివి. ఆ చిత్రమును రచించు టకా చిత్రకారునకుఁ గొన్నిమాసములైనను పట్టియుండును. మనము పుట త్రిప్పుటయేకాని కొన్నిక్షణములనై నఁబరిశీలనా దృక్కుల నాచిత్రపటమున నిగిడింపము. అది కళాతపస్వు లకుఁ జెల్లినది; కళోపాసకులకుఁ దగినది.

సంగీతశాస్త్రపారంగతుఁడైన విద్వాంసుఁడు మంద్ర స్వరమున గగనము మాఱ్మ్రోయఁబాడిన మేఘసంచారములేని యాకాశమున మేఘములు దట్టముగఁబట్టి వర్షము కురియునని చెప్పుట వినియుందురు. ఇది యతిశయోక్తి కానేరదు. సంగీత మునకు హృదయములు గరగుటకాదు; శిలలు ద్రవించును. ప్రకృతికిని సంగీతమునకు నొకానొక బాంధవ్యమున్నది. ఒకొ్క-

* కాశీనాథుని చిత్రములు: "భారతి" చూడుడు.

క్క రాగ మొక్కొక్క స్వరమున శాస్త్రరీతిని బాడిన ప్రకృతి తార్కాణలగును. అట్టి ప్రకృతిలోని మార్పు లాచిత్రములందు నిబిడీకృతములు. ఆయా రాగములు చిత్రములకు దిగువ నుదాహరింపఁబడి యుండును. కొన్నికొన్ని చిత్రముల దిగువ భాగమున నాయాగీతికలుకూడ వ్రాయఁబడినవి. శాస్త్రబద్ధముగా సంగీతము నభ్యసించి మేళవించి కూచిపూఁడివారు శాస్త్ర ప్రకృతిలో మార్పొనఁగూర్పఁగలరు. తలలు వ్రేలాడ వేసిన పచ్చిక మొలకలను నిగిడింపఁగలరు.♦ నీరున్నవైపునకుఁ దలలు చూపిన లతాసంతానములఁ దమ మధుర గానాలాపనమునఁ దమ దిక్కు త్రిప్పుకొనఁగలరు. వారి జీవనమా శాస్త్రవిచారణమీఁదనే యాశాభవనము నిర్మించికొని యున్నది.

నృత్యమున కధిదేవత నటరాజు. ప్రళయాంతములో శివస్వామి నర్తించు వేళఁ జేతిలో ధరించు డొక్కనుండి ప్రణవ శబ్దముత్పన్నమైనది —ఆమూర్తి నాట్యములోనుండి నృత్యము జననమైనదని కొందఱి మతము. మృదంగనాదమునకు నృత్యమునకు దగ్గఱ బాంధవ్య మున్నది. సివమెత్తిన గణాచారి సైతము డోలుపై దెబ్బపడినపుడు కాని నృత్యము, వాయింపునకుఁ దగినరీతి చిందులు, ప్రారంభింపఁడు. వివిధములగు

♦ చెట్లు సంగీతముచే నాకృష్టములని ప్రత్యక్షప్రయోగముల వృక్షశాస్త్రజ్ఞులు రుజువుచేసిరి. కృష్ణక్రీడాచిత్రములందు గోవులు, హంసలు, నెమిళ్లు, గానాకృష్టములట్లు చిత్రింపఁబడుటయు నిందులకే.

మద్దెలవరుస లున్నవి. దరువున కొక్కొక్క నృత్యము చేయు
దురావిద్యావిదులు. ఆ మృదంగపువరుస లుచ్చరించుట
తోడనే శరీరము తన్నుఁ దా మఱచిపోవును. మద్దెలకు గంగి
రెద్దులు సహితము నృత్యము సలుపుట నిప్పటియందుఁ బ్రత్య
క్షము. మృదంగనాదమునకుఁ దాళముల చప్పుళ్ళు కలిసిన
నభినయము, నృత్యము, గీతము నొందఁగా, ఆ సజీవనృత్యము
నారాధించిన నటరాజమూర్తులు కూచిపూడివారు. వారి
తాళము లెక్కడ దొరకునో గాని కుంభకర్ణుని నిద్రనుండి
మేల్కొలుపునంతటి ధ్వని నిచ్చును. వారు మృదంగవాద్యము
కొట్టిన మొగముపై నానారవడకు. వారావిద్యయందుఁ
గొందఱకుఁ గ్రమశిక్ష నొసఁగెదరు. మద్దెలవరుసల నుచ్చై
స్స్వరమున నుచ్చరించుచుఁ దాళలయయుక్తముగా నర్తనము
సలిపిన, పదునాలుగు సంవత్సరములు నాట్యములు నేర్చు
కొనిన విద్యావంతులగు కళాస్త్రీలు సైతము వారిముందు
తమ పాండిత్యమునకుఁ జిన్నపుచ్చుకొందురు. ఇట్టి నృత్యము,
పాడెడు గీతిక ననుసరించి యొకానొక మూర్తిని ద్రష్టల
హృదయములందుఁ బ్రతిబింబింపఁ జేయును. ఆ మూర్తి యెదు
రుగా నభినయములో గోచరించును. ఇప్పుడు ప్రేక్షకులు రస
గ్రహాణులైనచో నొక యున్నతస్థానము నధిష్ఠింతురు. శరీర
ముపై బట్ట మఱచెదరు అప్పుడే కళకు సార్థకత; నర్తకులకు,
గాయకులకుఁ దృప్తి. అది కళానైపుణ్యమొక్క వేయియేండ్ల
ఫలితము. కూచిపూడివారి నృత్యము లెట్టి యున్నతాభిప్రాయ
శోభితము. కూచిపూడివారి నాట్యసరణి యావేశ మట్టిది; కళా

ప్రతిమ యట్టిది. ఆ నాట్యసతి యుగ్గుపాలతో నేర్చిన లలితకళ యిది. ఇది కూచిపూడివారలకు జన్మస్వామ్యము.

౪

ఆచారములు — కష్టగాథలు.

కూచిపూడి భాగవతులు సత్తమజాతి బ్రాహ్మణులు; వైదికాచారసంపన్నులు; అనుదినము స్నానసంధ్యాద్యనుష్ఠానముల నిర్వర్తించుకొను నాచారనియమములు గలవారు. కూచిపూడి అగ్రహారములలో వేదము చదువుకొనిన యవధానులు గూడఁ గలరు శాస్త్రికులు, ఉపనిషద్భాష్య వేత్తలును గూడఁ గలరు. వీరిలోఁ గొందఱకు నాటకములు జీవనోపాధులు గాకున్నను, కొద్దిగనో గొప్పగనో నారందఱును సంగీతమునందును నాట్యాభినయములయందుఁ బ్రవేశమార్జించుకొనినవారే.

అగ్రహారికు లంబికాపూజ చేయుదురు. ప్రతిదినము వారు గ్రామాంతరస్థిత సత్యరాజాలయములోనికి దేవదర్శనార్థముపోయి సేవించివచ్చు నాచారము గలవారు. సాయంసమయములందు వారా దేవాయతనమున భజనలు సలుపుదురు. ఐక్యకంఠమున మంత్రపుష్పమును పఠింతురు. త్యాగయప్రభుని కృతులు పాడుదురు. అధ్యాత్మరామకీర్తన లాలపింతురు. అంబిక వారి కిష్టదేవత. మాతృకాపీఠమున నేకుమారుఁడుతన

సహజశక్తుల వెడలఁగక్కుచుఁడు! ఉత్సాహపూరితములైన గానములు భూమినుండి గాంధర్వలోకమున కొకసారి శ్రోతలను దీసికొని వదలును. ఆ గానాలాపము లనువినను విను భాగ్యావకాశులు నిజముగా సుకృతులు.

ఈ సాధులోకమున ససహనము విరివి. సాటి పొరుగింటి వాఁడున్నత పదవినందినచోఁ బ్రక్కవాని కన్నులు చిటచిటలాడిపోవును. ఈర్ష్యాజుగుప్స లాతని హృదయమునఁ జెలరేఁగును. ఆతని కృత్రిమసుప్త టూహాలన్నియుఁ బొరుగింటివాని నధఃపతితుని జేయుటకే వినియోగింపఁ బడును. ఇది ప్రత్యక్ష ప్రమాణము. కూచిపూఁడివారి నదిరించి సంగీతసాహిత్యములందు జయమొందిన నటకులును గాయకులునులేరు. వారందఱు పజయవినమ్ర శిరస్కులు; వారు వెలుతురును జూడలేరు. వారిహృదయము తమస్సులో మునుకలిడును. ఆనటకు లను క్షణము వీరిని నాశనముఁజేయ యత్నింతురు. వీరికి క్షుద్ర దేవతోపాసకులగు మంత్రవేత్తలాశ్రయణీయులు. వారి సహాయమున మంత్రప్రయోగముల నుపయోగించి తమ కన్నుగాన్పు నీరు తుడిచికొందురు. మంచి చూచిసహించు గుణము లోకమునుండి పోయినది ఇవి. లోకము రంధ్రాన్వేషణముకొఱకు యత్నించు దినములు.

శ్రీకూచిపూఁడివారు రాజవీధిలో నాటకమాడుచుండ ససూయాపరుల కుటిలు, క్షుద్రమంత్రప్రయోగములు ప్రయుక్తములై ప్రసిద్ధుఁడైన నాయకుని వాగ్బంధనము

చేయును. 'మంత్రప్రయోగముల కిట్టి శక్తియున్నదా! లేదా!" యను విషయము స్థలాంతరమున విమర్శింపఁ దగినది. మంత్రములు బలము లేనివి మాత్రము కావు. నాయకుఁడు నాటకమునకు చుక్కాని. చుక్కాని కదలనిచో ఓడ వేలఁ గదలును? ఇట్టి తుంటరులగు సీర్ష్యాపరుల నణంచుటకుఁ గూచిపూడివారు ప్రయోగముల నేర్చుకొందురు. వారు పెదవి కదలించి ప్రయోగించినచో నాప్రయోగము శ్రీరామబాణము. వీరు యథావిధి మంత్రములకు శాంతిఁ జేయుదురు. కూచిపూడి వారనినఁ బ్రయోగములున్నవనుచుఁ బ్రతికక్షులు సహితము భయంపడి తొలఁగిపోయెదరు. అది వారి కళకు రక్ష. దుర్జనులకు శిక్ష. కూచిపూడి బ్రాహ్మణు లన్యాయముగా నితరులతో గిల్లి కజ్జా తెచ్చుకొనరు. వారు సత్త్వగుణ ప్రధానులును తమోగుణములనుగూడ, వారి దారులలో ముండ్లునాటిన వారలను బ్రాణములతో వదలరు; చాణక్యుని జ్ఞప్తికిఁ దెత్తురు.

ఎంతటి విద్వాంసుఁడైనను గూచిపూడి పాటిదిబ్బ మీఁద జనన మొందిన తిర్వాత ముక్కు, చెవులు కుట్టించుకొని తీరవలయునను నాచార మిప్పటికిని ననుసరింపఁ బడుచున్నది. జీవనోపాధి గణించుకొనుటకు నాటకాదులు సదా వృత్తిగా లేనివారు సహితము వారి జీవితప్రారంభమున నొక్క పర్యాయమైనను నటరాజస్వామి యుత్సవములో గజ్జెకట్టి నర్తింపవలయు నందురు.

కూచిపూడివారు వంశపారంపర్యములగు నాచారముల నత్యాదరణతో నిలబెట్టుకొనుటకుఁ బ్రయత్నింతురు. వారు గ్రామాంతర మరిగినను వారి సిద్ధుల కాటంక మాపాదించు కొనుట కిష్టపడరు.

సంగీతము, నృత్యము, అభినయము లింక వారి యధీన మైన సొత్తులు. వారను శ్రుతముగా వాని నభ్యసించెదరు. వారి యాచారము లింకను గాలిప్రవాహములఁ గొట్టుకొని పోలేదు. ఆధునిక నాగరకతా ఝంఝామారుతముల దెబ్బల కెదురొడ్డి నిలచినవి. వారి వైదికనిష్ఠాపరత్వము వారి ముఖములే విప్పి చెప్పును. గంధాక్షతలతో నలంకృతములైన విశాల ఫాలభాగములు వారి యాచారము లింకను దొలంగి పోలేదనుటకు సాక్షిభూతములు.

X

కళాస్త్రీల యభినయ దేశికులు.

సిద్ధమూర్తియయిన సిద్ధయోగి చిదానంద స్థానమగు తన కళాపరికృతిలో స్త్రీశక్తికిఁ గూడ నొకస్థానమిచ్చినాఁడు. కళాప్రపంచముగూడ ననంతమగు శక్తిరూపమునకు విహార సదన మనుకొనినాఁడు. అచేతనములగు శిలావిగ్రహములను దేవాయతనములందుఁ బ్రతిష్ఠించి భగవంతుని సగుణునిగా నిరూపించుటకు బదులు, తనకళామహిమచే యోగీంద్రుఁ

డాక్షిణాత్యులకు స్త్రీప్రకృతియొక్క ఆంగికాభినయములందు శ్రీకృష్ణపరమాత్మను ముముక్షువులకుఁ జూపించినాఁడు. తాను జూచి సంతోషమున మునిఁగినాఁడు.

కాలము ననుసరించి మార్పు నవలంబించివృత్తివిద్యలు గంగఁగలిసిన యీ దినములలోఁ సయితము నాగరకత మొగము చూపని పవిత్రములగు హిందూదేవాలయములయందు త్రిసంధ్యలయందును భగవత్సాన్నిధ్యమున నృత్యగీతాదుల నభినయించి జాగరము చేయుటకు దేవదాసీగణములు దేవుని యీ నాముల ననుభవించుచు విధ్యుక్తములను నెఱవేర్చుచుందురు. ఈ దేవదాసీగణము రంభ, ఊర్వశి, మొదలగు నప్సరః స్త్రీవంశములనుండి యవతరించినమూర్తులు. సౌందర్యమునకు విజ్ఞానమునను, కళాభినివేశమునను రంభాదులతో నరిపోల్చుటయతిసాహసమయ్యెను, వీరలకు దేవస్త్రీవంశాగతులమను గోరంతగర్వము పొడసూపుచుండును. పులినిజూచి పిల్లి వాతలను బెట్టికొనినయట్లు, బారసాలదినమునఁ దలిదండ్రులు బియ్యములో వ్రాసిన నామమును నాగరకతానుగుణముగా మార్చుకొనుట యాచారమైన యీ దేశములో "దేవదాసీ" అన్న పదమునందలి సౌకుమార్యము మోటుతనమనిపించినది. దేవదాసీగణములుకళావంతులయిరి. కళావంతులమని విఱ్ఱవీగుటకు వీరి యందుఁ గూచిపూడి భాగవతుల గురుత్వము నిలిచిపోయినది. కళాతపస్వులగు కూచిపూడి వారి గురుత్వమునఁ గళార్థినులయిన దేవదాసీగణము కళాపాఠాంతరములందు గురువులతోఁ బండితసభల కరిగి తమ

పాండిత్యముఁ బ్రకటించు కళాప్రచారము పూర్వమునుండియు ననుశ్రుతముగా వచ్చుచున్నది.

సిద్ధశాస్త్రి కళాస్త్రీలలో నభినయశాస్త్ర బీజములు చల్లుట చాలకాల మాలోచింపక పూనుకొనిన కార్యము గాదు. సహజముగాఁ బురుషప్రకృతులకంటె స్త్రీప్రకృతులు కోమలములు, మృదులములు, ఆకర్షణీయములు. ఇది మానవ జాతియందే నిబద్ధమయిన ప్రత్యేకత గాదు. పశుపక్షిమృగాదులయందుఁ గూడ గమనింపనగును. కాయలకన్న పువ్వులేల ఆకర్షణీయములు? పువ్వులవంటి ప్రకృతి స్త్రీలది. సునిశితములయిన యంగములాహార్యములకును, నభినయనములకును వాంఛనీయములు. శ్రమపడి జీవితము నంతను వినియోగించి రచించిన యాద్వితీయములగు కళాబీజము లూషరక్షేత్రములలోఁ జల్లుట కెట్లు కృషీవలుఁ డంగీకరించును? స్త్రీపరాఙ్ముఖుఁ డయినను భరతకళాబ్రహ్మ స్త్రీలను తన కళాబీజములతోఁ బూజ్యస్థానములకు దీసికొని వచ్చినాఁడు.

కూచిపూఁడి భాగవతులు బోగమువాండ్రకుఁ జెప్పు నాట్యాదులకు ‘భాగవత’ మందురు. భగవత్సంబంధమగు కథ యిందుఁ జూపింపఁబడుటయే భాగవత మనుటకుఁ గారణము. పారిజాతాపహరణము, దశావతారాభినయము, సత్యావధూ ప్రీణనము, గొల్లకలాపము మొదలగునవి వారలకు నేర్పుదురు. ఈవిద్యాభ్యాసములో నూతనత్వ మున్నది. ఇవి నేర్చుకొనుట దుర్లభములగు కార్యములలో నొకటి. పాటలకుఁ గొత్తలగు రీతు లున్నవి. కూనరాగములు తీసెడి కంఠములను

సాపుతీసి భాగవతముకత్తెకనుగుణముగా నొత్తవలయును. 'గొల్లభామ' పాలడబ్బాలు పాలను ద్రాగెడు పిల్లవాని నావు పాలకు మరల్చుటెంత కష్టమో కూనరాగముల కలవడిన కంఠములను మార్గమునకుఁ ద్రిప్పుట యంత కష్టము.

అభినయమునకు నంగములు ముదిరినవంగవు. వంగకున్నచో నాంగికాభినయము లతుకవు. అందు కొఱకే యీ యభినయ విద్యార్థులు చిఱుతప్రాయమునుండి గురువునొద్ద విద్యాభ్యాసము చేయవలయును. ముదిరిన చేతివ్రేళ్ళు వంగనిచో నిర్దాక్షిణ్యముగ గురువులు బెత్తములతో సున్నితములగు నంగుళములపై మోదుదురని వినికిడి. వలసిన రీతిగ స్వాధీనములోనున్నఁగాని భావప్రకటనగాదు. భావప్రకటనము తప్పినచో రసము చెడును. అప్పుడభినయ మనిపించుకొనదు. వ్రేళ్లుకదల్చుటో. విఱుచుకొనుటో యనిపించుకొనును. ఈకళాభ్యాసమునకు నాలుగైదు సంవత్సరముల కాలము పట్టును. అప్పుడు కాని వాచికమునకుఁ దగిన యాంగికాభినయమును దానికిఁ దగు పదవిన్యాసమును వానికిఁ దగిన తాళముల వాయింపులును నభ్యాసములుగావు. అందుకొఱకే పెండ్లికాలముల వినోదార్థముగాఁ దీసికొని రాఁబడు మూఁకలలో మేళకర్తె యొకతెయే భాగవతమాడగల సామర్థ్యము కలిగి యుండును. తదితరులు సాధారణముగా నలంకారవిద్యార్థినులు. పట్టుసమయములయందుఁ దక్క తదితరములయందుఁ బల్లవు లందుకొందురు. తాళములు వేయుదురు. భాగవతాభినయముతో మేళకర్తె, తిన్నదానుమఱచియున్న

సమయములందుఁ జేతనము కలిగిన పండితులగు నాకత్తువారు ముసిముసినవ్వులను భాగవతము చెప్పగాలని నవనాగరకులతో సాగింతురు. ఈవిషయము భాగవతములఁ జూచిన సామాజికుల కనుభవసిద్ధము.

కూచిపూఁడివారు తాముచిద్యాభ్యాసముచేసిన గురువుల నువదలరు. వారితో సభలకరుగుదురు. సభలలో భాగవతము చెప్పునపుడు వెనుక తాళముపుచ్చుకొని హాస్యమును జెప్పుచు భాగవతమును వినిపింతురు. గురువు ముందు చరణమునందిం చును. చరణము ప్రారంభించి యాంగికనాట్యము ప్రారం చును. సామాజికుల కలసటతీర్చుటకు విసుగు పోగొట్టుటకు బదుచుదనము దాటిన వృద్ధబ్రాహ్మణుఁడు నాయిక కలసట దీరుటకై ముందునకువచ్చి తానే నృత్యముచేసి హాస్యమును జెప్పి కథలోనికంపును. వెనుకనున్న యనుగాములు అనుగా యనులు, పల్లవి యందుకొని రాగములు విసరుట పాటకత్తె కలసట దీరుటకొఱకే.

ఈ సభలలో, జెప్పఁబడు భాగవతమునది రెండు రకములుగా వ్యాహృతము. ౧. గొల్లకలాపము; ౨. భామ కలాపము. గొల్లకలాపమనునది వేదాంత విషయము. సృష్ట్యాదినుండియును ప్రారంభింపఁబడి బ్రహ్మజ్ఞానవిచారము మును శుతిస్మృత్యాదులనుండి రాంశములతోఁ గూడియుండును. ఇది సామాన్య లక్ష్యముచేసికొనుటకుఁ గష్టమైనది. ఈ గొల్ల కలాపమును జెప్పుటకు ముందుగా ప్రార్థనాదికములతోఁ బ్రారంభింతురు. నాయిక గొల్లవేషము వేసికొనును బ్రాహ్మణుఁడు బ్రాహ్మణుఁడేకదా! ఇచ్చట గొల్లభామతో హాస్య

మాడు కూచిపూడి వైదిక బ్రాహ్మణుని గమనింపవలయును. పద పదమునకుఁ జమత్కారములకుఁబోయును. గొల్లభామ వేషము కట్టిన యువతి 'గొల్లచల్లో మన్నా గొల్లచల్ల' యనుచు శిరస్సుపై చల్లతోనిండిన మృణ్మయపాత్రి లేకపోయినను నున్నయట్లే యభినయించుచు సమ్మకమునకుఁ దిగుగును. బ్రాహ్మణుఁను చల్లఁగొనుటకుఁ బిలిచి "మేము వేద వేదాంగములు చదువుకొన్న బ్రాహ్మణులము, గొల్ల వారి చల్లపనికిరాదని యాచార నిషేధమును జూపును. అప్పుడా పడుచు బ్రాహ్మణుఁడనిన నెవరు? ఎట్టి కర్మల నాచరింపవలయును! మొదలగు ప్రశ్నలు వేసి చమత్కారముగా వర్ణాచారములను బ్రహ్మజ్ఞాన తత్త్వమును వివరించి వ్యాఖ్యానముచేసి గొల్లలు బ్రాహ్మణులకన్న నుత్తములని నిరూపించును.

ప్రత్యేకముగా 'గొల్లకలాపమును' విమర్శించుటకుఁ గాని వర్ణించుటకుఁ గాని స్థలముచాలదు. స్థలాంతరమున విచార్యము. జననమాదిమరణము వఱకుఁగల యాధ్యాత్మిక విషయము చక్కని జక్కులపాటలలో నిముడ్చఁబడి వర్ణింపఁ బడుటచూచి తీరవలయును. ఈ వేదాంతపాఠము లభ్యార్థనీయములు. మాతృగర్భమునఁ బిండోదయాది శిశుజననము వఱకుఁ గలుగు గర్భనరకపరిణామము విని, యానందింప వలసినదే. అభినయమునుజూచి యూహించుకొనవలసినదే. ఆయా ప్రసంగానుయుక్తముగ బ్రాహ్మణుని చులుకఁ దనమును, సమయస్ఫూర్తియు, వక్రోక్తియు, హాస్యోక్తియు,

విని, తనవివాహాది తీరనలయును. ఇది కళాతపస్వులగు నాంధ్ర జనములకు వాంఛితేతరముగాదు.

ఆ తరువాత భాగవతములో "సత్యావధూప్రీణన" మభినయింపఁబడును. ఆవిరహము రూపుదాల్చి యచట నిలిచియుండును. బ్రాహ్మణుఁడు సత్యావధువుయొక్క వయస్యపాత్ర నభినయించును. అతని యోదార్పులు కడుపుచెక్కలగునట్లు నవ్వించును. దాసీజనసహజమగు గాత్రమును దెచ్చిపెట్టికొనును. అలవడిన తన యంగములను, నవకము చెడినను జీవరకొనల దాఁచిసకళా విభవములతో సమయానుకూలముగ వంచుటలో నాతని విద్యావిభవము చూడనగును. సత్యావధువుపాడెడుపద్యములు హృదయభేదకములు. పూలు గుచ్చుట మొదలగు వ్యాపారములు సజీవములుగాఁ బ్రతిమఁదాల్చును. ఈసత్యా వ్యాపారమునందు విచిత్రసంఘట్టనమొకటియున్నది. అది సత్య యీ బాపన చెలికత్తెచేఁ గృష్ణభగవానునకుఁ గమ్మనొకటి వ్రాసిపంపును. ఈకమ్మ శకుంతల దుష్యంతునకు వ్రాసినటువంటిదిగాదు; నాగరకస్త్రీ వలచిన వరునికి వ్రాయుప్రేమలేఖగాదు. కాని భాగవతమునందు రుక్మిణీసతి బ్రాహ్మణునిచేఁ గృష్ణపరమాత్మకు వ్రాసి పంపిన లేఖవంటిది.

విరహమున సత్య బాధపడుచున్నది. నిజమునకుఁ జూచువారలకు యాథార్థ్యమనిపించును. ఇది గోరంతలు కొండంతలుగాఁ జెప్పుటగాదని మెఱుఁగుదురుగాక! చెలికత్తెలు 'అమ్మా! జాబునొకదానిని కృష్ణమూర్తి వారికిఁ

"బంపఁగూడ దంటివా!" అని సంకల్పించుకొనుచు వచ్చెను.
ఉత్తరము వ్రాయుటకు [illegible] సమాధానమునకుఁ [illegible]
విధము లాలోచించెను. అంతలో [illegible] తన [illegible]
చూచి, "ఓహో, సత్యా! [illegible] నా [illegible] వ్రాయుము.
నేను వెన్ దొంగకడ కేగి, [illegible]. [illegible] యుత్తరమిచ్చిన
దని నీవు చూపెదవని గంభీరముగా, హాస్యముగా నుచ్చరిం
చును. ఇందుఁగల సముద్రస్నాత్రి పాఠకులు [illegible]
తాము గ్రహించుకొనవలెఁగాని రహస్య[illegible].

మేళములయందుఁ గళాస్త్రీలందు [illegible] పూర్ణిమవారు
కళారాధన సమయమునందుఁ [illegible] లతో గలువఁ
బడుదురు. ఎంత చదువుకొన్నను [illegible] ప్రేమ — నున్నను నభినయ
విషయములలో లోటు కనఁబడినచో సభాసదులు [illegible]
దైనను గుణములు తిరస్కరింపఁబడి [illegible] గణనముగాఁ ప్రవర్తిం
తురు. తాను జెప్పిన కథాపారాయణము [illegible] దొర
కినచోఁ బ్రప్రథమము [illegible] తన
పాండిత్యమునకు [illegible]. [illegible] నాట్య[illegible]
జాలరు. [illegible] తాము
పాండిత్యలోపము [illegible] సహించుటలేదు. [illegible] యభినయసభను
లగు [illegible] యుల కెల్ల [illegible] అభినయ
సమయమున నా యొక్క [illegible],
దప్పు [illegible] నేర్చుకొనుచున్న గురు[illegible]
గ్రహముగ శ్రేష్ఠమైన [illegible] ముక్తి [illegible] శాస్త్రమును
సారముగా నర్తింపఁజేయుట [illegible] పెద్దలు, చూపిన

విషయము. ఆమాత్రమయిన భయముండక పోయినచోఁ గళకనాదరణమును నిర్లక్ష్యమునుగలుగును. ఒక పూజ్యుఁడు తన యంతఃకరణమందు మాలిన్య మెట్లు సహింపలేఁడో యాలాగుననే తన పాండిత్యప్రకర్ష యందొసఁగులు రంధ్రములు వెదకుటకుఁ దావీయ గురు వొప్పుకొనఁడు.

ఇట్లు వారలతో దేశములు తిరుగుట యంతయుఁ గళాభిమానముగాదు. స్వార్థముగూడనున్నది. వచ్చెడు రాబడులలో గురుస్వాములకుఁ గొంతభాగముండును. ఆ భాగము కొఱకుఁ, గళాదృష్టిలేని నేత్రములకు నీచముగాఁ గనఁబడినను భోగముమేళములతోఁ దిరుగుచుందురు. ఈ సంచారము శృంగారకళాభినివేశులగువారల సంయమమున కాటంకములు గలిగించి, శీలములందు దోషముల నగపఱచినను, గళాదృష్టితోఁ బరిశీలించు విద్యార్థులకు నాక్షేపణీయముగాదు. సంపూర్ణకళాయుతుఁడగు చంద్రునికి మచ్చవంటిది.

ఈయుగమునఁ గళాస్త్రీల స్థాన మున్న తిస్థితికి వచ్చినదని దేవదాసీగణముల యభిప్రాయము. సంసారులగు నాస్త్రీలకు కళ యలవడదు. అభినయము సల్లాపములాడుటలోనే కనఁబడును. అందు కొఱకే యీ యభినయ కళ సంసారుల యొక్క తదితరులయొక్క ... టనిలువలేదు. సిలిచినను నంతఃపురములయందుఁ దప్పటడుగులతోడనే నాట్యకళావతి నాట్యము చేసినది. ఇట్టి కళాపోషణమునకు నష్టంకి తగిలినది.

గాంధీమహాత్ముని వేశ్యాయువతీ బహిష్కార మాచరణీయమనుటలో సందేహము లేదు. అనుభవశాలి వాక్యము శాస్త్రసిద్ధము. కాని వివాహాదులకు నీ స్త్రీల నాహ్వానించి వారిచే భాగవతాది సాంప్రదాయములగు నభినయములను జూచి యానందించు రసపిపాసువులకు రసజ్ఞతపసలేనిదగును. పూర్వాంధ్రులయుగమునుండి వచ్చు జీవకళ కనాదరణము ప్రబలుచున్నది. జీవకళ నశింపదు. కాని వృద్ధిపొంది నవకమున క్రొత్త నవరించుకొనకపోవచ్చును. వారి శీలసంరక్షణమునకు వివాహములకుఁ బిలిచి కళను బోషించినంతనే, లోపము రాదు. రానున్నది రాకనుపోదు. అభినయకళా తపస్వులగు కూచిపూడి భాగవతులు తమకళా పరిష్కృతిలో స్త్రీలకు స్థానమొసఁగి తమ్ముతామే గౌరవించుకొనిరనుటలో సందేహము లేదు.

౬

నాటకోపాది జీవనులు.

కూచిపూడి బ్రాహ్మణ విద్వత్ప్రభువు లందఱును రూపకకళాభిజ్ఞాతలయ్యును దమ జీవితములును గడుపుకొనుటకు నాటకమునే యుపాధిగాఁ గలవారు కారు. [illegible] ములు మూలఁబడిపోయి విద్యాభ్యాస మున్యోగమునకే [illegible]

సర్వదా స్ఫురించుచున్న జ్ఞానార్జనము కొఱకు లక్షీసత్రము లేల చేయరాదు? నాటక కళోపాసనవలన వారలయందు రసజ్ఞత పుట్టును. రసజ్ఞతయును రసప్రమాణములును సన్నిహితములు. అవి యొక దానినొకటి విడిచి యుండవు. రసజ్ఞులగు రూప కాభిమానులు తాము కష్టపడి నేర్చిన విద్యను సమం తట తామే లోకమునకు కొసగ మఱచిపోవరు. ఉత్సవదినముల యందును పర్వదినములయందును, గ్రామమునకు వేంచేసి స్థిరవాసము చేయునట రాజకోటలయందైనను భగవత్ప్రసాదము కొఱకు నృత్యగీతాదులను జరుపుదురు. ఏకళ యైనను పరమావధి ధనార్జనము కాదు. దేశమునందు దుర్భిక్షము లేని సుఖదినములయందును, [illegible] ప్రభువుల కాలమునందున, లలితకళలనే [illegible] లభ్యమగుట వల యును. ధనార్జనమైహికమొసగు. ఆముష్మికమగు పరలోక చింత యున్నది నిశ్చలమగు మనస్సుతో నరణ్యములయందు వృక్ష మూలమునాశ్రయించుకొని తపస్సొనరించు యోగిచింతనకుఁ దగ్గనయున్నది. ఐహికములగు సుఖములకన్న నాముష్మిక సౌఖ్యమునకు మునుముందంజవేయు కార్యసంప్రదాయమునుగాను లా కళావేత్తలు, చిత్స్వరూపమగు నటరాజుసాన్నిధ్యమందు గురు పాదుకముందు కొమరుడను తనముద్దు పల్కుల నొలికించు నట్లు తమకళావిభవమును జూపి యనన్యదుర్లభమగు తమ యోగమునుండి బాహ్యమును మఱచి ముముక్షువులగు

దురు. అంతియేకాక యిప్పటి కాలమునను సూత్రధారుణము
నందుఁ గన్పడు నాటక లక్షణములు కొన్ని నాటకముల నయినను
యోగము నొందకయుండుట కూచిపూడి నాటక ధర్మసములగు
కళల సమాహారమగుటచే నిర్దిష్టమగు స్వరూపమును, తేజస్సునంత
మగు సాహిత్యమును తోడుచేసికొని, అను కాళ్ళాభినయము సార్థక
మగునటుల కొందురు. కూచిపూడి నాటకము కొలదిగా సంపాదించి పరి
భాషించునటుల నిర్మించి దీన్ని శుద్ధ సాహిత్య నాటకముల సరసనగా
నంగీకరింతును.

నాటకము:—కూచిపూడి నాటక నాటక లక్షణముల
నర్థముచేసికొనుటకు సంస్కృతము నాటకమును గూర్చి యొక
పరి యాలోచించవలెను. నాటకము దృశ్యకావ్యములకుఁ జెంది
నది. సంస్కృతమున నాటకములు పూర్వము నుండియుఁ
గనఁబడుచున్నవి. ఆ క్రమమున నాటకము క్రొత్తగాఁ బుట్టినది.
సంస్కృత నాటకముల కనువాదములు తెనుఁగున నేకము
లయినవి. సంస్కృతానువాదములను విడిచినఁ, దెనుఁగున
నాధునికములగు నాటకములు లేవని చెప్పవచ్చును. ఇరువదవ
శతాబ్దియందు స్వతంత్రములగు నాటకములు వ్రాయఁబడు
చున్నవనుట సత్యము. వీనికి మూలములు సంస్కృత నాటక
ములే.

తెనుఁగున పూర్వశతాబ్దులయందు నాటకములులేవు
గాని మధ్యమధ్య పద్యములతోఁ గథాభాగముల సంయో

గనుకూర్పఁబడిన 'కురవంజి పాటలు' కలవు. ఈ దేశసంప్రదాయమున యక్షగానము లందురు. ఈ యక్షగానములనుండి నాటక మవతరించినదేమో యని కొందఱి యభిప్రాయము. యక్షగానములనుండి హరికథలు పుట్టి యుండవచ్చునని కొందఱి యభిప్రాయము. యక్షగానముల విషయ విమర్శనము ప్రస్తుత విషయమునకు దూరమగుటచే విడువవలసియున్నది. ఏది యెటులున్నను కూచిపూఁడి నాటకములు యక్షగానములను బోలియుండు ననుటలో సందేహము లేదు. యక్షగానముల యందుఁగాని వీనికి ప్రస్తుతరూపములగు హరికథలయందుఁ గాని కథాభాగమంతయు నొక్కనిచే వచింపఁబడును. ఆవక్త యొక్కొక్క క్షణమున నొక్కొక్క పాత్రను ధరించి కథాభాగమును జూపించును. మధ్యవచనములతోఁ బాత్రలకుఁ గల సంబంధమునుగూడఁ దెలుపును. కూచిపూఁడివారి నాటకములయందు వివిధములగు పాత్రలు వేఱువేఱు నటుల చేతనే యాధునిక నాటకములందువలె నభినయింపఁబడును. కాని మధ్యమధ్య కథాభాగమును యవనికముందున నిలువఁబడి నాటకనియంతయగు వృద్ధబ్రాహ్మణుఁడు వచనమునఁగాని, కీర్తనములవలనఁగాని వ్యక్తపఱచి రాఁబోవు కథాభాగమును సులువుగా గ్రహించుటకు సామాజికులను సంసిద్ధపఱచును. కూచిపూఁడి భాగవతు లభినయించు నాటకములయందెంతఁగా నాగరకత చొరఁబడినను బూర్వాచారము లింకను మాసి పోలేదు.

నాటక పరమార్థము వినోదము కాదు. నాటకము ధర్మార్థ కామ మోక్షములు వ్యక్తీకరింపవలయును. దాని పరమావధి ధర్మార్థ కామ మోక్షములలోం దుదకొక దానినైనను బ్రతిబింబింపంజేయుటయే. సాహిత్యవేత్తలు వచించిన లక్షణములతో వ్రాయంబడి యాడంబడు నాటకములు ధర్మార్థ కామ మోక్షములు పరమావధిగాం గలిగియుండును.

నాటకమున జీవముం గల్పింపను చిప్పిలుటకు సాధనము లనేకములవసరము. పాత్రధారి తన వేషమునందుం దన్నుం దాను మఱచిపోయి రూపముం దాల్చిన పాత్రను వ్యక్తీకరించుకొని ప్రేక్షకులకుం గూడం దనయం దావేశించిన నూతనపాత్రను గనులం గట్టినట్లు చేయవలయును. అప్పుడే నాటకము సజీవమై రససరసివలె నుండును.

నటుండు యోగితుల్యుండు. వ్యత్యాసము మాత్రము కలదు. ఇంద్రియనియమముగలిగిన యోగియొక్క యోగము క్షణికము. యోగము నలవఱచుకొనుటకు నాటకరంగపాత్రధారణమొక సాధనము. యోగి శాశ్వతమగు నానందమునకుం బెనగుకొని వెదకులాడును. అతండు యావచ్ఛక్తిని భగవంతుని గనుంగొని యా ప్రకృతి పురుషులలో లీనమగుటకు యత్నించుటలో వినియోగించును. ఆ గ్రంథమునందే యోగి తన యోగమునం బరమాత్మను జూచికొనవలయును. కూచిపూడి నటు లట్టి యోగమునకుం జిరప్రియులు. వారాడునాటకములు

పవిత్రములయిన [illegible] కీర్తనములు. వారి నాటకము
లలో సుప్రసిద్ధములుగానున్న ౧ [illegible] ౨ [illegible] పరిణయము
3 ఉషాపరిణయము [illegible] నాటకము [illegible] ౪ [illegible] ల
చరిత్రకు [illegible] ఈ నాటకములయందు [illegible]
నాయకులు శ్రీకృష్ణాదులు [illegible]. ఈ నాయకుల
చరిత్రము [illegible] కావలసినది [illegible]. భగవంతుని
దగ్గరకు మనస్సును [illegible] భగవంతుని
నృత్యగీతాదుల [illegible] ము [illegible] భగవత్కైం
కర్యము చేయుచున్న [illegible] కూచిపూడి [illegible] కు భాగవతు
లను సార్థకనామములు వచ్చినవి.

౨
కూచిపూడివారి రంగము.

కాళిదాస భవభూతుల కాలమునాటి రంగము
లెట్లుండెనో [illegible] తెలియదు. కాని
కాళిదాసునాటి [illegible] నాటకరంగము [illegible]
"షేక్స్పియరు" [illegible] నాటకరంగము
లెట్లుండెనో వారి [illegible] యుండు [illegible] వలన
దెలియనగును. రంగము లెట్లు [illegible] వృద్ధిపొంది
యే పరిణామము [illegible] యూరోపు [illegible] వలయు
సాధనోపకరణము [illegible] దేశము [illegible]. మన దేశమునం
గూచిపూడివారి రంగము ప్రాచీనసంప్రదాయానుగుణముగ
నుండును. నేడు వారి రంగమునందుండు [illegible] భిన్నది
గాని యిరువదవ శతాబ్ది ప్రారంభమునం బ్రాచీనసంప్రదాయ

ములు వారలను వదలలేదు. ఇప్పటికయినను గొన్ని కాల
ప్రవాహముయొక్క వడికిఁ గొట్టుకొనిపోక నిలిచినవి.

నేఁడు వారిరంగములు ప్రాచీన వీథిరంగముల కొక
మెట్టున్నత నాగరక స్థితిలో నున్నవి, ఆధునిక నాగరక
రంగములకుఁ దల లొంచున్నగానున్న యనుటలో సందేహము
లేదు. నూతనరంగముల కపరచితులయిన ప్రాచీననటులనాధు
నిక రంగములమీఁద నాడించుట పొరపాటనియే నా యభి
ప్రాయము. ఏలయనఁ బ్రతాపరుద్ర నాటకమందలి "చాకలి
పేరిగాఁడు" ఎంతగా నీతులు గఱుపఁబడి రాజవేషముతో
సింహాసన మలంకరించునట్లు చేయఁబడినను, వాఁడు తలమీఁది
పాగాలో సగముకాల్చి మిగిల్చిన చుట్టను దాఁచు టెట్లు
మఱువఁగలఁడు? ఇదియును గాక విద్యుచ్ఛక్తి దీపములలోఁ
దళతళలాడుటకుఁ దగిన దుస్తులు వారివిగావు. వారి రాగిడీలు,
చంద్రవంకలు, కృత్రిమములగు జటలు, మెడకుబిగించి మోచేతు
లవఱకుఁ బొడిగించిన చేతులుగలిగిన రవికలు మొదలయినవి,
సర్వాంగములకుసమముగాఁ జల్లగాలితగులుచుండ నర్ధనమాన
బుద్ధిగలిగి పాశ్చాత్యనాగరకతా సరస్సులలో నీదులాడునటులఁ
జూడ నలవడిన ప్రస్తుతయువకబృందముల నేత్రచకోరముల కె
ట్లానందనమును గూర్చును? సర్వసమత్వబుద్ధిగల్గి నిజముగా
వారి నటనాకౌశల్యమునకు నానందించు నభిలాషగలిగినచో
దుర్భిణీయంత్రసహాయమున వారి ప్రతిమల నుపేక్షింపక,
ప్రాచీనసంప్రదాయములు నిలువచేసిన రంగములమీఁద వారి
ప్రాచీననృత్యమును వీక్షించినచోఁ గళావైదగ్ధ్యము తేటపడక

మానసు- ప్రేక్షకులుఁగాని, విమర్శకులుగాని గుణాన్వేషణ
బుద్ధితోఁ బరిశీలింపఁబూనలేకున్నచోఁ బ్రతివిషయము నసం
దర్భముగానే తోఁచును. విమర్శనముచేయ మొదలుపెట్టినచో
విద్వత్ప్రభువులగు కవీశ్వరుల కావ్యములును నిలువఁజాలవు.
కవిబ్రహ్మయగు తిక్కనకే దోషము లారోపించు విమర్శకు
లకుఁ దదితరులమాట చెప్పవలయునా?

కూచిపూఁడివారికి స్థిరమగు రేకులతోఁగట్టిన రంగ
ములులేవు. నాటకమాడవలయునన్న వారు వారిరంగమును
బరిమితమగుకాలములో నేర్పఱచుకొనవలయును. కూచిపూఁడి
బ్రాహ్మణులు వలయుకొలఁది పరికరములను దమతోఁ దెచ్చి
కొందురు. గ్రామమునకు నాటకములువేయుటకువచ్చినప్పుడు
గుడారము నొకదాని వైచికొని టిక్కెట్టులుపెట్టు నాచారము
వారికిలేదు. క్రమక్రమముగా నేటికి "టిక్కెట్టు" దాపురించి
కళాభిమానులగు దరిద్రుల గొందఱను గళాభిలాషమునుండి
తొలఁగించినది. గ్రామమునకు నాలుగువీధులకును మొగను
గడకఱ్ఱలతో ఎత్తుగాఁ బందిరివేయించెదరు. పందిరిపైఁ
బచ్చని కొబ్బరాకులు పఱచెదరు. నటులు కూర్చుండుటకుఁ
గాని నిలుచుండుటకుఁగాని బల్లలతో రంగ మున్నతముగా
సమర్చెదరు. ఉన్నతమగురంగమునకుముందుఁ గొంతవిశాల
స్థలము నృత్యాదులకు వదలివేయుదురు. వెనుకభాగమున
నొకటిరెండు తడికెలు నిలువఁబెట్టుదురు. నాలుగుగోడలమధ్యనే
గాని వారికంఠములు ప్రతిధ్వనింప వనుభయము వారికిలేదు.
ముందుభాగముననున్న యుభయపార్శ్వ స్తంభముల కొక

దారముగట్టి రెండుగడముల వెడల్పుగలిగిన తెర నొకటి రింగు లతో నమర్చెదరు. ఈ తెరలపై రంగులతోఁ జిత్రములుండవు. నాటకసమాజముల నామాక్షరములు వ్రాయఁబడి యుండవు. దీనికిఁ గప్పీ లవసరము లేదు. వెనుక నొకఁడు త్రాడు లాగవలసిన బాధ్యతయు లేదు. పొరపాటుచేఁ ద్వరగాఁ ద్రాడు వదలింపఁబడినచోఁ దెరలకుఁగట్టిన త్రాకులవలన నటులు గాయములు పడ నవసరము లేదు. చేతితో ముందునకును వెనుకకును దెర నాసంఘుసియంత యే లాగుచుండును. తెరవాల్చుటకు నెత్తుటకునుమధ్య గంటలకొలఁది కాలవ్యవధియుండదు. రెండు మూఁడు నిమిషముల వ్యవధికాలములోఁ దెర దించుటయు నెత్తుటయుఁగూడ నగును.

బల్లలతో నున్నతముగా నమర్చఁబడిన రంగముమీఁద నొకకుర్చిగాని రెండుకుర్చిలుగాని వేయఁబడియుండును. హంస తూలికాపర్యంకములతో నలంకృతములయిన కృత్రిమసింహాసనాకృతులుండవు. ఈ వేదికకు వెనుకభాగమున రంగులు పులుముకొనుటకు వేషములగదిగాని, మఱచిపోయినపాత్ర సంభాషణముల నందించుటకుఁ బుస్తకములు చేతఁబుచ్చుకొని చదివికొని పోవుటకుఁ గూరుచుండువారుగాని యుండరు. నాటకసామాజికుల కందఱకు వారివారిభాగములే గాక నాటకమంతయును నాంది మొదలు భరతవాక్యమువఱకును గంఠస్థముగానే యుండును. వలసినచో గంగాప్రవాహము వలె ననర్గళముగా వేదపండితులు వేదమును వల్లించురీతిఁ దలక్రిందుగాఁగూడఁ జెప్పఁగలరు. ఇట్టివారికి వినివినఁబడని పటాంతరములుయుండునని నచ్చు నాదింపులతో. బని

యేమి? రంగవేదికకుఁ బ్రక్కగా వెనుకనుండి వేషముధరించి కొనివచ్చిన వేషధారి రంగముప్రవేశించుటకు వీలుగనుండు టకుఁ దగినద్వార మొకటియుండును. ఇది వారి ప్రాచీన నాటకరంగము. ఇపుడుగూడ (సినీమారంగములులేని)గ్రామా దులకు వచ్చినప్పుడు వేయునాటకము ననుసరించి తగిన వైశా ల్యముగలిగిన రంగముల నేర్పఱచుకొందురు.

కూచిపూఁడివారి రంగములయందలి యంగములఁ బరి శీలింతము.దీనికే కూచిపూఁడివారి "సరాంజా" యందురు. ఉన్నత మయిన కృతకవేదిక కిరుప్రక్కలను మృదంగముతో మార్దంగి కుఁడును, శ్రుతికొఱకే వినియోగింపఁబడు "హార్మోనియ"ముతో నింకొకఁడు నుందురు. హార్మోనియముపై పాటనెక్కించి పాట లందించుటవారు పాటింపరు. నవ్వారుబద్దెలతో బిగించికట్టిన తాళద్వయములను జేతఁబట్టికొని కొందఱును మెడలోవైచి కొని కొందఱును బ్రాహ్మణులు మొలకుఁ దెల్లనివస్త్రముల బిగించి, మొగమున విభూతిరేఖలు బాగుగాదిద్ది నిలబడుదురు.

కూచిపూఁడివారు నాటకము వేయుదురన్నచో నూరి పెద్దలకే కాదుపని; తెలికలవానిదగ్గఱనుండి చాకలిమంగళ్ళ వఱకును దొందరయే. ప్రాచీనగ్రామములయందు సంప్రదాయ ములువేఱు. ఆ యా సంప్రదాయము లింకను గొన్నికొన్ని మూలమూలలయందలి గ్రామములయందు నశింపలేదు. గ్రామముయొక్క కట్టుబాటుపరికాగము, ఊరిపెద్ద నియంతృ తానుయోగమున నెవరిపనులనువారు విధ్యుక్తముగ నొనరింప వలసినదే. ఊరిపెద్దను దిరస్కరించి ప్రతికక్షిగా గ్రామమున

నొక కాకియయినను బ్రతుకలేదు. ఊరిపెద్దయన నెవరు? గ్రామస్థులందఱు నామోదించి యాపెద్దఱికమాతనియందు నిలిపిననేగదా యాతఁడు గ్రామమునకుఁ బెద్దయు నియంతయు న్యాయాధికారియు నయినాఁడు.

ఆర్యసంప్రదాయము ననుసరించి చాకళ్ళు కాగడాలు వేయుటకు సిద్దెలతో సూర్యాస్తమయమునకువచ్చి గ్రామ భవనసమీపమున సంసిద్ధమైయుండవలయును. కూఁచిపూఁడి బ్రాహ్మణులవసతిగృహసమీపమున మంగలి, వారికిఁగావలసిన సదుపాయములు చేయుటకు నడుముకట్టుకొని నిలువఁబడియుండవలయును. తెలికలవాఁడు గ్రామనియంత యొక్క సెలవు ప్రకారము రాత్రికి సరిపోవునంత యాముదము సిద్దెలలోఁబోసి చాకళ్ళకీయవలయును. గ్రామముననున్న తిలఘాతకుల కుటుంబములన్నియు సమాలోచించుకొని భాగములు వేసికొని చేసికొనవలసిన విధియిది. పొడుగుకఱ్ఱలకుఁ జివర గుడ్డలను జుట్టి చాకళ్ళు తెల్లవాఱువఱకును రంగపురోభాగమున గడ కఱ్ఱల నానుకొని కాగడాలను వేయుదురు. కాగడాలదీపములు పోయినవెనుకనే యక్షిరోగములు ప్రబలమయినవని పెద్దల వాదము. నాటకములకు ముందు కాగడాలదీపములు వేయించకపోయిన యొక్కదినములోనే యక్షిరోగములు వచ్చునని కాదు. తదితరములగు దీపవిధానములు గ్రామములయం దలభ్యములు. విద్యుచ్ఛక్తిదీపము లక్కడకెట్లువచ్చును? ఇప్పుడు లేనియూళ్ళకు నిరుగుపొరుగు గ్రామములనుండి 'గ్యాసులైట్లు' తీసికొనిరాఁబడుచున్నవి. రంగమునకు పైని, క్రిందనుప్రతిబింబ దీపములతో నారికిఁ బనిలేదు.

కూచిపూడి వారి రంగములయందు "గ్యాసులైట్లు" ఇపుడుపయోగింపబడినను వారు వేషములు వేసికొను గదులలో నాముదపుదీపము తప్పక యుంచుకొందురు. ఆముదపు దివ్వె యొక్క చక్కని జ్యోతిలో సద్దములయందు ముఖబింబములు స్పష్టముగా నగపడునందురు. వారుపయోగించురంగు లాముదపు దీపముల కాంతులలో విచిత్రముగఁ బ్రకాశింపవనియు వారందరు. అందులకే కాబోలును బూర్వు లారోగ్యదాయకములు శోభాకరములు నగు కాగడాల దీపముల నుపయోగించెడువారు. అదియుఁగాక గ్యాసులైట్లు మొదలగు దీపములు వేఁడి యెక్కువయైనచోఁ బగిలి సమీపమునఁ గూర్చుండియున్న సామాజికుల కుపద్రవములు తెచ్చిపెట్టునను భయము పూర్వులకుఁ బోయియుండదు. ఇంతటితోఁ గూచిపూడి వారి రంగము సర్వాంగములతోఁ గూడుకొని సుందరమైనదని చెప్పనగును.



వాఙ్మయ మన నేమి

దర్భా యజ్ఞేశ్వర సోమయాజులు. బి. ఏ. యల్. టి.

"వాఙ్మయము" అను పదము [వాక్ + మయము] అను రెండు ప్రకృతులనుండి వ్యుత్పన్నమై "మాటలవలన నేర్పడినది" యను నర్థమును బోధించుచున్నది. కొన్ని మాటలుకూడి వాక్యములగును; కొన్ని వాక్యములు గూడి పేరాలగును; కొన్ని పేరాలుగూడి ప్రకరణములగును; కొన్ని ప్రకరణములుగూడి గ్రంథములగును. ఒక భాషలో బయలు దేరిన గ్రంథజాలమును నాభాషా వాఙ్మయమందురు.

ఒక భాషలో బయలు దేరిన గ్రంథములన్నియు వాఙ్మయముగా భావింపఁబడుటలేదు. వానిలో నొక కొన్ని వాఙ్మయముగా నేర్పడుచున్నవి. తాత్కాలిక ప్రయోజనముగల పంచాంగములును, వార్తాపత్రికలలోని వార్తలభాగములును, వాఙ్మయముగాఁ బరిగణింపఁబడుటలేదు. వీనిని జదివి, వీనియవసరము తీరినవెంటనే, వీనినిఁ బారవేయుదుము. మనము వీనిని మరలఁ జదువను నిచ్ఛగింపము. వాఙ్మయముగా భావింపఁబడు గ్రంథము నొకసారి చదివి పాఱవేయము. దానిని భద్రముగా దాఁచి యుంతుము. దానిని మనకుఁ దోఁచినపు డెల్లఁ జదువుచుందుము. ఈ విషయము నాగయు, తాత్కాలిక

ప్రయోజనముగల గ్రంథములు వాఙ్మయముగా గ్రహింపఁ బడుటలేదనియు శాశ్వతత్వగుణముగల గ్రంథములను వాఙ్మయమను చున్నామనియుఁ దెలియవచ్చుచున్నది. గ్రంథమునకీ శాశ్వతత్వగుణము దానియందలి విషయమునుబట్టి కలుగు చున్నదా లేక యాది దాని స్వతస్సిద్ధగుణమా యను సంగతిని గూర్చి యించుక యాలోచింతము. శాశ్వతప్రయోజనముగల విషయజాలముతో నలరారు లెక్కల పుస్తకములు, గణిత మునకు సంబంధించిన "లాగరిథముల" పుస్తకములు, కంపెనీల వార్షిక ఆదాయవ్యయపట్టికలు, వైద్యగ్రంథములు, న్యాయ శాస్త్రములు, అర్థశాస్త్రములు వాఙ్మయముగాఁ బరిగణింపఁ బడుటలేదు. కాని యెట్టియు ప్రయోజనమును లేనివిషయ ములుగల:—

"వేఁగిరాజ్యపు బల్లెపీథుల చెదుగుళ్ళ
రిపులఁ గవ్వించు నేరుపులు తెలిసి,
ఎగుడు గోడీబిళ్ళ సొగసులో రిపుశిర
స్సుల బంతులాట శిక్షలకు డాసి,
చెక్కాడి యుష్టు తెచ్చిననాఁడె శాత్రవ
వ్యూహముల్ పగిలించు నోఱవు గఱచి,
కోఁతి కొమ్మచ్చిలో కోటగోడలకెగఁ
బ్రాకి లంఘించు చంక్రమణ మెఱిఁగి,
తెనుఁగులంతప్పై యవి నేర్చుకొనియ యుందు
రెన్నఁగాఁ దెల్లు తెల్లులు మున్ను శౌర్య

రస మొడిచి యుగ్గుబాలతో రంగరించి
బొడ్డుకోయని కూనకే పోయునురట."

విశ్వనాథ సత్యనారాయణగారు

యనుదానిని వాఙ్మయమని గ్రహించుచున్నాము. స్వతస్సిద్ధముగా శాశ్వతత్వగుణముగల పుస్తకమే వాఙ్మయముగా గ్రహింపఁ బడుచున్నది గాని, శాశ్వతమగు నుపయోగము గల విషయజాలముతో నలరారుచు శాశ్వతత్వములేని గ్రంథములు మాత్రము వాఙ్మయముగాఁ బరిగణింపఁ బడుట లేదనియు మనము గ్రహించుచున్నాము. శాశ్వతమగు నుపయోగముగల శాస్త్రగ్రంథములకు శాశ్వతత్వములేదు. విజ్ఞానమును నభివృద్ధి నొందించుటే వాని ముఖ్యోద్దేశము. ఒక శతములో నొకఁడు వ్రాసినశాస్త్రగ్రంథమును దరువాతి శతములో మఱియొకఁడు వ్రాయువచ్చును. మొదటిగ్రంథమును రెండవ గ్రంథము చంపివేయును. "గతివిషయకసిద్ధాంతము" లను గూర్చి చదువుకొనఁ దలఁచినవాఁడు "న్యూటను" మహా మహుని "ప్రిన్సిపియాను" జదువఁడు; ఇప్పుడు క్రొత్తగా వెలువడిన యేగ్రంథమునైనను జదివి యీ విషయమునుగూర్చి నేర్చుకొనును; ఈవిషయములను జూడఁగా వాఙ్మయముగాఁ బరిగణింపఁబడని గ్రంథములు కాలక్రమమునఁ బ్రాఁతవడి వినాశంబుఁ జెందుచుండుననియు; వాఙ్మయముగాఁ బరిగణింపఁ బడు గ్రంథములకుఁ బ్రాతఁవడుటయు, దానియందలి విషయమును గూర్చి యెందఱెన్నివిధముల గ్రంథములను వ్రాసినను తరువాత బయలుదేరినవన్నియుఁ దమకుఁ బూర్వపువాని

నడంపఁజాలవనియు; క్రొత్తగా వెలువడిన గ్రంథమును దానికిఁ బూర్వము వెలువడిన గ్రంథములను, తొలుదొల్త బయలు దేరిన గ్రంథమునుగూడ మనము చదువుచుందుమనియుఁ దెలియుచున్నది. నన్నయభారతములోని నలోపాఖ్యానము, శ్రీనాథుని నైషధము, చిత్రనళీయనాటకమునను నవన్నియు నొకేవిషయమునుగూర్చి వ్రాయఁబడినను దేని ప్రశస్తి దానికే కలదు; పూర్వగ్రంథములు వానికిఁ దరువాత వ్రాయఁబడిన గ్రంథములచే నడఁపఁబడుటలేదు; మన మన్ని గ్రంథములను గూడఁ జదువుచున్నాము. వాఙ్మయముగా భావింపఁబడు గ్రంథములకు స్వతస్సిద్ధమైన శాశ్వతత్వగుణమున్నదని దీని వలన గ్రహించుచున్నాము.

గ్రంథములకు స్వతస్సిద్ధమగు శాశ్వతత్వ గుణమెట్లు కలుగుచున్నదో యను విషయమునుగూర్చి యరయుదము. ఒక భాషలో వెలువడు గ్రంథజాలమును శాస్త్రగ్రంథములు, వాఙ్మయమునని రెండు తరగతులుగా విభజింపవచ్చును; శాస్త్రగ్రంథములన్నియు మన జ్ఞానము నభివృద్ధి చేయుటకుపయోగపడుచు; శాశ్వతత్వగుణము లేనివై ; ప్రాఁతవడుచు నశించుచు మనబుద్ధిని వికసింపఁ జేయుచున్నవి. వాఙ్మయముగాఁ బరిగణింపఁబడు గ్రంథములు మన కుల్లాసమును గల్పించుచు, శాశ్వతత్వ గుణముగల్గి ప్రాఁతవడక, నశింపక, మన మనంబులందు రసోద్రేకమును గల్పించి; చిత్తమున కానందమును సమకూర్చుచున్నవి. శాస్త్రగ్రంథములలోని విషయములను బూర్తిగా గ్రహించిన తరువాత మన మా గ్రంథములను దిరిగి చదువనిచ్ఛయింపము. అవసరమువచ్చి

నపుడు మనము మొదటఁ జదివిన గ్రంథమునే జూచి యా విషయమును గుఱించి మరల జ్ఞాపకముచేసికొనవలయునను నియమములేదు. వాఙ్మయగ్రంథముల విషయమట్టిదికాదు. గ్రంథస్థవిషయమును జదివినప్పుడుగాని, దానినిమరలజ్ఞప్తికిఁ దెచ్చికొనినపుడు గాని, మన మనంబులలో నొకవిధమైన యుద్రేకము బుట్టుచుండును. ఈ యుద్రేకము బుట్టుటకు గ్రంథస్థవిషయము ప్రత్యక్షముగా గోచరించు చుండుటావశ్యకము. ఇట్లుద్భవించిన యుద్రేక మావిషయజాలము మన యెదుట నున్నంతకాలమును నుండి నశించును. రసోద్రేకము యొక్క యశాశ్వతత్వమే గ్రంథమునకు శాశ్వతత్వగుణము నాపాదించుచున్నది. ఒకసారి యనుభవించిన రసానందమును మరల నానందింపవలయునని మొదటఁజదివిన విషయమునే మరలఁ జదివి యారసానందమును బడయఁగలుగు చున్నాము. కావుననే యా గ్రంథమును మరలమరలఁ జదువవలసిన యావశ్యము గలుగుటయు, నా గ్రంథమునకు స్వతస్సిద్ధమైన శాశ్వతత్వగుణము గలుగుటయు సంభవించుచున్నది.

మానవ స్వభావము శాశ్వతమైనది. ఇందుగల్గు నుద్రేకములు మాత్రము తాత్కాలికములయి, సర్వత్ర నుద్భవించుచు, నశించుచునుండును. ఒకజాతి మానవులందఱును నొకే స్వభావములుగలవారై యుందురు. మానవస్వభావము సముద్రమువలె విశాలమైనదియు, శాశ్వతమైనదియునై యెపుడుండుచుండును. మానవుల మనంబులం దుద్భవించు నుద్రేకము లలలయట్లప్పటి కప్పుడు పుట్టుచు నశించుచునుండును. అలలెన్ని పుట్టి నశించినను సముద్రమునందెట్టి మార్పును

గలుగనట్లుమనయందెన్ని యుద్రేకములుబుట్టినశించుచున్నను మానవస్వభావమునందెట్టి మార్పును గలుగదు. కాలవాహిని నుండి పోనుపోను మానవుల భావము మాఱుచుండునేగాని మానవస్వభావము నం దెట్టిమార్పును గలుగదు. ఇందుమూల మున నే మన తాత ముత్తాతల నలరించినగ్రంథమ్ములును వాని యందలి విషయజాలమును మనలను మన తరువాతి తరముల వారిని గూడ రంజింపఁగలుగుచున్నవి. ఇందు మూలముననే వాఙ్మయముగా భావింపఁబడు గ్రంథములకుఁ బ్రాతఁవడుట, గాని, వినాశము చెందుటగాని యుండదు. ఇవియన్నితరముల వారిని నలరించుచున్న కతంబుననే వీనికి స్వతస్సిద్ధమైన శాశ్వత త్వగుణము గలుగుచున్నది. మనవాఙ్మయములోని రామలక్ష్మ ణుల సౌభ్రాత్రము; ద్రౌపది పరితాపము; దమయంతివియో గము; సావిత్రిపతిభక్తి; గదపండువు చేయునప్పటి భీముని యుత్సాహము; మున్నగునవి జాతిసామాన్యములు. వీనిని గూర్చి యాయా కవిచంద్రులు వ్రాసిన వ్రాఁతలను జదివి నవు డాయా మానవుల మనంబులందుద్భవిల్లు నుద్రేకములు భిన్నములుగానుండి, యాయావిషయముల యెడల నాయా చదువరులకు భిన్నభిన్నములగు చవులు వుట్టుచుండును. కావు ననేనొక్క గ్రంథమునుగూర్చి భిన్నపురుషులకు భిన్నాభి ప్రాయములు గలుగుటకు సావకాశము కల్గుచున్నది. వీని నన్నింటినిజూడ వాస్తవ విషయములను జూచినప్పుడు తనకుఁ గల్గిన యుద్రేకమును వానితోఁ నిలిపి ప్రకటించి, చదువరుల మనంబులందుఁగూడనట్టి యుద్రేకకల్పనము గావించి వారి నారసము ననుభవింపఁజేయును. ఇట్టియుద్రేకములను బ్రేరేచు

సామర్థ్యము మీఁదనే గ్రంథముయొక్క ప్రశస్త్యము ఆధార పడియుండును. రసోద్రేకమును గల్పించి యానందము నొడఁ గూర్చునట్టి గ్రంథములే వాఙ్మయముగా భావింపఁబడుచున్న వనియు, వానికే సహజమైన శాశ్వతత్వగుణ ముండుననియు గ్రహింపఁగలుగు చున్నాము.

గ్రంథమునకుఁగల రసావేశకల్పనా సామర్థ్యమే గ్రంథ కర్తయొక్క వ్యక్తిత్వమును వాని రచనలో ప్రతిబింబించున ట్లొనర్పఁగలుగుచున్నది. మన మేవస్తువునైనఁ జూచినపుడు మన కందఱకు దానికిసంబంధించిన యొకేసంగతులు కనబడుచుం డును; వీనినిగూర్చి వ్రాసినవ్రాఁతలెల్ల యొకేవిధముగనుం డును. గులాబి (పువ్వు) వర్ణనమెవరుచేసినను నొకేవిధముగ నుండును. కక్కులవంచలుగల్గి గుండ్రని చిన్నయాకులగల ముండ్లపొదకుఁబుట్టుపువ్వు. ఇది గుండ్రముగానుండి, చక్కని సువాసన నీనుచుండును. ఇదికొన్ని రేకులు కర్ణికచుట్టు చుట్టు కొని యుండుటవలన నేర్పడును. దీనిమధ్య పొట్టికింజల్కము లుండును. మొదట చెట్టు మొగ్గలను దొడుగును. ఈ మొగ్గ క్రమముగా నెదిగి విరిసి వాడిపోయి నశించును. కాయలు కాయదు. అంటులవలన నీజాతి వర్ధిల్లుచుండును. ఈవర్ణనము నెవ్వరుచేసినను నొక్కటిగనేయుండి, దాని సాధారణధర్మ ములు ప్రకటనమగును. ఈవర్ణన మనబుద్ధిని వికసింపఁజేసి దానిని పెంపొందించును. ఇది కేవలము శాస్త్రనిష్ఠగల రచన మగును. మనము గులాబిపూవును జూచినపుడు మనయందొక కొన్ని భావములుపుట్టుచుండును. ఒకనిమనమునందుఁ బొడమిన భావములుమఱొకనియందుఁ బొడమిన భావములకుభిన్నముగా

నుండును. దానినెందఱుచూతురో వారందఱకు నన్నిరక ములభావములు వారివారిమనంబులలో సంకురించును. ఆయా మానవులు వారివారికిఁగలిగిన భావములనువ్రాసి ప్రకటించి నచో నవియెల్ల భిన్నభిన్నములగు రచనలయి యొక్కొకటి దానిదాని రచయితయొక్క మనోగతభావములను వెలయిం చుచు వానిప్రత్యేకతను వెల్లడించునవై వానిమనోవికారము లను బ్రతిబింబించుచుండును. ఇట్లుచేయుటలోఁ గవిదానికి సం బంధించిన కొన్నిరసవత్తరములగు విషయములను జేర్కొ నుచుఁ, దనమనంబునందు వానిచే నెట్టిరసములు పుట్టుచుం డునో వానిని బ్రకటించుచు రచనము గావించుచుండును. ఇట్టి రచనము వాఙ్మయశ్లాఘ్యగుణకలితమైన దగును: గ్రంథకర్త యొక్క ప్రత్యేకతను బ్రతిబింబించుచుండును, చదువరుల మనంబునందు రసోద్రేకకల్పనఁ జేయుచుండును. యథార్థవిష యములకు రసావేశసమ్మేళనము గలిగినపుడే యవి రచయిత యొక్క ప్రత్యేకతను జాటుసామర్థ్యముగలవి యగుచుండును.

గ్రంథకర్తకుఁగల రసావేశకల్పనా సామర్థ్యమే యాతఁడు రచించిన గ్రంథమును మానవజీవితము యొక్క విమర్శనము గను, వివరణముగను బరిణమింపఁ జేయును. ఇట్లు వాఙ్మ యము నందలి గ్రంథములన్నియు మానవజీవితముయొక్క వివరణములు, వ్యాఖ్యలు, విమర్శనము లునైవిరాజిల్లు చున్నవి. ఒక కవి తన యనుభవములను, దాను జూచిన యితరుల యనుభవములను, వానివలనఁ దనయందుఁ బొడము రసా వేశముతో మేళవించి వానిని గ్రంథమునందుఁ బ్రకటించు చుండును. ఇట్లుప్రకటించునపుడు కేవల బాహ్యావి యము

లగు స్థితిగతులు, ప్రయత్నాదులు, భావములు వివరింపును. మానవజీవితమన్న నీబాహ్యవిషయములుగావు. ఆయా విషయములకు సంబంధించిన రసావేశమే యాయామానవుల జీవితము. రసావేశమే మానవుని యందలి ప్రేరేపణశక్తి, ఇదియే మానవులకుఁగల యభిరుచులకుఁ గారణభూతము, ఇదియే యాయా మానవుల జీవితమును నిర్ణయించు మూల శక్తి, దీని మూలముననే మన శుద్బోధము గలుగును. జీవితమునకు సంబంధించిన విషయములన్నియుఁ గాడ హృదయమునందుఁ బుట్టుచుండును. కవిహృదయగతభావములను బ్రకటించు గ్రంథమే చదువరుల మనంబును నట్టి భావమును బ్రేరేపును. ఇట్టి గ్రంథ మేదికలదో యదియే మానవ జీవితముయొక్క వాస్తవమగు నుత్కృష్ట వివరణముగఁ బరిఢవిల్లుచుండును. మానవజీవితమును బ్రకటించునవి చరిత్ర గ్రంథములు. చరిత్రగ్రంథములు యథార్థవిషయములను బ్రకటించుచుండవలయును. అవి మనుష్యులను, వారికి సంబంధించిన విషయజాలమును బ్రకటించుచుండును. వాస్తవత్వము, సమగ్రత, సంపూర్ణత, నిష్పక్షపాతవిషయ నివరణము ననునవి చరిత్రగ్రంథముల కుండవలసిన లక్షణములు. ఇట్లుండ మన మొక కొన్ని చరిత్రగ్రంథములను మాత్రము వాఙ్మయముగా గ్రహించుచున్నాము. చదువరుల మనంబులందు రసోద్రేక కల్పనఁ గావింపఁగల చరిత్రగ్రంథములు మాత్రమే వాఙ్మయముగాఁ బరిగణింపఁ బడుచున్నవి రసోద్రేకము

గల్పించుగుణము చరిత్రగ్రంథమున కెంత కెంతయుండునో యంతమాత్రపు వాఙ్మయత్వగుణమే దాని కుండును. చరిత్రల ముఖ్యలక్షణములగు వాస్తవత్వ సంపూర్ణతా నిష్పక్షపాత ప్రకటనాది గుణములలోఁ గొన్ని కొఱంత పడియుండి, రసోద్రేక కల్పనా సామర్థ్యము గల గ్రంథములను జరితాత్మకాఖ్యాయికలనుచున్నారు. ఇవి మనజీవితములకు సంబంధించిన భావములను మనకు గలుపుచు, మనయందు దుద్రేకము నుత్పాంగఁ జేయుచుండును. ఉత్కృష్టములగు చరిత్రగ్రంథములు చారిత్రక ధర్మములతోను వాఙ్మయధర్మములతోను నలరారుచుండును. చరిత్రకారుఁడు విషయములను యథార్థముగను, సమగ్రముగను, నిష్పక్ష పాతములను వెలయించునపుడు వానిని జాలితాగాఁ బ్రక టింపఁ గూడదు. ఆయా పురుషులను సజీవులై మనయెదుట మెలఁగుచు, నాయాకార్యములను మన కండ్లయెదుట సాధించుచున్నట్లు ప్రకటింపవలయును. ఆయాశకములను, నప్పటి మహామహులను, వారొనరించిన ఘనకార్యములను, మనకుఁ బ్రసన్నములగునట్లు ప్రకటించుచు, నాయాదివ్యపురుషుల జీవితాదులవలన మనమునేర్చుకొనవలసిన నైతికవిషయములను త్తే జింపఁజేయుచు వ్రాసిన రసోద్రేకపూరిత రచనలను చరిత్ర గ్రంథమే వాఙ్మయమగును. ఆయా మహాపురుషుల జీవితములను జదువుటవలనఁ గలిగిన యుద్రేకముల ఫలితములుగఁ గొందఱ జీవితము లుత్కృష్టములును నాదర్శపాత్రములును నగుచున్నవి. ఇందుమూలముననే జీవితచరిత్రలను వాఙ్మయ

విభాగమేర్పడినది. ఒక చరిత్రగ్రంథములందే గాదు, విమర్శ గ్రంథముల పట్లగూడ నివియన్నియు వర్తించుచుండును. వాస్తవమును రసోద్రేకముతో మేళవించి వ్రాసిన విమర్శన ములే వాఙ్మయముగా నేర్పడి వానిని లక్షణగ్రంథములనుండి వేఱు చేయుచున్నవి.

రసోద్రేకకల్పనము ప్రధానగుణమయినప్పుడు వాఙ్మయ మేర్పడును; విషయతత్త్వమునుబట్టి రసోద్రేక కల్పనమునకుఁ దావేలేనియపుడు శాస్త్రగ్రంథముత్పన్నమగును. ఈవిషయము వాఙ్మయగ్రంథములకును శాస్త్రగ్రంథములకుఁగల భేదమును సూచించుచున్నది. శాస్త్రదృష్టి కలవాఁడు ఆయావస్తువులకుఁ గల పరస్పరసంబంధములను, వానికిఁగల పోలికలను, వానికిఁ గల సామాన్యలక్షణములను, వాని వానికిఁగల యనుగమ ములను వర్గీకరించి వానికి సంబంధించిన విజ్ఞానమును బ్రక టించును; కొన్నిసిద్ధాంతములను వివరించును. వాఙ్మయదృష్టి కలవాఁడు ఆయావస్తువుల ప్రయోజనమునుగూర్చియు, దాని జీవితమునుండి మానవుఁడు నేర్చికొనవలసిన జీవితాదర్శము లను గూర్చియు నారయును. వస్తువులకు సంబంధించిన కొత్త భావములను, సంపూర్ణాభిప్రాయములను వెల్లడించుచు, వానికిని మనకునుగల సంబంధమును గూర్చి చెప్పును. పుష్పము యొక్క బాహ్యాన్వయరూపాదులనుగూర్చి శాస్త్రము ముచ్చ టించును. పుష్పముల కోమలత్వము, సౌందర్యము, సౌరభము, వానియుద్రేకకల్పనాశక్తి, వాని జీవితమునకును మానవజీవిత మునకును గల నైతికవిభావనములను గూర్చియు వాఙ్మయ

దృష్టిగలవాఁడు గడించును. మానవులహృదయములు కుసుమ
కోమలములుగ నుండవలయుననియు, వారు సాధ్యమగునంత
యందముగాను, శుభ్రముగానునుండి వికసితవదనములతో నల
రారు చుండవలయుననియుఁ, గీర్తిశ్రీ శోభిల్లుచుండవలయు
ననియు, హృదయనైర్మల్యమును దృక్ప్రసారములచే సూచిం
చుచు నందఱ నలరించు స్వభావముతోఁ జెన్ను మీఱియుండ
వలయుననియు, వానిని జూచినపుడు మన మనంబులఁ
బొడమును.

"గీ. కుసుమ గుచ్ఛంబునకుఁబోలె బొనఁగుశౌర్య
మానవంతుని కివి రెండు మహితగతులు
సకలజనమస్తక ప్రదేశములనైన
వనమునందైన జీర్ణభావంబు గనుట"

[భర్తృహరి-నీతి-26]

వంటి నీతిబోధనమును జేయును.

రసోద్రేక కల్పనమే వాఙ్మయముయొక్క ముఖ్యలక్షణ
మయినప్పటికిని దాని కితరలక్షణములుగూడఁ గలవు.
1. భావనాశక్తి 2. ప్రజ్ఞావిశేషము - లేక ధీగుణ సంపన్నత,
3. రచనాపద్ధతి లేక రూపము అను నితర లక్షణములు
వాఙ్మయమునకుఁ గలవు.

రసోద్రేక కల్పన మన్ని కళలకును సామాన్యలక్ష
లక్షణము. సంగీతము సూటిగా మన మనంబుల నలరించి,
రసోద్రేకకల్పనమును గావించును. మన్నమోఁబుఁగని భాషలోఁ

బాడినను, నెట్టియర్థమును లేని రాగాలాపనములను వినినను మనకు సంతోషాదులు గలుగుచునే యుండును. సంగీత మెట్టి యవలంబమును నక్కఱలేకయే రసోద్రేకమును బుట్టించును. శిల్పము చిత్రలేఖనము, వాఙ్మయము ననునవి యితర మగువాని తోడ్పాటులేకుండ రసోద్రేకమును గల్పింపఁజాలవు. శిల్పమొక యందమైన మూర్తిని నిర్మించి మనలను రంజించి మనకానందము నొడఁగూర్చును. శిల్ప మేదోయొక సుందరమగు మూర్తియొక్క నిర్మాణము తోడ్పాటుతో రసోద్రేకమును మనయందుఁ బొడమఁ జేయుచున్నది. చిత్రలేఖనము రమ్యముగా నుండు రంగుల సమ్మేళనముతోఁ జక్కనిచిత్తరువును నిర్మించి, దానిమూలమున మనల నలరించి, మనయందు రసోద్రేకము నుద్భవింపఁజేయుచున్నది. ఇఁక వాఙ్మయమున్ననో భావములతో డ్పాటుతో మన మనోవీథి నొక కొన్ని రంజకములగు విభావనలను గల్పించి, వాని వలన మన మనంబుల నలరించి, మనయందు రసోద్రేకమును గల్పించుచున్నది. కొన్ని వస్తువులను, కొందఱు మనుజులను కొన్ని ప్రత్యేక చేష్టలను మన యూహాప్రపంచమునఁ బుట్టించి వానినిగూర్చియాలోచింపమనబుద్ధిని ప్రేరేచి, యాయాలోచనా ఫలితముగ మన మనములను రంజింపఁ జేయునది భావము. ఇట్టిభావములుగల వాఙ్మయముత్తమజాతి వాఙ్మయముగాఁ బరిగణింపఁబడుచున్నది. ఉత్కృష్టభావములను గల్పింపఁగల శక్తియే భావనాశక్తి. వాఙ్మయముయొక్క ముఖ్యలక్షణ మయిన రసోద్రేకము కేవల భావప్రేరితమగుటచే నుత్కృష్ట

భావములకలిమి వాఙ్మయముయొక్క ద్వితీయ లక్షణ మయినది.

వాఙ్మయమునందు భావనాశక్తికిఁ దరువాత ప్రజ్ఞా విశేషములేక ధీగుణసంపన్నత. ఇది విషయములను సేకరించు టలోను, ఉత్తమవిషయము నితివృత్తముగా గ్రహించి, దాని నాహ్లాదజనకములగు రసోద్రేకముల నుత్పన్నముగావించునట్లు రచియింపవలయునను తలంపునుబుట్టించును. ఉత్కృష్టవిషయ ముత్కృష్టభావముల కాలవాలమయి యుత్కృష్టమగు రసో త్పత్తికిఁగారణభూతమగును. ఇట్టియుత్తమభావములనుజక్కఁగఁ బ్రకటించుటలోనే గ్రంథకర్తప్రజ్ఞ వ్యక్తమగుచుండు. గ్రంథ కర్తయే యుత్తమవిషయమును లేక వాస్తవమును నాధార ముగఁజేసికొని గ్రంథరచనము గావించునో దానిమీఁద నా గ్రంథముయొక్క ప్రాశస్త్యము కొంతవఱ కాధారపడియుం డును. విషయప్రకటనమును గావించునప్పుడు కర్త తనప్రజ్ఞాను సారముగ హృదయంగమములగు రసములు వెల్లివిరియునట్లు రచింపవలయును. లేనిచో విపరీతము లుత్పన్నములగును. తగి నంత ధీవైశద్యమును బాటించి రచనమును గావింపనిచోఁ దీవ్రమగురసోద్రేకము ప్రచండకోపాదులుగఁ బరిణమించును. త్వరగలయుద్రేకము చిరాకుగఁ బరిణమించును. అసత్యవిష యముగాని దోషముతోఁగూడిన విషయము గాని యసహ్యా రసోద్రేకోత్పత్తికిఁ గారణభూతమగును. రచించినదానిలో నేదోయొక గొప్పవిశేషము లేనిచో నుత్కృష్టరసోద్రేకము

పుట్టదు. కావున వాస్తవములను ప్రజ్ఞావిశేషము మెఱయునట్లు రచించి గ్రంథముత్తమరసోత్పత్తి కారణమయి చదువరుల నలరించుచు, నుత్తమవాఙ్మయముగా భావింపఁబడును.

రసోద్రేకమును బురిగొల్పునుత్కృష్టభావములను, విషయములను భాషయను పరికరము సహాయమునఁ బ్రకటింతుము. విషయప్రకటనమున కాధారభూతమయిన భాషయొక్క రచనావిధానము భావాదుల యర్థములను బోధింపఁజాలకఁబోయినను వానికొక వింతశక్తి నొసఁగుచుండును. విషయమును హృద్యమగురీతిని బ్రకటించినపుడే యది రంజకముగా నుండును. కావున విషయప్రకటనావిధానమగు పదప్రయోగవిన్యాసము సారస్వతాంగముగా నేర్పడి సారస్వతముయొక్క రూపముగా భావింపఁబడుచున్నది. వాస్తవవిషయములు సార్వత్రికములయిరచయితయొక్క నైపుణ్యమునుబట్టి వింతస్వరూపమునుబొంది, మనలనలరించి, మనమనములందుఁజిరస్థాయిగా నెలకొనియుండును. శబ్దములకూర్పువలన నవి ప్రకటించు విషయమునకు రామణీయకమును, బటుత్వమును గల్గును. సానబెట్టక మణిప్రకాశింపనట్లు భావమెంత యుత్కృష్టమైనదైనను దానిని బ్రకటించుభాషయొక్కస్వరూపముత్తమమైనదయినపుడే దానికి శోభగల్గును. వాఙ్మయములోని లోకోక్తులన్నియు నుత్తమభాషాస్వరూపమును బొందిన మానవానుభవములు. ఆరూపమును మార్చిన శబ్దశక్తివలన వానికిఁ గలిగిన పటుత్వము నశించి సామాన్యము లగును. "ముసలిగదా పుట్టినల్లు

ముఖోత్ప్రేక్షితకున్"? [మను. vi అ. 47] అను నల్లసానివాని వాక్యము "మునలిశనముకోణముకు గారణభూతమయినది" యనువాక్యముగా మార్చి ప్రకటించినపు డీవిషయము తేట పడును. మనభావములను జక్కగాం బ్రకటించు రచనా విధానము విశేష పరిశ్రమవలన నలవడునదే కాని, తాత్కాలికముగం బుట్టినది మాత్రముగాదు. స్వతస్సిద్ధమైనశక్తి నిరంతర కృషిచే వన్నెకెక్కును. భాషయందలి పదముల నేర్చి, కూర్చి, తీర్చి, రసోదంచితముగానంతరించి విషయప్రకటనముగావించు కళాకౌసలము తీవ్రపరిశ్రమవలన నలనునునేగాని, దానంతనది వచ్చునదిమాత్రము గాదు. ఎంత యుత్సాహ గలవాండైనను శ్రమపడిననేగాక కళాకుశలుండు కాంజాలడు. కళావైదగ్ధ్య మలవడినతరువాత వ్రాసిన వ్రాతకే శోభగల్గును. సమోచితమగు ప్రకటనాంగమును నిర్ణయించి, దాని నుచితమగు రూపమును బొందించుటే కవియొక్క నైపుణ్యము.



కవిత్వము

[illegible]

కవిత్వ మొక సృష్టి, ఈసృష్టి రెండు విధములు. బహిస్సృష్టి; అంతస్సృష్టి. బహిస్సృష్టి యనఁగా దృశ్యమాన మగు జడజగత్తు ఒక సృష్టి. దాని పరమార్థము ఆ సృష్టి. జడత్వము ప్రధానముగా భగవంతుఁడు కావించిన ఆ సృష్టినే కవి పరమార్థము ప్రధానముగా సృజించును. బుద్ధిమంతులు ప్రపంచము మాయయని చెప్పినారు. ఏలయన, దృశ్యమానమగు జగత్తంతయు నశ్వరముగనేయున్నది. అనశ్వరమైన దాని పరమార్థమును గనుఁగొనలేనంతవఱకు దాని బాహ్యాకారమే మనకు సత్యము. పిమ్మట మిథ్య; అనఁగా తేలినది. ఉన్నదెదాని పరమార్థ మొక్కటే. కవి సృష్టి కీపరమార్థమే పదార్థము. అనఁగా జడప్రకృతి యను పదార్థమునకుఁ బ్రతిసత్యము నొసఁగు పరమార్థమే కవిసృష్టికి పదార్థము. కనుక కవిసృష్టి యంతయుఁ దేవ మాయము. అందు నశ్వరమగు జడత్వమేమియు లేదు. పరిష్కరించినచో జగత్సృష్టి జడత్వప్రధానమనియుఁ, గావ్యసృష్టి సత్త్వప్రధానమనియు దేలును.

కవిత్వమునకుఁ దత్త్వమునకుఁ గల సంబంధమును Plato మహాశయుఁ డిట్లు చెప్పినాఁడు:

"Poetry is three removes from the truth, being but an imitation by the Artist of the imitation in life of an idea in the mind of God."

భగవంతుని మనస్సులో జనించిన యొక సంకల్పమునకు సృష్టి యనుకరణము. ఆ సృష్టికిఁ గావ్య మనుకరణము. కనుక కవిత్వము తత్త్వమునకు మూఁడు మెట్లు క్రిందయని Plato వాదము. Plato కేవలము తార్కికునివలె మాట్లాడు చున్నాఁడు. కాని యథార్థము నరసినచో నిట్లు తోఁచును. ప్రకృతి భగవత్సంకల్పమున కనుకరణము. భగవత్సంకల్పము వ్యక్తమగుటకుఁ బ్రకృతి యను జడపదార్థము నాశ్రయించినది. ఆ సంకల్పముపరమార్థము నణఁగుపడిపోయి వట్టి జడ రూపమే వ్యక్తమగుచున్నది. ఈ సృష్టి ననుకరించుటలోఁ గవి చేసిన సంస్కారమేమి? దాని జడత్వమును దొలఁగించి తత్త్వమును బ్రకాశింపఁజేసినాఁడు.

కనుక సృష్టిలో వ్యక్తము కాఁజాలని భగవత్సం కల్పము కావ్యమున వ్యక్తమైనది. కాఁగా Plato చెప్పినట్లు కవిత్వము ప్రకృతికంటె నొకమెట్టు దిగఁజారక యెగఁబ్రాఁకి నది. అందుచేఁ దత్త్వమునకు మూఁడడుగులు దూరమగుటకు బదులు తత్త్వసాయుజ్యమును బొందినది. ఇప్పుడు దీని నొక విధముగాఁ జెప్పవచ్చును. భగవంతున కొక సంకల్పము కలిగినది. దానిని సృష్టియను కావ్యరూపమున వ్యక్తము చేసినాఁడు. రసికులు దీనినిగాంచి ముగ్ధులైరి; అలసు లుదాసీనత వహించిరి. తార్కికులిది మిథ్యయనిరి. కవిలో నీ రసికత్వము,

తా_త్త్వికతగలవు. కవి సృష్టినిగాంచి దాని త_త్త్వము గ్రహించి ముగ్ధుఁడైనాఁడు. అలసులగు లోకులకు దీనిని వ్యాఖ్యానము చేసి వివరించుచున్నాఁడు. Mathew Arnold మహాశయుఁడు 'Poetry is the Criticism of Life' అనుటలో నిదే పరమార్థము. Life అనఁగా బ్రకృతి (Nature) అని నాయర్థము.

కాలము గడచిన కొలఁదియు లోకు లీప్రకృతికి దూరమగుచున్నట్లున్నది. అనఁగా సృష్టికిఁ బ్రాచీనత్వము ఘటిల్లుచున్నది. ఈ ప్రాచీనత్వము కేవలము అధ్యాస; అనఁగానారోపితము. ఈ యధ్యాస లోకుల దృష్టిలో మాత్రమే. కనుకనే లోకము పూర్వమువలె నేఁడు సృష్టిని వ్యాఖ్యానము చేయలేకున్నది. సృష్టిరహస్యమును సృష్ట్యాదికి సన్నిహితములైన వేదములవలె నేఁడు మనము వ్యాఖ్యానము చేయలేము. సమకాల గ్రంథమును సమకాలికులు వ్యాఖ్యానముచేసినంత సత్యసన్నిహితముగ భావికాలము వారు చేయలేరు. అంతకంటె బాగుగ చేయవచ్చును గాని సత్యసన్నిహితముగ మాత్రము చేయఁజాలరు. అట్లే సృష్టిని వేదములు చేసినంత సత్యముగ నర్వాచీనకావ్యములు వ్యాఖ్యానము చేయలేవు. కాని యీ వ్యాఖ్యానముయొక్క సత్యత కవియొక్క ఋషిత్వముమీఁద నాధారపడియుండును. అనఁగాఁ బ్రకృతికిఁ బ్రాచీనతార్వాచీనతలు లోకము దృష్టిలో మాత్రమేకాని యథార్థముగానది ప్రత్యగ్రము, అనఁగా నభినవము. దాని విషయములో కాలము సంజ్ఞామాత్రము. అది కేవలము (Absolute) కాలమునునిట్లు

కేవలముగా గణింపఁగల వాఁడొక్కఁడుఋషి. తరువాత నిట్టి దృష్టికర్తృతగలవాఁడు కవి. కవిఋషిత్వమును వృద్ధిబొందించుకొను కొలందియు నీ వ్యాఖ్యానము సత్యసన్నిహితమగుచుండును. అందుచేతనే "నానృషిఃకురుతేకావ్య" మ్మను వాక్యము పరమసత్యము.

౨

దృష్ట్యంతరముచేఁ గావ్యసృష్టి మఱల ద్వివిధము. ఒకటి కవి స్వతంత్రసృష్టి. రెండవది పఠిత అనుసృష్టి. పఠిత యనఁగా విమర్శవంతుఁడు, సహృదయుఁడునగు పఠిత. కవి స్వతంత్రసృష్టి కావ్యస్వరూపమునను, పఠిత యనుసృష్టివ్యాఖ్యాన రూపమునను గోచరించు చున్నవి. ఈసందర్భములోఁ గవి భగవంతుని స్థానమును, పఠిత కవిస్థానమును నాక్రమించు చున్నారు.

దృశ్యమానమగు జడప్రకృతిలో భగవంతుని సంకల్పము మఱుఁగుపడినదనియు, దానిని గావ్యములోఁ బ్రకాశింపఁజేసినవాఁడు కవియనియు వెనుక చెప్పితిని. పరమార్థము వ్యక్తమగుటకుఁ బదార్థమత్యవసరము; అర్థము వ్యక్తమగుటకు శబ్దమువలెఁబదార్థము నాశ్రయింపనంతవఱకు భగవంతుఁడు నిర్గుణుఁడు. ఈనిర్గుణ బ్రహ్మము మన దృష్టి కతీతము. అందుచేతనే భగవంతుని మనము చూడలేము, కనుకనే బుద్ధి

మంతులు భగవంతుఁ డగోచరుఁడే కాక యవాఙ్మానస గోచరుఁడనియుఁ జెప్పినారు.

ఇట్టి నిర్గుణతత్త్వము ప్రకృతి నాశ్రయించి సగుణమగుచున్నది. చూడగలవారు చూచుటకుఁగాని, చూడఁజాలని వారికిఁ జూపుటకుఁగాని యిదియే యవకాశము. ఈయవకాశమును సమగ్రముగ నుపయోగించుకొని లోకులను ప్రబోధించువాఁడు కవి. ఈతత్త్వబోధలోఁ గవిది హృదయంగమమగు పద్ధతి. పిల్లవానికి "క్రోధము" అను భావమును దెలుపవలయునన్నచో నయ్యవారు వాగ్రూపమున నెంత వివరించియు హృదయమున కెక్కింపఁ జాలఁడు. క్రోధమును సూచించు చిత్రమును జూపుచోఁ బిల్లవానికి నది హృదయమునకు హత్తియాజ్ఞానము వానికి స్థిరముగా నిలుచును. ఇది Objective teaching. సృష్టిరహస్యమును వ్యక్తముచేయుటలోఁ గవి పద్ధతి యిట్టిది. కవి యుపదేశించు ధర్మమే ఋషియు నుపదేశించును. కాని ఋషి పద్ధతి నీరసము; హృదయమును హత్తదు.

జగద్రహస్యమును వ్యక్తముచేయుటకుఁ గవియొక సూక్ష్మజగత్తును సృష్టించును. ప్రత్యక్షప్రపంచమందు నసంబద్ధములుగాఁ దోఁచు విషయకలాపము కావ్యప్రపంచమునందు నానుషంగికములు, నవినాభావములునై యుండును.

"Poetry is an arrangement of reality" అని Moulton పండితుఁడు. లోకమునందుఁ బ్రియులుగలరు;

వెన్నెలలుగలవు. కాని కావ్యమునందు వీని కవినాభావ సంబంధముగలదు.

"నాయెడ నీయెడం దవుల నాకయి నీకయి యారటింప నీ,
లోయలలోపలన్ సెలల లోపల, జొన్న పొలాలలోపలన్,
హాయిగ హాయిగాఁ గలిసియాడుద మీతొలినాఁటి రాతిరిన్
గాయును జందురుండుమనకై జగమెల్ల వెలంది వెన్నెలల్."

(నా 'చారణి' నుండి)

వెన్నెలలు ప్రియులకొఱకే కాయుచున్నవని ప్రత్యక్ష ప్రపంచమున నిర్ణయములేదు. కావ్యప్రపంచమున నీకార్య కలాపమునకంతకునంబంధమునిర్ణయింపఁబడుచున్నది. ప్రత్యక్ష జగత్తులోఁ బరస్పరాపేక్షములుగాని విషయములు కావ్య మునం దేకసూత్రమున సంఘటింపఁబడుచున్నవి.

"అలసలఘు ప్రయాణముల నల్లనల్లన కాలిబాట, న
చ్చెలువయు రాకుమారుఁడును జేరిరి కొండొకసేపులోనన
పొల్లముసు; క్రొత్తదంపతుల పోడుములన్ బొడసూపువారిపై
కలకల నవ్వెనాఁ గలువ కన్నెలరాయఁడు గాచె వెన్నెలల్.

(నా "చారణి" నుండి)

లోకములోని చంద్రికకునర్థముగన్పట్టదు. కావ్యమునం దర్థములేనిది జీవింపదు. చంద్రజ్యోత్స్నకుఁ బ్రియుల సమా వేశమునకుఁ గావ్యమునందుఁ గార్యకారణ సంబంధము

సమర్థింపఁ బడినది. "In Art no detail liveth to itself" అని Moulton పండితుఁడు. ప్రకృతిలోని యీ యేకత్వము వాక్కుచే వివరింపరానిది. కనుకనే సృష్టిలో నిరర్థకముగఁ దోఁచు సర్వమును గవికావ్యములలో సార్థకము చేయు చున్నాఁడు. ఇది కవిసృష్టి.

ఇఁకఁ బఠితసృష్టి. "To fell freshly and deeply is not only characteristic of the Artist, but also of the reader. The first finds delight in creation and the second in discovery" అను Dr. Hamilton Mabie. సృష్ట్యంతరితుఁడైన పరమాత్మను గవి యెట్లు గుర్తించుచున్నాఁడో కావ్యాంతరితుఁడైన కవిని పఠితి యట్లు గుర్తింపవలయు. జడజగత్తున కాత్మ భగవంతుఁడు. కావ్యమున కాత్మ కవియే. కావ్యాంతరితుఁడైన కవిని గుర్తించి యవ్యయానందసిద్ధిని దొరికించుకొను రసికులు యోగులు.

మానవుఁడు లేనిచోఁ సృష్టియే లేదు. అట్లే పఠిత లేనిచోఁ గావ్యమే లేదు. మానవుఁడు తన యాత్మను విశ్వాత్మతో సమన్వయించి చూచుకొనునపుడే సృష్టికి సార్థకత; పఠితి తన యాత్మను గావ్యాత్మతో మేళవించి గ్రహించుకొనినపుడే కావ్యమునకు సార్థకత.

"Music as well consists in the ear as in the player." శ్రోతలేనిచో గానమే లేదు.

"చివురులే నీపాట సిరిరూపమొత్తెనో
చిగురురూపంబెత్తి చెలఁగునో నీపాట
కొసరిగొంతెత్తి దిక్కులఁజాటు నీపాట
కుసుమాస్త్ర సమరసంకులశంఖరావమో
చైతన్యరససుధాసారమ్ము గురియుసం
గీతమ్ములోన రాఁగిల్లు నీవిశ్వమ్ము
విధురనై రాశ్యనిర్విణ్ణమానసములన్
మధురించు కోకిలమ్మా! నీకు స్వాగతమ్ము."

(నా "ప్రణయపథి" నుండి)

అని కవి సమన్వయము చేయువఱకుఁ గోకిలపాట కర్థమేలేదు. కనుక పఠిత కావ్యస్థితి కొకహేతువు. జీవాత్మ పరమాత్మలకుఁగలబంధమే ప్రకృతి. అనఁగా భగవంతుని, మానవుని కూడఁదీయునది ప్రకృతి. కావ్యమును, కవికిఁ బాఠకునకుఁగల యొకసంబంధవిశేషము. ఇరువురిలో నెవరు లేకున్నను నీబంధమేలేదు. "There is nothing like a poem absolute. Poetry is a function of sympathy between the author and his auidence." అని Kellet పండితుఁడు.

సృష్టిరహస్యమును విప్పి చెప్పుటకుఁ గవి సృష్టికర్త యంతవాఁడు గావలయును. కావ్యరహస్యమును గ్రహించుటకుఁ బఠితయుఁ గవియంతవాఁడు కావలయును. "A Critic is one who has failed in original work" అని Kellet పండితుఁడు. అనఁగాఁ గవియంతవాఁడు కాకున్నను

గవితో సమానమైనభావనాబలముగలవాఁడు కావలయును. లేకున్న కవితోపాటతీతభావనాపథముల విహరింపఁజాలఁడు.

కవిసృష్టి పఠితకు శబ్దార్థరూపమున సాక్షాత్కరించుచున్నది. అనఁగాఁ గావ్యప్రపంచముయొక్క వ్యక్తరూపము శబ్దార్థములు. కవిభావించిన రూపము పఠితకు సాక్షాత్కరించునది యీశబ్దార్థములమూలముననే కనుక కవికి "కావ్యఘటనానుకూలశబ్దార్థోపస్థితి" యుండవలయును. అనఁగా నీశబ్దార్థములు నిసర్గములు గావలయునేకాని కృతకములు గారాదు. కృతకములు, బలాదాకృష్టములు నగుచోఁ గావ్యమునకుఁ గ్లిష్టత వాటిల్లును. ప్రపంచమునందిట్టి కృత్రిమవస్తునిర్మాణము వృద్ధియగుచున్నది కనుకనే సృష్టిరహస్యమును దుర్గ్రాహ్యమగుచున్నది. మనోహరములు, యత్నోత్పన్నములు నగు ప్రకృతిచిత్రములు ఛేదింపఁబడి వానిస్థానమునఁ జక్షుఃపీడాకరములగు యంత్రాగారములు నిర్మింపఁబడుట సృష్టికర్త యభిమతమని యెవ్వఁడు చెప్పఁగలఁడు? ఇదియంతయు మానవునిచే బలవంతముగఁ గల్పింపఁబడినది. ప్రశాంతమై మనోహరమైన ప్రకృతియుత్సంగమున విశ్రమించి వేదఋక్కులు గానముచేసిన యార్యఋషి నేఁటి యీశిల్పవైషమ్యము గాంచినచో నావేదములు పాడఁగలఁడా?

ఋష్యాశ్రమములందు మృగములు పరస్పర వైషమ్యములు లేక యుండునవఁట. అనఁగా సృష్టి రహస్యమునకు దానివ్యక్తస్వరూపమునకు వైషమ్యములేదు. అప్పుడువ్యాఖ్యా

తకు శక్తియు లేదు. ఇట్లే కవి యాశయము లతని సృష్టిలో సువ్యక్తములుగావలయును. శబ్దము లొక్కొక్కతఱి మహాద్రోహము చేయఁగలవు. కవి యీవిషయమున జాగరూకత వహింపవలయును. అనఁగా వశ్యవాక్కు కావలయును.

బాహ్యసృష్టిని దిలకించి కవి దానిరహస్యమును భావించును. పఠితయు నట్లె కావ్యరహస్యమును గ్రహించును. శబ్దసామగ్రి యపరిపుష్టమగుచోఁ గవిసృష్టికిఁ బఠితయను సృష్టికి సామరస్యము పొసఁగదు. ఆధునిక కవిత్వములో నిదియొక గొప్పలోపము. నేఁటికవులకు భావనాబలము లేదనరాదు. ఆభావమును వ్యక్తము చేయఁగల శబ్దశక్తి లేదు. కనుకనే కవికిని పాఠకునకును బొత్తు కుదురుటలేదు; అర్థమునకుఁ బుష్టి, స్పష్టత యులవడుచో నాధునిక కవిత్వము మహోత్కృష్టమగు ననుటకు సుంతయు సందియము లేదు.

3

విశ్వసృష్టికిఁ గావ్యసృష్టికిఁ గొంతభేదము గలదని యెఱింగితిమి. సృష్టిలో నిరర్థకముగాఁ దోఁచు సర్వము కావ్యమునందు సార్థకము చేయఁబడుచున్నదనియుఁ దెలిసినది. ఇంతియు కాక లోకమునకు గావ్యమునకు మఱియు వాసికలదు.

లోకమునభూతము, వర్తమానము, భావియని కాలము మూఁడవస్థలలోఁ గ్రమముగ నడచుచున్నది. భావిని భూతము రాదు. భూతమున వర్తమానము రాదు. కావ్యమునందిట్లుకాదు. వర్తమాననిర్దేశముతో నారంభించి కావ్యము భూతముతో ముగియవచ్చును.

రావణ జననాదికము రామాయణమునం దుత్తరకాండ యం దిట్లే చెప్పఁబడినది. రావణజననము, తద్దిగ్విజయ యాత్రలు సర్వమును రామాది జననమునకుఁ బూర్వమే జరిగినవి. కాని కావ్యమునందలి తత్పరమునఁ జెప్పబఁడినవి. లోకములోని యీకాలవ్యవస్థను గవి తారుమారు చేయుట ప్రయోజనాపేక్షతోడనే. ఉత్తరరామాయణమువలన రావణుఁడు మహాపురుషుఁడని స్పష్టమగు చున్నది. అతని మహాపురుష లక్షణములు పఠితహృదయమున కెక్కిన తరువాత సీతాపహారణ మొక నెరసుగా మాత్రమే పొడకట్టును. రామరావణయుద్ధమునకు, రావణనాశనమునకు మూలపీఠమగు సీతాపహారణమునకుఁ బ్రాధాన్యము పోయినచో రామాయణ కథాబంధమునందు నిబిడత్వము కొఱవడును. రావణ నాశనమునకుఁ గవి తగిన యుపపత్తి చూపలేఁడు. కనుకనే పూర్వకాండలో సీతాపహారణముక్షంతవ్యమనిపించు నుత్తమ లక్షణము లేవియు రావణున కారోపింపఁ బడలేదు. పఠితకు రావణుఁడు హంతవ్యుఁడనియే బుద్ధి. కాని రావణుఁడు లోకుల దృష్టిలో నిట్లు నీచుఁడై పోవుట కవికి సమ్మతముకాదు.

ఏలయన నతఁడు స్వతః మహాపురుషుఁడు. ఈలక్షణమును గవి దాపఁగోరలేదు. అందుకే యుత్తరకాండయవసర మైనది.

ఈవిధముగా లోకమునకుఁ గావ్యమునకుఁ గాలవ్యవస్థలోఁ గొంతభేదముగలదు. తెలుఁగుకవులలోఁ బింగళసూరనార్యుని కళాపూర్ణోదయమిట్టిది. లోకమునందెన్ని చరిత్రలు జరుగుచుండుటలేదు? పఠితకు వానియెడ నుత్కంఠ లేదు. కాని కావ్యమునందలి యీకథాకౌటిల్యము పఠితకుత్కంఠ పెంచును.

ఇట్టి కాలవ్యవస్థా భేదముకాక లోకవృత్తమునకుఁ గావ్యవృత్తమునకు మఱియొక విధమగు భేదముగలదు. ఇది పాత్రసంబంధి. కర్ణుఁడు భారతమునందొక విధముగాఁ జిత్రింపఁబడినాఁడు. భారతమునం దర్జునునకుఁ బ్రతిపక్షుఁడు కర్ణుఁడు. ప్రతియోగముచేత నాయక గుణములను బ్రకాశింపఁ జేయుటకై ప్రతినాయకుని కళంకమునకుఁ దళుకుఁ బూయుట కవిలోకమర్యాద. యథార్థముగ భారతగాథ లోకమునఁ బ్రవర్తితమైనప్పుడు కర్ణుఁడు మహాపురుషుఁడు కావలయును. భారతమునందాతని దుర్గుణములకే ప్రాధాన్యము. లోకమునందుఁ, బ్రతివ్యక్తియొక్క వృత్తమును బ్రతి యితరవ్యక్తియొక్క వృత్తమునకుఁ దగుల్పాడియుండును. కనుక నొకవ్యక్తియొక్క చర్యలకు నిదమిత్థమని కారణము నిరూపింపఁ జాలము. కావ్యమునందు వ్యక్తులసంఖ్య పరిమితమగుచుండును గనుక నొకవ్యక్తి

యొక్క చర్యలకు మూలకారణములు కొంతవఱకు నిరూపింప వచ్చును.

కర్ణుఁడే నాయకుఁడైన యొక కావ్యమునం దతని యను దాత్తగుణములు తిరస్కృతములై యుదాత్తగుణములే భాసిల్లఁగలవు. ఆ కావ్యమునందు. వర్ణించు నితర పాత్రలవృత్తములును దదనుగుణముగా నుండును. అనఁగా మంచిచెడ్డలు ప్రతియోగ రూఢములే కాని వ్యక్తికిఁ గేవల నిసర్గములు గావని యొక విధముగాఁ జెప్పవచ్చును.

భారత మతివిస్తృతమైన యితివృత్తము. అందుఁగర్ణుని లోపములు వివిధములు. భారతమునుండి పృథక్కరించి కర్ణుని చరిత్ర వ్రాయుచో నాతని లోపములు చాల వట్టువడుఁగుపడి మహాత్మ్య మాత్రమే ప్రకాశించును. కర్ణునిచరిత్రలో నిది యొక చిత్రము. చిన్నతనమునందే నేను కర్ణ చరిత్ర నాటకము చేసితిని. అందుఁ గర్ణునకు విశ్వరూపసందర్శనము చేయించితిని. కర్ణుఁడు దాని కర్హుఁ డని నాకుఁ దోఁచినది. నానాటకము చదివినప్పుడు మీకును దోఁచగలదు.

"ఆ. శారదుఁడౌ సుయోధను వ
శంబునఁ గర్ణుని ద్రుంచు శ్రీమనో
హారు సధర్మరూపక మ
హాత్తరధర్మము నాశ్రయించెదన్."

భారతములోని కర్ణవృత్తమునకుఁ బరిష్కృతియగు నా నాటకమునం దిది బీజము. లోకవృత్తమునందు ధర్మలోపము

తటస్థించుచున్నప్పుడు కవి దానిని చేపట్టి యీ ధర్మసమన్వ యము చేయును. లోకమున కిది విరుద్ధము కావచ్చును. కాని యిదియే సత్యము. కవి సత్యవాది కాని కేవలము యథార్థవాది కాఁడు.

"Poetry aims at the reality of an internal probability" అని Aristotle పండితుఁడు.

ఇతర పాత్రల ప్రభావమువలనఁగర్ణుని చరిత్ర యొక విధముగాఁ బరిణమించినను అసలు దీని పరిణామము భారత మున సత్యసమ్మతముగా నిరూపింపఁబడలేదు. కవి దానిని చేపట్టి సత్యసమ్మతముగ నిరూపించును. నా నాటకమునందు నిరూపింపఁబడిన కర్ణవృత్తపరిణామమునకు ననుకూలములగు శక్తు లంతర్వాహినిగా భారతమునందే కలవు. కాని యా శక్తులకుఁ దగిన యవకాశములు భారతమున లేవని చెప్ప వలయును.

జన్మాంతరక్రమమున నొక వ్యక్తి పరిణమించునని కర్మ యోగవాదము. ఈ సత్యము కావ్యమునందు నిర్వహింపఁ బడును. ఈ జన్మమునందలి యొక వ్యక్తి యితివృత్తమును చేపట్టి కవి దాని యుత్తరజన్మమును గావ్యమున నిరూపించును.

"Poetic truth is fidelity to what may be, not to what is" అని Hudson మహాశయుఁడు.

ఇట్లు కవిచేయుసృష్టి లోకమునకుఁ బ్రతిబింబముగాను, అనుసరణముగాను, లేదా ప్రతికూలముగాను నుండవచ్చును.

"Imitation is the test of poetry" అను Aristotle పండితుఁడు. ఇచ్చట 'Imitation' అనఁగా ననుకరణమని చెప్పరాదు. గ్రీకుభాషలో Mimesis అను పదమును అరిస్టాటిలు వాడినాఁడు. దాని కాంగ్లానువాదము "Imitation" అనఁగా ననుకరణమని స్పష్టము. కాని గ్రీకులో "Mimes" అనఁగా 'నటుఁడు' అని యర్థము. నటుఁడు చేయు పని అభినయము. 'Mimesis' అనఁగా నభినయమని చెప్పఁ గొందము. "అవస్థానుకృతిర్నాట్యమ్" అని భరతమహాముని చెప్పినను నాట్యము కేవల మనుకరణ మనరాదు. అభినయము లోకము ననుసరించి యుండవచ్చును. లేదా దానికి మెఱుఁగు పెట్టు సృష్టి కావచ్చును. పురాణకాలమునాఁటి రామాదుల పాత్రలఁ బ్రదర్శించు నటుఁడు లోకము ననుసరించుచున్నాఁ డని చెప్పఁజాలముగదా! భావనాబలముచే నటుఁడు సృష్టించి నవే రామాదులపాత్రలు. కనుక Mimesis అనఁగా ననుకరణమని Aristotle భావమని చెప్పఁజాలము. కవిత్వము 'creative' అనఁగా సృజనశక్తిఁ గలకళయని ప్రసిద్ధము. ఈ సృష్టి ప్రకృతి ననుసరించి కావచ్చును; లేదా పరికృతి పరమార్థమును బ్రదర్శించు స్వతంత్రసృష్టి కావచ్చును.

"we are God's poem" అని యొక నుడుగు. అనఁగా మనము భగవంతుని కవిత్వము. సృష్టి భగవంతుని కావ్యమని దీని భావము. కనుక Poet అను పదమునైతము

సృష్టినే సూచించుచున్నది. ఆర్యులు సైతము 'కవిబ్రహ్మ' యనుటలోఁగవి సృష్టికర్తయనియే కొనియాడిరి. ఈకవిసృష్టి స్వతంత్రమే కాని యనుకరణముకాదు.

"No one merits the name of a creator except God and the Poet." Shelly.

అనఁగా భగవంతుఁడెట్టి సృష్టికర్తయో కవియు నట్టి సృష్టికర్తయే. Plato మహాశయుఁడు భగవంతునిసృష్టి కర్తృత్వమును, దన్మూలమునఁ గవి సృష్టి కర్తృత్వమును న్యూనపఱచినాఁడు.

"Nature is the imperfect Expression of the idea," Plato. భగవంతుని సంకల్పమున కసమగ్ర రూపమే సృష్టి. ఈసృష్టి కసమగ్రమగు ననుకరణము కావ్యము. కాని 'ప్లేటో' కవులకుఁ బెద్దవిరోధి. కవిత్వమునకు శత్రువు. కాని తాను స్వయము మహాకవియగుట గుర్తించు కొనలేదు. యథార్థముగా Plato మంచికవి. భగవంతుని సృష్టివంటిదే కవి సృష్టియు.

"The poet creates another Nature and other fortunes as if he were another God" అని Scaliger పండితుఁడు. కావ్యసృష్టి జగత్సృష్టికి భిన్నము పోషకమును నగుచున్నది.

౨. భావకవిత్వము

పాశ్చాత్యవాఙ్మయమునందు దీనికి 'లిరిక్కు' అని పేరు. 'లైర్' అను నదొకపాశ్చాత్య జంత్రవిశేషము. దానిమీఁద గానముచేయుటకు వీలుగా వ్రాయఁబడిన కవిత్వము లిరిక్కు. కనుక లిరిక్కు అనే పాశ్చాత్యకవిత్వము ప్రాయికముగా గాన ప్రధానము. ఈయుద్దేశముతోడనే కాబోలు శ్రీ దువ్వూరి రామి రెడ్డిగారు ఆంధ్రభాషలోని యీజాతికవిత్వమునకు "గీతకవిత్వము" అని నామకరణము చేసినారు. కాని పాశ్చాత్యుల లిరిక్కుతత్త్వమును విచారించినప్పుడు గీతకవిత్వమనుపదమున కంటె భావకవిత్వమను పదమే సమర్థమైన సమానార్థకముగాఁ గనఁబడును.

లిరిక్కు కవితనుగుఱించి Encyclopaedia Britannica లో "A general term for poetry that can be sung to the accompaniment of a Lyre," అని చెప్పఁబడియున్నది. 'లైర్' అనిడి జంత్రవిశేషముమీఁద గానముచేయుటకు యోగ్యమయిన కవిత్వమున కిది సామాన్య వాచకము. ఇంకను:—"Hegel insists that it is the Personal thought or Passion or Inspiration which gives its character to Lyrical poetry while the metrical form also counts"

గేయాత్మకమయిన కవిత్వము "లిరిక్కు" అనుటను దాఁటి హెగెల్ పండితుఁడు లిరిక్కునకు మఱికొంత విశేషము చెప్పినాఁడు. లిరిక్కు ప్రధానముగా నాత్మాశ్రయము (Per sonal)కవికిఁ గేవలమాత్మాశ్రయములయిన భావము, రసము రసభావము, ఆవేశము—ఇవియే లిరిక్కునకు ముఖ్యాంశము ములు. గేయాత్మకమైన ఛందోరూపముకూడఁ గణింపఁ దగినదే.

"The Lyrical has the function of revealing in terms of pure Art, the secrets of inner life, its hopes, its fantastic joys, its sorrows, its delirium."

లిరిక్కు గానయోగ్యమని మీఁదఁ జెప్పఁబడినది. కాని "లైర్" అను జంత్రముమీఁద గానము చేయుటకు యోగ్యముగా వ్రాసిన రామాయణమునుగూడ "లిరిక్కు" అగునా? కాదనియే చెప్పవలయును. ఎందుచేతననఁగా నది వాల్మీకి* నాత్మాశ్రయముకాదు. కనుకనే హెగెల్ వాక్యము. హెగెల్ వాక్యము ప్రకారము కవి తన కాత్మీయమయిన స్వీయచరిత్రను గేయరూపయున వర్ణించినను నది లిరిక్కు అనిపించు కొనదు. కవి చరిత్రలో నతని కాంతరంగికములు, బాహిరములునయిన ఘట్టములుండవచ్చును. ఈయాంతరంగిక ఘట్ట

---

* Subjective and objective అను కవితావిశేషములకు ఆత్మాశ్రయపరాశ్రయములను పరిభాషను శ్రీ పింగళి లక్ష్మీకాంతకవిగారు కల్పించినారు.

ములే లిరిక్కులో వర్ణితములు కావలయును. కవియాంతర జీవితమందలి యాశయములు, ఆనందములు, విషాదములు, ఉద్వేగములు, ఇవియే లిరిక్కునందు వర్ణింపఁదగినవి.

ఇప్పుడు లిరిక్కును సూక్ష్మముగా నీ విధముగాఁ జెప్ప వచ్చును. గానయోగ్యము, ఆత్మనాయకము, అంతరప్రవృత్తి ప్రధానమునయిన కవిత్వము "లిరిక్కు". ఈ లిరుక్కుయొక్క యవయవార్థమును విచారించినచో దాని గేయత్వమే స్ఫురించు చున్నది. రామిరెడ్డిగారి "గీతకవిత్వము" కూడ దాని గేయత్వము నే సమర్థించుచున్నది. భావకవిత్వమను పదమువలన దాని గేయత్వము కాకపోయినను నాంతరప్రవృత్తి ప్రధానత్వము ధ్వనించుచున్నది. యథార్థము విచారించినచో షేక్స్పియర్, కీట్స్, షెల్లీ మొదలైన పాశ్చాత్యమహాకవులు వ్రాసినలిరిక్కు కావ్యములన్నియు గానయోగ్యములుకావు. అవి ఆత్మనాయక ములు, అంతరప్రవృత్తి ప్రధానములును. కనుకనే హెగెల్ "While the metrical form also counts" అని గేయ త్వమున కప్రాధాన్యము కల్పించినాఁడు.

Jonfroy పండితుఁడు "Lyrical Poetry was only another name for poetry itself" అని చెప్పి నాఁడు. కవిత్వమునకే లిరుక్కు అని నామాంతరమఁట. కవిత్వ మంతయుఁ గవికి స్వీయమే సృష్టిలో సృష్టికర్త యెట్లు సర్వత్ర విస్తరిల్లి యుండునో యట్లే కవి కావ్యమునందు సర్వత్ర యుండును. కవి పలికెడి ప్రతిపదమును, వర్ణించెడు ప్రతి యంశమును, కవిలోనుండి పుట్టినదే. ఇంతవఱకు మాత్రమే

కవిత్వమంతయుఁ గవికి స్వీయము. రామాయణము కావ్యముగా "సృష్టి" యయినంతవఱకే యది వాల్మీకి మహాకవికి స్వీయము. అందలికథ వాల్మీకిదికాదు. రాముని వృత్తాంతము గాని, రావణవృత్తాంతముగాని వాల్మీకికి స్వీయమని చెప్పుట యెట్లు? కథయందలి యుదాత్తలక్షణములను మాత్రమే కవి కారోపింపఁగలము. వస్తుకవిత్వమునందుఁ గవి యిట్లు పాత్రల చాటుననుండి దృశ్యాదృశ్యరూపమున గోచరించుచుండును. భావకవితలో మాత్రము ప్రత్యక్షముగాఁ గన్పడును. భావకవిత్వమునందలి ప్రతి సూక్ష్మాంశమును గవికి స్వీయము. రామాయణము వాల్మీకిభావనయే కాని భావముకాదు.

పురాణము, ప్రబంధము, నాటకము మున్నగు వస్తుకవితలోఁ బాఠకునకుఁ బాత్రతో సానుభూతి యుండును. భావకవిత్వమునందు గవితో సానుభూతి యుండును. వస్తుకవిత్వమునందు సైతము కవి తన పాత్రలతో సానుభూతి పొందును. కనుక పాత్రతో సానుభూతి పొందెడి పఠిత కవితోఁ గూడఁ బొందుచున్నట్లే మనము భావింపవచ్చును. కాని యిక్కడకవి, పఠితల సానుభూతి పరోక్షము. ఎక్కడ పఠితకవితోఁ బ్రత్యక్షముగా సానుభూతి పొందుచున్నాఁడో యది భావకవిత్వమని మనము నిర్ణయించుకొనవచ్చును.

కవిత్వ మనినను భావకవిత్వ మనినను నొకటే యని వాదించు Jonfroy మహాశయునకును, భావములేనిదే కవిత్వములేదు కనుక కవిత్వమనినను భావకవిత్వమనినను

నొక్కటేయని వాదించు పండితులకును దృష్టిభేదమును వాద భేదమునున్నను ప్రయోజన మొక్కటే. కాని విద్యమానమైన కవిత్వరాశియంతయు నొక్కజాతిలోఁ జేర్పఁదగినదిగాలేదు. తిక్కనభారతము, పోతనభాగవతము, ధూర్జటి కాళహస్తీశ్వర శతకము నొక్కజాతిలోఁ జేరగలవా? కనుక "Where individual inspiration is strong' we see Lyrical Poetry in Drama and Epic also.' కవియొక్క స్వీయప్రవృత్తికిఁ బ్రాధాన్యము వచ్చినచోట Lyrical Poetry ఉత్పన్నమగును. ఇటివంటి ఘట్టములు పురాణములందుఁ, ప్రబంధములందు, నాటకములందునుండవచ్చును. ఇది Lyrical Part of that Poem మాత్రమే, లిరిక్కుకాదు. భావ కవితాతుల్యము భావకవిత్వము మాత్రముకాదు. ఈదృష్టితో డనే శ్రీపింగళి లక్ష్మీకాంత కవిగారు ఆంధ్రభాగవతము విశేషించి Lyrical రచనయని యొకయుపన్యాసములోఁ జెప్పినారు. గజేంద్రునియందుఁ బ్రహ్లాదునియందు, గోపికల యందు పోతన భాగవతమున సరఁత్రివి స్ఫురిల్లినాఁడు. వస్తు కవిత్వమునందువలెఁ బరోక్షముగను, భావకవిత్వమునందువలె ప్రత్యక్షముగను గాక, ప్రచ్ఛన్నముగా గోచరించుచున్నాఁడు. గజేంద్రుని దీనాలాపములు పోతనవి. గజేంద్రుఁడు కేవల మాచ్ఛాదనము. సంజయకృష్ణుల రాయబారములు తిక్కనవి. ఆపాత్రలు కేవలమాచ్ఛాదనములు. ఇది భావికవితాతుల్యమే కాని భావకవిత్వముకాదు. ఆయాచ్ఛాదనములఁ దొలఁగించినయెడల నది చక్కనిభావకవిత్వమగును. కనుకనే "The

Lyrical has the function of revealing interms of pureArt" Pure Art అనఁగా శుద్ధమైన కళ. దీని నుదాహరణపూర్వకముగా నిరూపింపవలయును.

"ఇంతేనా ఇంతేనా సౌఖ్యం
బీజన్మకు నిఁక నింతేనా?
నుంతయైన దయలేదా? దేవా!
యెంత కాలమిటు లోపిక బట్టెద?
అకటా! నాజీవనదం బిదియే
మడవుల గుట్టలబడిపోఋన్?"

(బసవరాజు అప్పారావు)

అని నగ్నముగా ననాచ్ఛాదితముగాఁ దనహృదయవేదనసర్వేశ్వరునిమ్రోల యెలుంగెత్తి నివేదించుకొనుచున్నాఁడు భావకవి. ఇది శుద్ధకవిత్వము. ఇట్టియీవేదననే పోతన గజేంద్రు నడ్డు పెట్టుకొని వెలిపుచ్చినాఁడు. "లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె......" దీనిని పరిచ్ఛన్న లేక వ్రియుక్త (Applied) కవిత్వమనవచ్చును. ప్రబంధములు, పురాణములు వ్రియుక్తకవిత్వము; భావికవిత్వము శుద్ధకవిత్వము (Pure Art)

పోతన గజేంద్రవిలాపము ద్రాక్షఫలగుచ్ఛము. అప్పారాయని గీతము ద్రాక్షాసవము.

ఇఁక 'భావకవిత్వ' మను పదముయొక్క సమర్థత విచారింపవలయును. ఇదియే సమానము? ఈప్రశ్నకు సరి

మైన సమాధానము చెప్పినవారులేరు. కాఁగా నిది యేసమాసమునుగాని దుష్టపదముగాఁ దేల్చినారు. సానుభూతియున్న కొందఱు శాకపార్థివాదులవలె నిది మధ్యమపదలోపసమాసమనియు, భావప్రధానమయినకవిత్వము భావకవిత్వమనియుఁ జెప్పుచున్నారు. సమర్థములగుపదములేకపదంబగుటయే సమాసముకదా! ఈభావ—కవిత్వపదాలసంబంధ మపూర్వము. ఈ రెండింటిసంయోగమువలన నుద్దిష్టప్రయోజనము సిద్ధించుచున్నపు డిది యేసమాసమనే వివాదము నిరర్థకమని యతివాదులు పలుకుచున్నారు. ఇదికాక:

"నింగిముట్టియున్న జంగమమల్లయు, వరమునందుఁగనిన వస్తుకవిత" అని నన్నిచోడ మహాకవి 'వస్తుకవిత'♦ అను పదమును బ్రయోగించినాఁడు. వస్తుప్రధానమయిన కవిత్వము వస్తుకవిత్వమనుకొన్నచో నాపద మేసమాసమగునో భావకవిత్వముగూడ న దేసమాసము. భావకవిత్వమును మాత్ర ప్రాయముగా నిర్వచింప యత్నించిన వారిలో శ్రీకవికొండల వేంకటరావుగారు ♦ ప్రథములు; ముఖ్యులు.

"భావముయొక్క గపితాస్వభావము బావకవిత్వము" ఇది వేంకటరావుగారి నిర్వచనము. దీనిమీఁద "ప్రబుద్ధాంధ్ర సంపాదకులు వ్యాఖ్యానముచేయుచు నీనిర్వచనము సంస్కృత మర్యాదల కతీతముగా నున్నదనియు,నీపదమపభ్రంశమనియు

♦ ఈపద్యములో నీపదమును దొలుత శ్రీపింగళి లక్ష్మీకాంతకవిగారు గుర్తించినారు.

♦ ప్రబుద్ధాంధ్ర జూలై 1934.

పెద్దలెవ్వరును దీని నంగీకరించరనియు నేమేమో యాక్షేప ణలు వ్రాసినారు. కాని వారీకవిత్వమునుగుఱించిగాని, యీ పదమునుగుఱించిగాని లోఁతుగా విచారించినవారుకాదు వేంకటరావుగారినిర్వచనమత్యుత్తమమైనది. వివరణలోమాత్రము పొరపడినారు. భావకవిత్వమునకు భిన్నమైనది భాషాకవిత్వమనియు, దానినే పూర్వు లారాధించినారనియు వ్రాయుటఁ బట్టి శ్రీ వేంకటరావుగారికే తమనిర్వచనము లోఁతు తెలియ నట్లున్నది.

"......కవిత్వమనేధర్మం పైకి శ్రవణయోగ్యం కావడంతోనే అది రెండురూపాలు తాలుస్తూంది. ఒకటి బాహ్యేంద్రియగోచరమైనపలుకుబడి స్వరూపమున్నూ, రెండు అంతర్యామినిగహ్యానయమునర్థముగావించు భావస్వరూపమున్నూ తాలుస్తూవుంది."

"కాబట్టి భావకవీ, భాషకవీ, అనేముక్కలు విడిచిపెట్టి....." శ్రీ వేంకటరావుగారి నవరణలో నీవాక్యాలాయువుపట్టులు. అత్యద్భుతమైన నిర్వచనముఁ జేసియు వివరించుటలోఁ బొరపడినారు. ఈ నిర్వచనమునకు నావివరణపద్ధతి మనవిచేయుచు నొక నవరణనుగూడఁ జేయుచున్నాను. ఉపోద్ఘాతముగాఁ జిన్నిప్రసంగాంతర మవసరము. కవిత్వమును గుఱించి వచించు, రచించు, నిర్మించు అనెడిపదములు చిరకాలమునుండియు నాంధ్రకవులు• వాడుచున్నారు. ప్రజలుకూడ

•"పూజ్యమూర్తియగు భారతసంహిత చెప్పఁగంటి... పద్యముల గద్యములన్ రచియించెదన్ గృతుల్" "తెనుఁగుబాస వినిర్మింపఁదిప్పరుటరయ" తిక్కన.

పాడుకలోఁ గవిత్వము చెప్పుట, వ్రాయుట, కట్టుట అని యనుచున్నారు. వీనిలో "వచించు" సంగీతపరముగను "రచించు" చిత్రలేఖనపరముగను, "నిర్మించు" శిల్పపరముగను, కవిత్వమునకు సక్రమించినవని నా తలంపు. అనఁగాఁ గవిత్వమందలి సంగీత చిత్రలేఖన శిల్పాంశలకు సంబంధించిన వీ పదములు. వివరములు వేఱే ముందు వివరింపఁబడును. కవిత్వమనినఁ బద్యమని ప్రతిమనుష్యుఁడు చెప్పఁగలఁడు. లేఖనసాధనములు లేనప్పుడు పద్యాలు చెప్పఁబడెడివి; తరువాత వ్రాయఁబడినవి. ఛందోనియమాలు బహుళముగాఁ బెరిగినప్పుడు నిర్మింపఁబడినవి సృష్టిలో మానవుని సాధనలోఁ గూడ సంగీతమే ముందు—తరువాత చిత్రలేఖనము—స్వరూపస్థానముగల శిల్పము చివర. ఇన్నిటికంటె ముందు మానవుఁడు కవి. ప్రాక్తజన్మసంస్కారవశమున నతనిలో జనించిన కవిత్వమే సంగీతముగాఁ, జిత్రలేఖనముగా, శిల్పముగా వ్యక్తమగుచున్నది.

కావ్యము లేక కవిత్వము వచింపఁబడుటకు, రచింపఁబడుటకు నిర్మింపఁబడుటకు ముందుగాఁ జేయఁబడవలెను.♦ "కవేః కర్మకావ్యమ్" కవి చేయుచున్న పని కావ్య మనఁబడును. "కవేర్భావః కవిత్వమ్" కవియొక్క భావము—

♦ కేయూర బాహుచరితము, చేయుము నీవాంధ్రభాష శిల్పము మెఱయన్-మంచన.

తత్త్వము—కవిత్వము. కవిత్వముయొక్క యీ "చేయఁబడుట" యెట్టిదో సోదాహరణముగా వివరించెదను.

సర్వావకాశములు నిండి మనల నావరించియున్న యనంతప్రకృతిని మనము నిత్యము చూచుచునేయున్నాము. దానిలో మన కేదియు విశేషము కనుపించుటలేదు. అది మనల నాకర్షింపలేదు. కాని యదే ప్రకృతి కవిలోఁ బ్రవేశించి యతని మహాత్త్వము (Personality) లో క్షాళితమై తిరిగి కావ్య రూపమున సాక్షాత్కరించినపుడు దాని కేదో యొక క్రొత్త తేజము, క్రొత్తశక్తి, క్రొత్త ఆకర్షణ, క్రొత్త పరమార్థము కలిగినవి. అప్పుడది మనల నాకర్షించినది. మొదట మనము చూచినది ప్రకృతియొక్క ప్రకృతిత్వము. ఇది లౌకికము. కవిలోఁ బ్రవేశించి తిరిగి కావ్యరూపాన బయటికి వచ్చినప్పుడు చూచినది యా ప్రకృతియొక్క కవిత్వము. ఇదియలౌకికము. కవిలోఁ బ్రవేశించిన ప్రకృతి తనభావమును గోలుపోయి కవి భావమును బొందుచున్నది. అనఁగాఁ గవిత్వమగుచున్నది. ఈ కవిత్వమును జేయుచున్నవాఁడు కవి. కళకును శాస్త్రము నకును నిదే భేదము. Bacon మహాశయుఁ డీక్రిందివిధముగాఁ జెప్పినాఁడు. "While Science is a subjecting of the mind to things, Art is a subjecting of things to the mind" శాస్త్రమునందు వస్తువు తన తత్త్వమును మనస్సున కెక్కించును. కళలో మనస్సు తన తత్త్వమును వస్తువున కెక్కించును. మన వారుకూడ నీ విషయమునే

"యథాస్మిన్రోచ తే విశ్వం తత్రేదం పరివర్తతే" అని పలికినారు కనుక వస్తువునకు వస్తుభావమును, కవితాభావమును నని రెండు భావములున్నట్లు తెలియుచున్నది. అందులో వస్తువు యొక్క కవితాభావము వస్తువుయొక్క "కవిత్వము" అనినచో వస్తుకవిత్వము. ఇట్లే భావమునకుఁగూడ రెండు తత్త్వాలు— భావత్వము కవిత్వము ఉన్నవి. అందులో భావముయొక్క కవిత్వము భావకవిత్వము లోకమునందు శోకమనేభావమున్నది లౌకికమైనంత వఱకు దానికి శోకత్వమేస్థితి. అదే కవిలోఁ ప్రవేశించి కావ్యరూపాన బయటికివచ్చి నప్పుడు దానికిఁ గవిత్వస్థితి కలిగినది. అప్పుడది రసమై "కరుణము" అనిపించు కొనును. అనఁగా వస్తు, భావభేదాలచేతఁ గవిత్వము స్థూలముగా రెండుజాతులు— వస్తుకవిత్వము - భావకవిత్వము. ప్రతి శిల్పమునకీభేదమున్నది.

ఈ నిర్వచన వివరణమునుబట్టి యీపదము షష్ఠీ సత్పురుష సమాసము, భావముయొక్క కవితాభావము భావకవిత్వము.



వ్యాసమాల



సంపాదకుఁడు:

పి. వి. సోమయాజి బి. ఏ., (ఆనర్సు)